
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

17-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 258 పేజీలు : 10+4 వెల : 6.50

నిఠారీ వరుస హత్యల కేసు: ఆ ఇద్దరూ నిర్దోషులే

హమాస్ అగ్రనేత సిన్‌వార్‌పైనే ఇజ్రాయెల్ గురి

5లో



## పోల్ పోరు

### కోదండరామ్‌తో కాంగ్రెస్ నేతల చర్చలు

**హైదరాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేసేందుకు సిద్ధమని ప్రకటించిన టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్‌తో కాంగ్రెస్ నేతలు సోమవారం సీట్ల సర్దుబాటు అంశంపై చర్చలు జరిపారు. కోదండరామ్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఢిల్లీలో కలిసి చర్చలు జరిపారు. అయితే, ఆ పార్టీ ఎలాంటి ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో పొత్తుల విషయంలో 24 గంటల్లో స్పష్టత ఇవ్వాలంటూ టీజేఎస్ డెడ్‌లైన్ విధించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మాజీ ఎంపీ మల్లు రవి అధిష్టానం దూతగా నాంపల్లిలోని టీజేఎస్ కార్యాలయంలో కోదండరాంతో చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా ఎల్లారెడ్డి, జహీరాబాద్, ముధోల్, సూర్యాపేట, నర్సంపేట, గద్వాల్, కోరుట్ల స్థానాలను టీజేఎస్‌కు కేటాయించాలని కోదండరాం డిమాండ్ చేశారు. అయితే, ఈ స్థానాలలో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ≫2

### ప్రగతిభవన్ కాదు.. బానిస భవన్
-జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, అక్టోబర్16, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును అహంకారంలో మించినవాళ్ళు వుండరని, అది ప్రగతిభవన్ కాదు బానిసభవన్ అంటూ మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్ర హం వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో విలేక రులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యకర్తలను, ప్రజలను కలువకుండా అలసత్వం చూపించారని జూపల్లికృష్ణారావు అని ఆరోపించారు. ఆయన రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోతారు అని ఆయన జోస్యం చెప్పారు. ఎన్నికలు రాగానే వేషాలు మార్చే వ్యక్తి కెసిఆర్ అని ఎద్దేవా చేశారు. నన్ను వేలుపెట్టి ≫2

### కెసిఆర్ మూడోసారి సిఎం ఖాయం
బిఆర్ఎస్ మేనిఫెస్టో బాగుంది: అసదుద్దీన్ ఒవైసి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 16:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోపై ఎంఐఎం ప్రశంసలు కురిపించింది. బిఆర్ఎస్ మేనిఫెస్టో చాలా బాగుందని ఆ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి అన్నారు. ఈ మేనిఫెస్టోతో కెసిఆర్ మూడోసారి సిఎం ఖాయమని జోస్యం చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలో రూ.400లకే గ్యాస్ సిలిండ్ ఇస్తామనడం మంచి నిర్ణయమని కొనియాడారు. అంతేకా కుండా మైనారిటీలకు బడ్జెట్ పెంచుతామ నటం హర్షణీయమన్నారు. ఎంఐఎం పోటీ చేయని చోట నేపథ్యంలో బిఆర్ఎస్‌కు ≫2

### బిఆర్ఎస్‌కు ఆకుల లలిత రాజీనామా

**హైదరాబాద్, అక్టోబర్ 16,ప్రభాతవార్త:** ఎన్నికల వేళ బిఆర్ఎస్ కు మరోషాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజి ఎమ్మె ల్సీ తెలంగాణ మహిళా అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ ఆకుల లలిత పార్టీకి రాజీనామా చేశారు. నిజామాబాద్ అర్బన్ టికెట్టు ఆశిస్తున్న ఆకుల లలిత కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశంవుంది. 2008లో ఉప ఎన్నికలలో ఆకులలలిత ఎమ్మెల్యేగా గెలిచినారు. గతఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఆర్మూర్ నుంచి పోటీచేశారు. 2015లో శాసనమండలికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైనారు. బిఆర్ఎస్‌లో చేరారు. ఆకుల లలిత 2021 డిసెంబర్ 17న తెలంగాణ ఉమెమన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైనారు. డిసెంబర్ 24న ఆమె ఆ బాధ్యతలు స్వీకరించారు.



సోమవారం జమ్మికుంట జనగర్జన సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

## రాష్ట్రంలో పదేళ్లుగా అభివృద్ధి శూన్యం

### రాణిరుద్రమ, కొమురం భీంల ఆశయాలు కనుమరుగయ్యాయి

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది బిజెపి ఒక్కటే

**వచ్చే ఎన్నికల్లో 'కమలం' గెలుపు ఖాయం: రాజ్‌నాథ్ సింగ్**

**జమ్మికుంట (హుజురాబాద్), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఉద్యమ వీరులను, వీర వనితలను కన్న గడ్డ.. రాణిరుద్రమదేవి, కొమురం భీంల ఆశయాలు కనుమరుగైపోయాయి. తెలంగాణ బిడ్డలు త్యాగాలకు వారసులుగా నిలిచారు. గత 10సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో శూన్యమని, కేసిఆర్ ప్రభుత్వపాలన అవినీతిలో మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పులో కేసిఆర్ కనుమరుగు కానున్నారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన జనగర్జన బహిరంగ సభకు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా ≫2

# ప్రజల వద్దకే ప్రభుత్వం

### కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలి

ఎన్నికల వేళ కొందరు చెప్పే చిల్లర మాటలు నమ్మకండి: సిఎం కెసిఆర్

**జనగామ సభలో బిఆర్ఎస్‌లో చేరిన పొన్నాల**





సోమవారం జనగామ ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి పొన్నాలకు పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సిఎం కెసిఆర్. సభకు హాజరైన జనం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** వ్యవసాయానికి మూడుగంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ సోమవారం జనగామ జిల్లాకేంద్రంలో జనగామ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి పల్లారాజేశ్వర్‌రెడ్డి గెలుపుకొరకు ప్రజా ఆశీర్వాద సభను జనగామలో నిర్వహించారు. ఈమేరకు సీఎం కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనగామకు మంచి గుర్తింపు ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ నుంచి వడ్లు అధికంగా పండిస్తారని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన అభివృద్ధి గెలిచిన నెలలోనే ప్రణాళికను ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. చేర్యాల ప్రజల కోరిక మేరకు చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుసైతం ≫2

భువనగిరిని ఐటి హబ్‌గా మారుస్తా: సిఎం కెసిఆర్ 7లో

## మా పథకాలు మోడీ కాపీ

### గులాబీ జెండా అంటేనే పేదల జెండా

### మేనిఫెస్టో పథకాలపై ప్రజలకు వివరించాలి

### తెల్లకార్డులవారందరికి కెసిఆర్ సన్న బియ్యం: మంత్రి కెటిఆర్



సోమవారం సిరిసిల్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** తెలంగాణను కెసిఆర్ ఒక తండ్రిలాగా కాపాడుతారని ప్రజలు ఓట్లు వేస్తున్నారు..చాల మంది కెసిఆర్‌ను తిడితే ఓట్లు పడుతాయని అనుకుంటున్నారు.. కెసిఆర్ ప్రేమించినట్లు తెలంగాణను ప్రేమిస్తే...తెలంగాణ కోసం ఎక్కువ ఆలోచిస్తేనే ఓట్లు పడుతాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి కెటిఆర్‌తో కలిసి బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు ప్రారంబించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ గులాభి జెండా అంటేనే పేదల జెండాఅని 4కోట్ల మందిని ఒక్కటి చేసినా జెండాఅన్నారు. మన బాస్‌లు తెలంగాణ గల్లీల్లో ఉన్నారని ఆ ప్రజలే మన తలరాతను రాస్తారని వారికి దగ్గరగా ఉంటే అంత మంచిదన్నారు. బిఆర్ఎస్ మేనిపేస్టోను కెసిఆర్ ప్రకటించిన తరువాత కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎక్కడిక్కడ దుప్పట్లు కప్పుకుని ఇండ్లలో పడుకు న్నారని భయటకు రావడానికి మొఖంలేదని ఆరోపిం చారు. 58 ఏండ్లు అధికారంలో ఉన్నపుడు ప్రజల గురించి ఆలోచించలేదని కెసిఆర్ రైతుబంధు, రైతు భీమా పథకాలు పెట్టారని దానిని కొద్దిగామార్చి పెట్టి కాంగ్రెస్ కాపీ కొట్టిందని విమర్శించారు. టిఆర్ఎస్ గతరెండుసార్లు మేనిపేస్టోలో ఇచ్చిన హామీలను ఒకటి, రెండు తప్ప అన్ని అమలు చేసిందని కెటిఆర్ తెలి పారు. రైతులకు రుణమాపీ ఇప్పటి వరకు 13 వేల కోట్లు అయ్యాయని మిగతావి కూడ త్వరలో కానున్నట్లు ఆయన తెలిపారు. ఆసరా పించన్‌ను దశల వారిగా 5 వేల రూపాయలు చేస్తామని మేనిపేస్టోలో పెర్కొన్నామని తెలిపారు. తాను పట్టుబట్టి చెప్పిన పథకం కెసిఆర్ భీమా అని ఈ పథకంలో రాష్ట్రంలోని 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు ఎల్ఐసి ప్రీమియంను చెల్లించనున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందిస్తామని, బడులల్లో విద్యార్థులకు బ్రేక్‌పాస్ట్‌తో పాటు సన్నబియ్యంతో మద్యాహ్న బోజనాన్ని కూడ పెడుతున్నామని తెలిపారు. మన్మోహన్ సింగ్ ఉన్న సమయంలో సిలిండర్ దరలు పెరిగితే మోడి తిట్టి ఓటు వేయమన్నడని తెలిపారు. సౌబాగ్య లక్ష్మి పథకంలో అర్హులైన మహిళలకు 3 వేల రూపాయలు ఇవ్వనున్నామని, కెసిఆర్ ఆరోగ్య రక్ష పథకంలో అన్ని పరీక్షలతో 15 లక్షల వరకు వైద్యానికి కేటాయించనున్నట్లు తెలిపారు. మేనిపేస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు నాయకులు, కార్యకర్తలు వివరించాలని కోరారు. 45 రోజులపాటు మీరు పని చేస్తే ఐదు సంవత్సరాల పాటు మీకోసం పని చేస్తామని కెటిఆర్ పెర్కొన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాబోయే కాలంలో నియోజకవర్గాలలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుందామని కెటిఆర్ తెలిపారు. పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు మాట్లాడుతూ మేనిపేస్టోలోని అన్ని అంశాలపై గ్రామాలలో చర్చ జరుగాలన్నారు. కార్యకర్తలు లేకుండ పార్టీ లేదని సిరిసిల్ల గురించి దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ రమణ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం వికారాబాద్ కాంగ్రెస్ విజయభేరి సభలో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్

## డిసెంబర్ 9న సిఎంగా ప్రమాణం చేస్తా..

### ఆరు గ్యారంటీలపై తొలి సంతకం

### గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదు

### వికారాబాద్ సభలో పిసిసి చీఫ్ రేవంత్

**వికారాబాద్,అక్టోబర్ 16, ప్రభాతవార్త:** గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పరని, ఎన్ని ఇబ్బందులు ఎదురైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇవ్వడం జరిగిందని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ విజయభేరి సభను మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు రేవంత్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఇస్తే.. ఆంధ్రాలో పార్టీ నష్టపోతుందని తెలిసిన 1200 మంది తెలంగాణ అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని గుర్తు చేశారు. నాడు స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి వికారాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించి దాదాపు 11 వేల కోట్ల నిధులు ఈ ప్రాంతంలో పనులు చేస్తే ప్రాణహిత ప్రాజెక్టును నిర్వీర్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. నాడు కాంగ్రెస్‌ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును చేపడితే..నేడు సీఎం కేసీఆర్ ప్రాజెక్టు పనులను కాగితాలకే పరిమితం చేసి, జిల్లాకు చుక్కానీరు కూడా ఇప్పటికీ తీసుకురాలేదని మండిపడ్డారు. ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తున్నది పడోడో..పాకిస్తానోడో కాదని,సీఎం కేసీఆర్ జిల్లాను ≫2

### మరో 28 మందికి బి-ఫారాలు అందజేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్16:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మరికొంతమంది బీ-ఫారాలు అందుకున్నారు. సోమవారంనాడు 28 మందికి బీ-పారాలు ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మొత్తం బీ-ఫారాలు అందుకున్న వవారి సంఖ్య 97కు చేరింది. సోమవారంనాడు సిఎం చేతుల మీదుగా బీ-ఫారాలు తీసుకున్నవారిలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్, నేతలు,సిట్టింగ్ ఎమ్మెల్యేలు సంజయ్ కల్వకుంట్ల, ఎన్.సంజయ్‌కుమార్, కోరుకంటి చందర్, పుట్టమధు, చింత ప్రభాకర్, మంత్రి చామకూర మల్లారెడ్డి, డిప్యూటీ ≫2

### 21 తర్వాతే కాంగ్రెస్ రెండో జాబితా
మరో 55 మంది అభ్యర్థుల ఎంపిక పూర్తి 7లో

### ఆ గుండె చప్పుడు ఆపలేం



**26 వారాల గర్భిణి అబార్షన్‌కు నిరాకరించిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** తన 26 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళ చేసిన విజ్ఞప్తిని భారత సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈకేసులో తల్లికి ఎటువంటి ముప్పు లేదని, గర్భస్థ శిశువుకు కూడా ఎటువంటి అసాధారణ పరిస్థితి లేదని ఎయిమ్స్ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా గర్భ విచ్ఛిత్తికి అంగీకరించడం లేదని పేర్కొంటూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది.ఎగర్భిణికి ఇప్పటికే 26 వారాల,5 రోజులు పూర్తయ్యాయి. ప్రస్తుతం తల్లికి ఎటువంటి ముప్పులేదు. గర్భస్థ శిశువు అసాధారణతకు సంబంధించి కేసుకూడా కాదు. ఈ క్రమంలో విచ్ఛిత్తికి అనుమతిస్తే.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు (ఎమ్‌టిపి ఆక్ట్) లోని సెక్షన్ 5 ఉల్లంఘనే అవుతుంది అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌పేర్కొన్నారు. 'ఆ గుండె చప్పుడ్నును ఆపేందుకు కోర్టు సుముఖంగా లేదన్నారు. ప్రస్తుతానికి ఆ మహిళ ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారని.. ఆ ఖర్చుని ≫2

## కోట్ల నోట్ల గుట్టలుగుట్టలు

### ఒక్క రోజులో రూ. 15.75 కోట్ల జప్తు

### హైదరాబాద్‌లో రూ.2.09 కోట్లు, కరీంనగర్‌లో రూ.2.36 కోట్ల హవాలా నగదు పట్టివేత



టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కిన హవాలా డబ్బు

**హైదరాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసుల దాడుల్లో భారీగా నగదు పట్టుబడడం కొనసాగుతూనే వుంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పోలీసుల తనిఖీలో 15 కోట్ల 75 లక్షల 80 వేల రూపాయల నగదు జప్తు అయ్యింది. ఇందులో హైదరాబాద్‌లో రెండుకోట్ల తొమ్మిది లక్షల రూపాయలు, కరీంనగర్‌లో రెండు కోట్ల 36 లక్షల రూపాయల నగదు వుంది. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. నగరంలోని కవాడిగూడ ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఓ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు సోమవారం మీడియాకు వెల్లడించారు. ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కియా కారు (నంబర్ టిఎస్09ఎఫ్‌క్యు 8507) అనుమానాస్పదంగా వెళుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు ఆ కారును బలవంతంగా ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుం డా వున్న వున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. ఈ నగదు ఎక్కడి నుంచి తరలిస్తున్నదనే విషయాన్ని కారులో వున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్ భాయి, మీట్ రాకేష్ పటేల్, ఠాగూర్ నాగ్జి చతుర్జీ అలియాస్ నాగ్జి వెల్లడించలేక పోయారు. దీంతో ఈ నగదు హవాలాదిగా పోలీసులు తేల్చారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో గాంధీనగర్ పోలీసులతో పాటు ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు. మరోవైపు కరీంనగర్ ≫2



ఐజ్వాల్‌లో సోమవారం ఛన్మారి నుంచి రాజ్‌భవన్‌కు జరిపిన పాదయాత్రలో రాహుల్ గాంధీ

# కోట్ల నోట్ల గుట్టురట్టు

≫ పట్టణంలోని సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద సోమవారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో రెండు కోట్ల 36 లక్షల 48 వేల 494 రూపాయల నగదు లభ్యమయ్యింది. ఈ సందర్భంగా కారులో వున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి లెక్కలు లేకపోవడంతో ఇది హవాలాదిగా పోలీసులు నిర్ధారించి ఈ డబ్బులను ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు కరీంనగర్ కమిషనర్ సుబ్బారాయుడు తెలిపారు.

**మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల, 64.23 లక్షలు, మేడ్చల్‌లో రూ4.95 లక్షల స్వాధీనం**

మరోవైపు సోమవారం నాడు మహబూబ్‌నగర్‌లో రెండు వేరు వేరు చోట్ల పోలీసుల తనిఖీలో 64.23 లక్షల రూపాయల నగదును పోలీసులు జప్తు చేశారు. మొదటి ఘటనలో పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉదయ్‌కుమార్, రవికుమార్ అనే వ్యక్తులు ఎలాంటి పత్రాలు లేకుండా 28.73 లక్షల రూపాయలు తరలిస్తుండగా దానిని జప్తు చేశారు. ఇంకో ఘటనలో కర్నాటకలోని రాయచూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు నలుగురు వ్యక్తులు కారులో వస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 35.50 లక్షల రూపాయలు పట్టుబడింది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక చింతకుంట లాల్‌కోట వద్ద ఈ ఘటన వెలుగు చూసిం ది. మేడ్చల్ పరిధిలోని దుండిగల్ వద్ద గాగిల్లాపూర్ వద్ద కారులో తరలిస్తున్న నాలుగు లక్షల 95 వేల రూపాయలను పోలీసులు జప్తు చేశారు.

**వనస్థలిపురంలో రూ.29.40 లక్షల జప్తు**

ఇదిలావుండగా విజయవాడ జాతీయ రహదారిపై వనస్థలిపురం పరిధిలో రాచకొండ ఎస్ఓటి పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 29.40 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. దీంతో పాటు మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వాహనాల తనిఖీలో పోలీసులు 32 లక్షల రూపాయలను పోలీసులు జప్తు చేశారు. గచ్చిబౌలిలో నిర్వహించిన తనిఖీలో పది లక్షల రూపాయలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. ఇల్లందు సుదిమల వద్ద ఓ వ్యాపారి నుంచి ఈ నగదు ను పోలీసులు జప్తు చేశారు. కాగా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీలో 37 కో ట్ల రూపాయలకు పైగా పట్టుబడింది.

## మహారాష్ట్రలో కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్

**ముంబయి, అక్టోబరు 16:** మహారాష్ట్రలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ కుప్పకూలింది. ముంబయి, గోవా హైవే మార్గంలోని రత్నగిరి జిల్లాలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్‌కు పగుళ్లు రావడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముంబయి, గోవా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మహారాష్ట్ర రత్నగిరి జిల్లాలోని చిప్లణ్ నగరంలో ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు.

## ప్రమాణం చేస్తా..

≫ విస్మరించారని ఎద్దేవ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలు, రైతుల ఆత్మహత్యలకు కారణం సీఎం కేసీఆర్ పాలనేని విమర్శించారు. విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్యకు బీఆర్ఎస్ సర్కారు కారణమని ఆరోపించారు. సీఎం కేసీఆర్ హుస్నాబాద్ సెంటిమెంటుగా ప్రచారం మొదలు పెట్టారని, తాను వికారాబాద్ అడ్డాగా ఎన్నికల ప్రచారం మొదలు పెట్టానని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలతో పాటు, చేవేళ్లలో సైతం కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని, తాను సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తానని, అందరూ ఆహ్వానితులేనని సభికుల ముందు ధీమా వ్యక్తం చేశారు.

సీఎం గా ప్రమాణ స్వీకారం చేసి తొలి సంతకం 6 గ్యారెంటీ ల హామీ పై సంతకం చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు గడ్డం ప్రసాద్‌కుమార్, డాక్టర్ ఎ.చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బియ్యని మనోహర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ధారాసింగ్, రఘువీరారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.వాహీద్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్.కొండల్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషన్‌నాయక్, శ్రీనివాస్, ఇతర నాయకులు రాంచెంద్రారెడ్డి, జె.హన్మంత్‌రెడ్డి, రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి జెనీవాలోని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారతదేశపు కొత్త శాశ్వత ప్రతినిధిగా కేంద్రం నియమించింది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ 1995 బ్యాచ్‌కు చెందిన అరిందమ్ బాగ్చిని భారతదేశం తరఫున యూఎస్ తదుపరి రాయబారి, శాశ్వత ప్రతినిధిగా నియమించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది.

# రాష్ట్రంలో పదేళ్లుగా అభివృద్ధి శూన్యం

≫ హాజరైయ్యారు. మొదట స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షులు ఈటల రాజేందర్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టారు. అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ చాలా రోజులుగా తెలంగాణ ప్రాంత సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నానని, ఈ రాష్ట్రంలో ప్రజల ఉత్సాహం చూస్తుంటే బిజెపి రేపు రానున్న ఎన్నికలలో అధికారంలో వచ్చేలా అనిపిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ ఆశభావం వ్యక్తం చేసారు. ఇంత గొప్ప రాష్ట్రంలో పుట్టిన మీరందరు ధన్యులు అన్నారు. 1984వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీకి పార్లమెంట్‌లో రెండే రెండు స్థానాలు వచ్చాయని, ఒకటి గుజరాత్ నుండి రాగ, రెండోవది వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి వచ్చిందన్నారు. ఆ తర్వాత గుజరాత్ రాష్ట్రంలో నాటి నుండి నేటి వరకు 27సంవత్సరాలుగా బిజెపి పాలన సాగుతున్నదని, ఆ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశమంతా అభివృద్ధి చెందుతుంటే.. తెలంగాణ రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చెందడంలేదో.. కేసిఆర్ సమాధానం చెప్పాలి. తెలంగాణ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. అటు ఆంధ్రప్రదేశ్‌లోను, ఇటు తెలంగాణలోను అనేక సమస్యలకు పరిష్కారం కనుగొనుటలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. ఆనాడు వాజ్‌పయి హాయాంలో బిజెపి ప్రభుత్వ ఉత్తరఖండ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాలు ఏర్పాడిన తర్వాత అవి ఎలా అభివృద్ధి జరుగుతున్నదో... పరిశీలిచవల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఒక లిమిటెడ్ కంపెనీల తయారైందని, ఒక కుటుంబ అభివృద్ధికి మాత్రమే దోహదపడుతుందని రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా దుయ్యబట్టారు. కేసిఆర్ కుటుంబం అవినీతిపై కేవలం రాష్ట్రంలోనే కాదు.. దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని, నిప్పులేనిదే పొగరాదన్న విషయం ప్రజలు గమనించాలని రాజ్‌నాథ్ సింగ్ గుర్తు చేసారు. తెలంగాణ ప్రజలు ఇక కేసిఆర్ కుటుంబ పాలనను కొనసాగించే స్థితిలో లేరన్నారు. 2021 హుజురాబాద్ ఉప ఎన్నికలో ముఖ్యమంత్రి కేసిఆర్ తానే పోటిలో ఉన్నట్లు భావించి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన, ఈటల రాజేందర్‌ను ముట్టుకోలేకపోయారని, వారి కుటుంబ ప్రయత్నాలంన్నిటిని ఈటల రాజేందర్ తిప్పికొట్టారని ఈటలను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు, ఇవ్వనందుకు కేసిఆర్ క్షమాపణ చెప్పవల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాష్ట్రంలో గడిచిన 10సంవత్సరాల కాలంలో ఎంతమంది దళితులకు మూడెకరాలు ఇచ్చారు..? ఎంతమంది దళిత కుటుంబాలకు దళితబంధు ఇచ్చారు. అన్న విషయం తేటతెల్లంచేయాలని రాజ్‌నాథ్ సింగ్ డిమాండ్ చేసారు. బిజెపి పార్టీ ఎక్కడ వాగ్దానం ఇచ్చిన నిలబెట్టుకుంటుందని అన్నారు. ఆయోద్యలో రామమందిర నిర్మాణం చేస్తామని మాట ఇచ్చాం.. రేపు 2024లో భక్తులకు దర్శనం కల్పించబోతున్నట్లు రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేస్తామని మాట ఇచ్చాం.. రద్దు చేసి చూపించాం.. దేశ వ్యాప్తంగా భూ రికార్డులు డిజిటలైజ్ చేసి పారదర్శకంగా సమాచారం అందించడమే కాకుండా ఋణ సౌకర్యం పొందే అవకాశం ప్రజలకు కల్పించామన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి రెండు సార్లు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈసారి తెలంగాణలో బిజెపి అవకాశం ఇచ్చి చూడండి అని రాజ్‌నాథ్ సింగ్ విజ్ఞప్తి చేసారు. "భారత నారి శక్తి" అనే చట్టాన్ని బిజెపి రూపొందించి, దీనితో 33శాతం సీట్లతో మహిళల మనోభావాలను పెంచామన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కారు బేకారు అయిపోయిందని, చేయి ప్రజలకు చేయిచ్చిందని, లక్ష్మిదేవి మీ ఇంటిలో తాండవించాలంటే కమలం పువ్వుపై కూర్చుని ఉంటుందని గమనించి, పువ్వు గుర్తును గెలిపించాలని రాజ్‌నాథ్ సింగ్ ఆశేశంగా వచ్చిన ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రావు పద్మ, ఈటల జమున రెడ్డి, తుల ఉమ, ఎర్రబెల్లి సంపత్‌రావు, ప్రేమేందర్‌రెడ్డితో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలోని తరలివచ్చిన సుమారు 40వేల మంది పాల్గొన్నారు.




న్యూఢిల్లీలో సోమవారం ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉపాధ్యాయులు

# ప్రజల వద్దకే ప్రభుత్వం

≫ చేస్తానని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు కొంతమంది వచ్చి చిల్లర మాటలు చెబుతూ ప్రజలను అయోమయానికి గురిచేస్తారన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును సరైన దారిలో వినియోగించుకోవాలని, మనం వేసే ఓటు మన తలరాతను మారుస్తుందని, అభివృద్ధి కావాలనే వారు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. జనగామ ప్రాంతంలో ఎప్పుడూ నీటికొరత, కరువు లేకుండా ఉండేందుకు కాళేశ్వరంతోపాటు దేవాదుల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. నదిలో నీరు ఉన్నా ఉండకున్నా జనగామలోని అన్ని చెరువుల్లో నీరు ఉంటుందని, ఒకప్పుడు జనగామలో నీరు లేక తిండి లేక అనేక ఇబ్బందులు పడేవారని ఇప్పుడు ఆ సమస్యలు లేకుండా పోయాయని ప్రత్యేకంగా తెలిఆరు. కేసీఆర్ ఉన్నంత వరకు ఏ సంక్షేమం ఆగదని, ప్రజల వద్దకే ప్రభుత్వం వెల్లుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడ చూసినా తెలంగాణ నంబర్‌వన్‌గా ఉందని అన్నారు. ఎక్కడచూసినా ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలియచేశారు. భవిష్యత్‌లో జనగామ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఐటీ పారిశ్రామికంగా జనగామ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత ఆర్థికనిపుణులను పిలిపించి రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. ఈమేరకు జరిగిన సభలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్య సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరా కేసీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే బీజేపీ నాయకురాలు, జనగామ కౌన్సిలర్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి తోపాటు కౌన్సిలర్ బి.శ్రీను, మరికొందరు బీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు.

**మీవల్లే మేం గెలుస్తున్నాం..: మంత్రి దయాకర్‌రావు**

ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఒకప్పటి కరువు ప్రాంతం ఇప్పుడు సస్యశ్యామలం అయ్యిందని, మిషన్ కాకతీయ పథకంతో చెరువులు బాగుపడి నీటితో నిండి కలకలలాడుతున్నాయని, అడుగంటిన భూగర్భజలాలు పెరిగాయన్నారు. సాగునీటితో అత్యధికంగ పంటలు పండుతున్నాయని, ఇంటింటికి నల్లాల ద్వారా మంచినీరు అందుతుందన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పడిందని, జిల్లా వైద్యశాల, ప్రసూతి కేంద్రం వచ్చాయని, విద్య, వైద్యం ఆరోగ్యం సాగునీరు, మంచినీరు, రోడ్లు అన్ని అభివృద్ధి సంక్షేమరంగాలలో జనగామ అగ్రగామిగా నిలిచిందన్నారు. జనగామ జిల్లాలోని మూడునియోజకవర్గాలు గెలిచి వస్తామని, మిమ్మల్ని హ్యాట్రిక్ సీఎంగా నిలుపుతాం అని, మీ ముఖం చూసే మాకు ఓట్లు, మీ వల్లే మేం గెలుస్తున్నామని, మీరు చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుందని మీ ఆశీర్వాదం ఉండాలని, మీవల్లే ప్రజలు మమ్ములను ఆదరిస్తున్నారన్నారు. అదేవిధంగా అనుభవజ్ఞుడైన పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌పార్టీలో చేరడం మంచి పరిణామం అన్నారు. మేమందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని దయాకర్‌రావు ధీమా వ్యక్తంచేశారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకంతో జనగామ అభ్యర్థిగా వెళ్లమనప్పుడు మండలాలకు వెళ్లినప్పుడు అందరూ నాయకులు కార్యకర్తలు తనను ఆశీర్వదించారని, వారీ ఆశీర్వాదం, ప్రేమ, నమ్మకం, నామీదకాదని, బీఆర్ఎస్ పార్టీమీద కేసీఆర్ మీద అన్నారు. కేసీఆర్ నమ్మకంతో ఇక్కడికి పంపించారని అందరూ కూడా తనను అధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఈసందర్భంగా పల్లారాజేశ్వర్‌రెడ్డి కోరారు.

**అణగారినవర్గాలకోసం పాటుపడుతున్న వ్యక్తి సీఎంకేసీఆర్..: పొన్నాల లక్ష్మయ్య**

జనగామలో నిర్వహించిన బీఆర్ఎస్‌పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య చేరారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ పొన్నాల లక్ష్మయ్యకు పార్టీ కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు, ఎన్నికల తరువాత రాజకీయ పార్టీలు ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఒకసారి విశ్లేషిస్తే తాను 45సంవత్సరాలు కాంగ్రెస్‌పార్టీలో ఉండి అవమానానికి అవహేళనకు గురయ్యానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడు మాసాల్లో సకలజనుల సర్వే చేయించి దేశానికి స్ఫూర్తిదాయకమై ఈరోజు ఆ కులగణనమీద రాజకీయపార్టీలు ఎన్నికలు ఉన్నాయనే నేపథ్యంలో మాత్రమే ముందుకు తీసుకవచ్చాయని ఆయన పరోక్షంగా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. జనగామ అసెంబ్లీ నియోకవర్గంలో ఏడు రిజర్వాయర్లను నిర్మించిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బలహీనవర్గాలను అణగారిన వర్గాలను అణచివేస్తూ అవమానిస్తూ మోసం చేస్తూ అధికారం సంపాదించుకోవాలనే ఎత్తుగడలకు ధీటుగా సీఎం కేసీఆర్ కృషిచేసిన నేపథ్యం ఒకటన్నారు. చేస్తున్న అభివృద్ధి, అణగారిన వర్గాల కోసం కేసీఆర్ పాటుపడుతున్నారని, ఇందుకుగాను ఒక చారిత్రక అవసరాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావును మూడవ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## 28 మందికి బి-ఫారాలు అందజేసిన సిఎం కెసిఆర్

≫ స్పీకర్ టి.పద్మారావు, కెపి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, మాగంటి గోపినాథ్, లాస్య నందిత, శానంపూడి సైదిరెడ్డి, డిఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్ నాయక్, చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, గండ్ర వెంకట రమణారెడ్డి బీ-ఫారాలు తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మొత్తం 28 మంది అభ్యర్థులు తీసుకున్నారు. దీంతో నేటి వరకు మొత్తం 97 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు అందాయి. ఇంకా 18 మంది అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వాల్సి ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.1.26, విశాఖ రా.8.31
వ.రా.12.36-2.14,
దు.ఉ.8.21-9.08, 2)
రా.10.39-11.29, చిత్ర కార్తె
శుభసమయం ఉ.6.30-7.18
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మిథునం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన సన్నిహితుల సాయం అందుకుంటారు.

**మకరం :** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**కుంభం :** సంతానంనాకు నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం.

**మీనం :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. వ్యాపారంలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆ గుండె చప్పుడు ఆపలేం

≫ ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. చిన్నారి పుట్టిన తర్వాత స్వయంగా పెంచుకో వడమూ లేదా దత్తత ఇచ్చే అంశంపై తల్లిదండ్రులు తర్వాత నిర్ణయం తీసుకోవచ్చాన్నారు. తనకు ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రసవానంతర కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్నానని.. మానసికంగా, ఆర్థికంగా తాను మూడో బిడ్డను కనిపెంచే పరిస్థితుల్లో లేనందున గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వాలంటూ ఓ మహిళ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై ఎయిమ్స్ వైద్యుల నివేదిక ఆధారంగా అక్టోబర్ 9న ఆ మహిళ 26 వారా గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేయడానికి సుప్రీం కోర్టు అనుమతించింది. దీనిని సవాల్ చేస్తూ కేంద్రం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అనంతరం దీనిపై ద్విసభ్య ధర్మాసనం భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో ఈ కేసుప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందుకు చేరింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన విస్తృత ధర్మాసనం.. ఆ తల్లి విజ్ఞప్తి నిరాకరించింది.

## కాంగ్రెస్ నేతల చర్చలు

≫ ప్రకటించిన కారణంగా రెండు పార్టీల మధ్య పొత్తుల అంశంలో ప్రతిష్టంభన ఏర్పడింది. కాగా కాంగ్రెస్, టీజేఎస్ పార్టీల మధ్య పొత్తుల అంశం సోమవారం రాత్రి లేదా మంగళవారం ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని సమాచారం.

## బానిస భవన్

≫ చూపించే హక్కు కెసిఆర్‌కు లేదు. కెసిఆర్ నోరు తెరిస్తే అన్ని పచ్చి అబద్దాలు మాట్లాడుతాడు. కమ్యూనిస్టులను తోక పార్టీలు అన్నది అహంకారంతో కాద ఎమ్మెల్యే, మంత్రులను కలవకుండా అహంకారంతో ఉంది నువ్వే కెసిఆర్ ఎన్నికలురాగానే వేషాలు మారుస్తాడు. వినోద్ ఎందుకు ఓడిపోయాడు చేసే ప్రతి పనిలో వాటాలు ఇవ్వకపోవడం వల్లే . కెసిఆర్ మాటమీద నిలబడే వ్యక్తికాదు. కెసిఆర్ మీద ప్రజలకు నమ్మకం పోయింది. ధర్నాచౌక్ ఎత్తేసిన వ్యక్తి కెసిఆర్ అంటూ మండిపడ్డారు.

## మూడోసారి సిఎం ఖాయం

≫ పూర్తి మద్దతు ఇస్తున్నామని ఒవైసీ స్పష్టం చేశారు. ప్రచారం కోసం రాష్ట్రానికి కాంగ్రెస్ అగ్రనేతలు వస్తారని, అభివృద్ధి చూసి వాళ్ల కళ్లు తెరచుకుంటాయని విమర్శించారు. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్ని సీట్లల్లో పోటీ చేయాలన్న దానిపై తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదన్నారు. త్వరలోనే తాము కూడా అభ్యర్థులను మేనిఫెస్టోను ప్రకటించనున్నట్లుగా అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:16/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 198950
2nd Prize Rs.7000/- 03005
3rd Prize Rs.3500/-
04929 16625 25985 27437 30172
56421 65500 86907 88451 99937
4th Prize Rs.200/-
0695 1664 1939 2302 2460 5436 5471
6662 6772 9641
5th Prize Rs.100/-
0682 1533 2664 2689 2842 2916 5777
7910 8391 8701
6th Prize Rs.50/-
0089 1753 3520 4580 5730 7249 8475
0195 2000 3629 4588 5811 7449 8796
0196 2027 3704 4650 5837 7462 8995
0349 2060 3733 4719 5867 7680 9211
0493 2213 3875 4857 6015 7795 9384
0623 2284 3903 4871 6017 7842 9499
0626 2766 3965 4901 6140 8006 9509
0653 2834 4033 5111 6212 8031 9612
0699 2845 4209 5141 6358 8063 9706
1046 2924 4404 5212 6589 8071 9887
1337 3186 4476 5277 6685 8246
1364 3226 4517 5304 6771 8284
1399 3336 4530 5450 6933 8288
1610 3364 4558 5517 7048 8425
1729 3410 4576 5720 7186 8469

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 223638
2nd Prize Rs.7000/- 81805
3rd Prize Rs.3500/-
10618 12664 45913 71836 78722
81590 83478 85839 87098 91691
4th Prize Rs.200/-
1901 2271 3295 4811 4978 5055 6563
8484 8967 9439
5th Prize Rs.100/-
0002 1654 2016 2378 2738 7580 7748
8627 9353 9886
6th Prize Rs.50/-
0039 1958 2855 4486 5661 7613 8946
0057 1961 2932 4488 6114 7728 8998
0288 1973 3025 4496 6164 7821 9026
0379 2046 3059 4553 6307 7904 9076
0575 2060 3190 4586 6332 8144 9360
0951 2163 3782 4674 6484 8263 9405
1018 2182 3847 4830 6534 8338 9574
1316 2211 3849 4900 6598 8340 9643
1356 2269 3913 4902 6615 8359 9660
1358 2307 3927 5044 6716 8492 9831
1520 2414 4039 5165 6726 8493
1563 2490 4068 5346 6774 8635
1682 2583 4284 5405 7081 8756
1858 2742 4293 5427 7199 8769
1886 2853 4425 5507 7245 8829

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:16/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 113579
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
17156 31304 48753 50179 54378
61591 67752 70705 89050 92418
4th Prize Rs.200/-
2246 2328 2459 3011 3278 3664 5965
6356 8068 9739
5th Prize Rs.100/-
0198 1088 2262 3621 4227 6637 7111
8113 8123 8244
6th Prize Rs.50/-
0073 1722 2672 4035 5675 7341 8751
0096 1745 2727 4098 5811 7399 8794
0161 1760 2757 4107 5830 7586 9172
0243 1804 3115 4131 5928 7919 9262
0265 1866 3124 4395 5999 8007 9333
0323 1945 3172 4558 6067 8019 9377
0372 2074 3184 4698 6353 8112 9465
1212 2094 3335 5008 6398 8155 9511
1218 2096 3351 5047 6573 8176 9595
1247 2231 3570 5113 6582 8206 9887
1369 2263 3623 5316 6624 8425
1449 2291 3653 5369 6757 8457
1497 2339 3838 5453 6911 8692
1587 2432 3865 5512 6986 8724
1654 2592 3999 5637 7022 8736

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 625160
2nd Prize Rs.7000/- 91735
3rd Prize Rs.3500/-
13308 35549 45162 45327 56085
59825 63434 66005 81019 87573
4th Prize Rs.200/-
1245 1904 3811 3816 4555 4599 4825
4904 5320 8646
5th Prize Rs.100/-
1130 1295 2039 3178 3215 5621 8378
9254 9305 9576
6th Prize Rs.50/-
0008 1705 2963 4298 5667 6767 8985
0210 1726 3054 4354 5772 6801 9022
0244 1738 3067 4476 5814 6946 9074
0248 1826 3221 4481 5928 7173 9112
0306 1915 3236 4658 6206 7422 9194
0406 1917 3246 4771 6220 7568 9408
0429 1988 3273 4780 6255 7674 9617
0792 2167 3362 4934 6337 7905 9803
0891 2316 3648 5025 6356 8062 9939
1075 2423 3719 5088 6402 8118 9972
1141 2442 3740 5386 6416 8184
1172 2624 4064 5437 6507 8231
1214 2690 4081 5532 6520 8396
1347 2704 4177 5607 6662 8418
1622 2870 4281 5619 6697 8911

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:16/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 923424
2nd Prize Rs.7000/- 38168
3rd Prize Rs.3500/-
17239 34032 43612 45131 52780
56275 57621 77015 84087 92888
4th Prize Rs.200/-
0937 1833 2339 6149 7027 7041 7878
8814 9252 9673
5th Prize Rs.100/-
0099 0358 1408 1494 3332 5251 5805
7934 9208 9592
6th Prize Rs.50/-
0041 1072 2204 3506 4650 5879 8383
0133 1249 2223 3521 4803 5919 8489
0248 1294 2363 3640 4854 5974 8552
0261 1295 2505 3693 4909 6185 8736
0269 1374 2576 3720 4924 6501 9072
0295 1645 2733 3779 4947 6642 9086
0324 1665 2755 3875 5130 6664 9302
0400 1757 2797 3894 5201 6709 9501
0498 1768 2855 3926 5348 6985 9861
0554 1774 2923 4171 5358 6989 9990
0598 1913 2930 4420 5474 7058
0763 1971 3139 4450 5569 7327
0794 2061 3140 4463 5631 7424
0844 2077 3242 4475 5656 7667
0858 2082 3445 4502 5703 8240

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494680
2nd Prize Rs.7000/- 13096
3rd Prize Rs.3500/-
13000 19397 21948 24865 33852
36623 49745 77775 78510 87767
4th Prize Rs.200/-
0105 0203 4228 4421 5598 6953 7937
8514 8614 9615
5th Prize Rs.100/-
0799 1207 1680 2764 3103 4679 6881
7442 7696 9043
6th Prize Rs.50/-
0037 1724 2819 4787 5871 7666 9330
0099 1735 2985 4791 6051 7865 9362
0662 1818 3049 4812 6210 8042 9505
0922 2032 3104 4951 6242 8063 9523
1118 2178 3295 4955 6322 8080 9524
1197 2265 3299 5018 6342 8141 9714
1212 2302 3318 5284 6484 8216 9830
1322 2370 3338 5337 6546 8356 9901
1391 2431 3475 5350 6550 8460 9947
1426 2526 3563 5369 6570 8591 9951
1461 2656 3650 5381 7339 8798
1518 2702 3985 5501 7498 9019
1591 2738 4132 5601 7511 9051
1632 2783 4454 5640 7530 9134
1652 2788 4767 5839 7633 9227

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:16/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 961122
2nd Prize Rs.7000/- 09229
3rd Prize Rs.3500/-
02555 07545 23897 29894 31763
42357 66189 68479 78405 87574
4th Prize Rs.200/-
0044 1287 1344 2072 3442 6455 6637
7689 7719 7814
5th Prize Rs.100/-
0025 2740 3685 5043 6279 6489 6932
7067 7281 9722
6th Prize Rs.50/-
0031 2430 3211 4633 5994 6891 8980
0308 2462 3226 4868 6004 6963 9289
0389 2466 3335 4945 6046 7031 9406
0635 2477 3492 4964 6059 7189 9427
0977 2485 3686 4998 6065 7291 9461
1307 2523 3742 5147 6147 7957 9729
1479 2524 3828 5154 6203 8030 9744
1686 2543 3862 5197 6234 8154 9758
1727 2576 3910 5243 6275 8202 9787
1952 2682 3982 5364 6337 8328 9861
2023 2714 4086 5375 6370 8427
2165 2855 4190 5472 6502 8442
2241 2861 4320 5581 6614 8462
2301 2895 4351 5820 6722 8616
2397 3116 4376 5961 6889 8903

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 494555
2nd Prize Rs.7000/- 98345
3rd Prize Rs.3500/-
08411 20895 29794 53748 57948
65527 85395 87787 92182 98348
4th Prize Rs.200/-
0558 2291 2374 3065 4908 6026 6643
7027 9950 9963
5th Prize Rs.100/-
0592 1037 3898 4788 4867 5304 5679
7004 7637 7829
6th Prize Rs.50/-
0001 1009 2420 4321 5869 7112 8938
0050 1050 2432 4698 5966 7166 9198
0110 1147 2466 4701 6210 7212 9213
0165 1205 2596 4711 6411 7259 9271
0207 1244 2795 4789 6577 7271 9389
0336 1363 2866 4951 6708 7456 9686
0408 1417 2894 5118 6767 7461 9733
0448 1456 2954 5238 6803 7780 9744
0470 1615 3252 5417 6808 7878 9862
0520 1731 3268 5447 6871 8090 9905
0629 1855 3286 5474 6881 8161
0737 1959 3322 5495 6890 8602
0825 1967 3339 5744 7023 8838
0898 2040 3672 5761 7059 8852
0901 2123 3964 5789 7080 8927

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:16/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 629938
2nd Prize Rs.7000/- 22767
3rd Prize Rs.3500/-
16481 23411 25558 26964 29026
32031 73067 82071 88508 98614
4th Prize Rs.200/-
0440 0573 2419 2798 4292 6274 7522
7820 9007 9715
5th Prize Rs.100/-
0189 0370 0511 0567 1206 2019 4743
5449 5742 8893
6th Prize Rs.50/-
0129 1235 3196 5472 6768 7918 9339
0149 1306 3256 5737 6778 8005 9401
0157 1376 3617 5746 6862 8089 9578
0190 1627 3720 5824 6885 8097 9609
0500 1640 3743 5833 6925 8161 9641
0521 2008 3945 5873 7012 8230 9655
0561 2024 4196 5901 7048 8416 9816
0595 2157 4267 5918 7113 8503 9910
0602 2235 4290 5981 7137 8574 9946
0730 2244 4509 5982 7172 8610 9949
0733 2350 4846 5990 7472 8778
0767 3001 4901 6445 7473 8786
0880 3026 4999 6515 7840 8821
0970 3043 5446 6546 7858 8954
1082 3128 5448 6734 7903 9316

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 156746
2nd Prize Rs.7000/- 45444
3rd Prize Rs.3500/-
12565 17169 23976 28391 42293
43936 51843 58060 79354 96211
4th Prize Rs.200/-
0451 0844 1329 3500 5612 6083 6192
6337 6787 8562
5th Prize Rs.100/-
0627 0740 2363 3975 5298 6476 6856
7248 8854 9628
6th Prize Rs.50/-
0156 1479 3117 4349 5433 6536 8174
0354 2040 3171 4350 5501 6756 8420
0460 2108 3239 4371 5532 6758 8496
0564 2117 3286 4381 5617 6808 8618
0646 2166 3326 4624 5677 6894 8991
0824 2169 3339 4706 5690 6995 9228
0862 2399 3597 4727 5755 7266 9323
0918 2497 3681 4751 5911 7408 9358
0968 2582 3743 5001 5931 7479 9735
1054 2620 3826 5080 5971 7493 9909
1265 2644 3918 5143 5983 7531
1273 2654 3999 5213 6051 7569
1364 2869 4045 5227 6278 7593
1393 2873 4204 5286 6358 7737
1419 3097 4313 5379 6464 7810

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:16/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 527207
2nd Prize Rs.7000/- 49748
3rd Prize Rs.3500/-
16265 27942 49188 51188 51742
62535 73209 84709 84931 95627
4th Prize Rs.200/-
1590 2806 4995 5768 6415 7134 7741
8616 9409 9869
5th Prize Rs.100/-
0574 0936 1674 1771 5550 5907 6464
7281 7569 8610
6th Prize Rs.50/-
0041 1850 3044 4192 5943 7988 9019
0143 1926 3173 4217 6116 8013 9020
0191 1952 3208 4261 6202 8173 9230
0395 2232 3313 4332 6239 8274 9334
0496 2335 3616 4639 6314 8307 9472
0577 2359 3660 4708 6569 8348 9601
0579 2460 3673 4768 6578 8354 9655
0619 2539 3813 4909 6745 8388 9853
0678 2650 3837 5022 6825 8560 9863
0727 2673 3889 5081 6958 8643 9922
1027 2694 3945 5169 7008 8676
1038 2846 3998 5188 7249 8751
1198 2939 4067 5379 7266 8752
1736 2952 4071 5608 7388 8910
1741 3031 4085 5619 7550 8947

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 237895
2nd Prize Rs.7000/- 61880
3rd Prize Rs.3500/-
15222 15587 26633 48686 59595
61473 72440 72696 83455 94109
4th Prize Rs.200/-
0224 1054 4189 4919 5083 6489 7382
7425 8336 8683
5th Prize Rs.100/-
0549 0607 1788 1956 2561 5730 5815
6271 6775 8401
6th Prize Rs.50/-
0107 1966 3875 5461 7418 8653 9480
0324 2009 4112 5642 7537 8667 9555
0564 2114 4320 5647 7557 8715 9619
0624 2138 4325 5790 7570 8784 9627
0762 2352 4406 5831 7584 8923 9751
0873 2731 4429 5865 7591 8940 9815
0912 2876 4448 5989 7600 8955 9831
1083 3117 4527 6187 7659 9026 9887
1089 3279 4916 6214 7733 9034 9997
1117 3321 4948 6234 7897 9037 9998
1146 3323 5127 6248 7977 9090
1423 3449 5181 6394 8010 9117
1452 3452 5319 6594 8131 9143
1521 3460 5430 7120 8331 9193
1831 3678 5454 7390 8457 9214

# 65 సీట్లకు రూ. 600 కోట్లు!

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన తొలి జాబితా అసంతృప్తి అగ్గిరాజేసింది. ఆరువందల కోట్లకు అరువైఐదు సీట్లు అమ్మకం పెట్టారని అసంతృప్తులు గళం మెత్తుతున్నారు. నాడు ఓటుకు నోటు నేడు నోటుకు సీటు అంటూ అంతృప్తులు ఆందోళన చేపడుతున్నారు. తొలి జాబితాలో టికెట్లు రానినేతల మాటలు పదునెక్కినాయి. ధర్నాలు నిరసనలు చేపట్టారు. మేడ్చల్ కాంగ్రెస్ నేతలు హర్షవర్థన్ రెడ్డికి టికెట్టు కేటాయించాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ సర్వే రిపోర్టు బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతున్నాయి. గాంధీభవన్‌లో నిరసనలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా అసంతృప్తులు ఒక్కచోట కూడి సమావేశాలు చేపడుతున్నారు.

గ్రేటర్ పరిధిలో 14 నియోజకవర్గాల్లో దాదాపు అన్ని స్థానాల్లో అసమ్మతి సెగలు భగ్గుమన్నాయి. చంద్రబాబు కనుసన్నల్లో తెలంగాణ కాంగ్రెస్ బంధీ వలసవాదుల్లా ఖబద్దార్ అంటూ నినాదాలు గాంధీభవన్ ప్రాంగణంలో ఆదివారం నుంచి మారుమ్రోగుతున్నాయి. గద్వాల ఎమ్మెల్యే టికెట్లు 10 కోట్ల రూపాయలకు ఐదు ఎకరాలకు విక్రయించారని గద్వాల నుంచి వచ్చిన నాయకులు నినాదాలు చేశారు. నోటుకు ఓటు నాడు నోటుకు సీటు నేడు అంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసనలు తెలుపుతున్నారు. టిపిసిసి కార్యదర్శి డాక్టర్ కురవ విజయ్ కుమార్ గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేపట్టారు. రేవంత్‌రెడ్డి 600 కోట్ల రూపాయలకు 65 నియోజకవర్గాల టికెట్లు విక్రయించుకున్నాడని విజయ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారులకు టికెట్లు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని డాక్టర్ కురవ విజయ్ ఆవేదన చెందారు. రేవంత్ కారణంగా కాంగ్రెస్ నష్టపోతుందని ఆయన అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రే ఎలా పాల్గొంటారని విజయ్‌ప్రశ్నించారు. రేవంత్ వల్ల నాకు ప్రాణభయం వుందని పోలీసులు రక్షణ కల్పించాలని విజయ్ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ ఇంటో మాజీ ఎంపిలు సోమవారం సమావేశమైనారు. సురేష్‌షెట్టార్, బలరామ్ నాయక్, రాజయ్యలు పాల్గొన్నారు. ఉద్యమం సమయంలో పనిచేసిన తమకు తొలిజాబితాలో టికెట్టు కేటాయించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్‌బినగర్ టిక్కెట్‌ను మధుయాష్కీ ఆశిస్తుండగా హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ నుంచి బలరాం నాయక్ టికెట్లు ఆశిస్తున్నారు.

> గాంధీభవన్, గన్‌పార్క్ వద్ద అసంతృప్త నేతల ఆరోపణలు
>
> రాగిడి లక్ష్మారెడ్డి కన్నీటిపర్యంతం, రేవంత్‌పై విమర్శలు
>
> అసంతృప్తితో మధుయాష్కీ ఇంట్లో మాజీ ఎంపిల భేటీ
>
> నాకు అన్యాయం, అవమానం చేశారు: నాగం మండిపాటు

**నాకు అన్యాయం, అవమానం చేశారు: నాగం మండిపాటు**

కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో కష్టపడిన నేతలకు అన్యాయం చేసిందని దీనికి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని నాగర్‌కర్నూల్ టికెట్టు ఆశించిన నాగం జనార్థన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో అసంతృప్తి నేతల సమావేశం జరిగింది. చింతలపల్లి జగదీశ్వరరావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో వుంటానని స్పష్టం చేశారు. కోవర్టులకు అవకాశ వాదులకు టికెట్లు అమ్ముకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని ముష్టిపల్లిలో చింతలపల్లి జగదీశ్వరావు సమావేశం ఏర్పాటు చేయగా నాగంహాజరైనారు జూపల్లి కృష్ణారావు గెలిచి పార్టీ మారిపోడా అని ప్రశ్నించారు. కోవర్టులకు టికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. జూపల్లిని ఓడించి రేవంత్‌రెడ్డి చేసిన మోసంకు సమాధానం చెపుతామని జగదీశ్వర్‌రావు శపథం చేశారు. ఉప్పల్ బ్లాక్ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్నేళ్ళు రేవంత్‌రెడ్డి బలం కోసం పనిచేశాను ఇప్పటినుంచి ఆయన పతనం కోసం పనిచేస్తానని హెచ్చరించారు. 25 ఏళ్ళుగా కాంగ్రెస్‌పార్టీకి సేవలు చేస్తే రేవంత్‌రెడ్డి టికెట్టు రాకుండా చేశారు. రాగిడి లక్ష్మారెడ్డి కన్నీటి పర్యంతం అయి రేవంత్‌కు శాపనార్థాలు పెట్టారు. కాంగ్రెస్‌లో పనిచేసే నేతలకు టికెట్లు రావు అని అన్నారు.



వాహనదారుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

## 16.6 కిలోల బంగారు ఆభరణాలు, 14 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా హైటెక్‌సిటీ పరిధిలోని శేరిలింగంపల్లిలో పలు పోలీస్ స్టేషన్ల పోలీసులు భారీ ఎత్తున తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో ఎటువంటి ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు ఆభరణాలు పట్టుబడుతున్నాయి. తాజాగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో భారీఎత్తున నగదు, బంగారు ఆభరణాలు పట్టుబడడం సంచలనంగా మారింది. ఆదివారం రాత్రి మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహోం జువెల్ వెనక వైపు ఉన్న రహదారిలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులు తరలిస్తున్న ఎటువంటి ద ృవీకరణ పత్రాలు లేని 16.646కిలోల బంగారు ఆభరణాలు, 23 కిలోల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆభరణాలకు బిల్లులు చూపించడంలో సదరు వ్యక్తులు విఫలం కావడంతో పోలీసులు మొత్తం సొత్తును సీజ్ చేశారు. దీంతో పాటు సోమవారం ఉదయం మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా, అనుమానస్పదంగా ఓ వ్యక్తి కనిపించడంతో తనిఖీ చేశారు. అతని వద్ద నుంచి ఎటువంటి ద ృవీకరణ పత్రాలు లేకుండా 14 లక్షలు లభించడంతో, నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేస్తున్నామని, ద ృవీకరణ పత్రాలు లేకుండా నగదు, వస్తువులను తరలించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిఎస్సీ దరఖాస్తు గడువును పెంచాలి

ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి

ప్రభుత్వానికి బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల భర్తీ కోసం నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) దరఖాస్తు గడువును పెంచాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. డీఎస్‌సీకి దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 21 వరకు ఉన్న దరఖాస్తు గడువును పెంచాలని విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు గడువును మరో వారం రోజులు పెంచాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే అభ్యర్థులు దరఖాస్తు చేసే సమయంలో చాలా మంది అప్లికేషన్‌లో సాంకేతిక పరమైన తప్పులు వచ్చాయని కాబట్టి ఎడిట్ ఆప్షన్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి రోజు సర్వర్ డౌన్ అవుతుండటంతో ఇప్పటి వరకు లక్ష మంది అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయలేదన్నారు. ఎడిట్ ఆప్షన్‌ను కూడా ఇవ్వాలని కోరారు.

## సీట్లను అమ్ముకునే వారికి రాష్ట్రాన్ని అప్పగించొద్దు

- అదే జరిగితే దాన్నీ బేరం పెడతారు!
- ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా

మళ్లీ హ్యాట్రిక్ ఖాయం: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీట్లను నోట్లకు అమ్ముకుంటున్నారని ఇలాంటి వారి చేతికి అధికారం ఇస్తే రేపు రాష్ట్రాన్నే అమ్ముకుంటారని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్క ఛాన్స్ ఇవ్వమని అడుతున్నారు..11 సార్లు అవకాశం ఇస్తే వారు చేసిందేమిలేదన్నారు. అదే బిఆర్ఎస్ 60 యేండ్లలో జరగని అభివృద్ధిని 10 యేండ్లలో చేసి చూపించారని తెలిపారు. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలంగాణలో ఏలాంటి అభివృద్ధి జరగలేదని ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివి అబసుపాలయ్యారని పేర్కొ న్నారు. బిఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాఫీ కొట్టి అమలు చేస్తుందన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలను తెలంగాణలో ప్రజలు నమ్మె పరిస్థితిలేరన్నారు. తెలంగా ణకు అడు గడుగునా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విభజన చట్టంలో అమలు చేయాల్సి న నేటికి అమలు చేయడం లేద న్నారు. తెలం గాణకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందన్నారు. తెలం గాణలో బిజెపి మేక పోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. బిజెపి అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా దక్కవన్నారు. తెలంగాణ సాధించి సిద్దిపేట కీర్తి ప్రతిష్టలను ప్రపంచపటంలో నిలిపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షలు బిత్తరపోతున్నాయని వారు ఎన్ని జిమ్మిక్కులు చేసిన సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా మారబోతున్నారని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**లక్ష్యసాధన కోసం లక్ష మందితో భారీ బహిరంగ సభ**

సిద్దిపేటలో ఈనెల 17న ప్రజా అశీర్వాదం పేరిట లక్ష్యసాధన కోసం లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట మట్టి బిడ్డ సిఎం కెసిఆర్ ప్రజా అశీర్వాద భారీ బహిరంగ సభకు విచ్చేస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలకాలన్నారు. ఈనెల 17న నిర్వహించే భారీ బహిరంగ సభ సిద్దిపేట చరిత్రలో రికార్డుగా నిలిచిపోతుందన్నారు. బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షల ఫీజులు ఎగిరిపోతుంటే ప్రజల హృద యాలలో అనందం ఉప్పొగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమాన్ని, అభివృద్ధిని అకాంక్షిస్తూ మ్యానిఫెస్టోను విడుద చేసిందన్నారు. మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలతో పాటు మహిళలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధిలో దూసుకు పోతున్నారని తెలిపారు. సమావేశంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, రాజనర్సు, దరిపల్లిశ్రీను, గురాజల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవళిక ఇంటికి వెళ్లి పరామర్శించే ధైర్యం ఉందా? : డోలీశర్మ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వం చేసిన హత్యమాత్రమే కెసిఆర్ ఆమె ఇంటికి వెళ్ళి ఆకుటుంబాన్ని పరామర్శిస్తుందా అని ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధి డోలీశర్మ ప్రశ్నించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వం వ్యవహరించిన తీరు అవమానకరంగా వుంది. తలితండ్రులు రెండు పూటల భోజనం చేయకుండా పిల్లలను ఉద్యోగాల పోటీ పరీక్షకోసం డబ్బులు కట్టిశిక్షణకు పంపుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ ఉద్యోగాలు రాని పిల్లలు తలితండ్రుల కష్టాలను చూసి ఆత్మహత్య చేసుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ఒక నియంతలా వ్యవహరిస్తూ నిరుద్యోగుల బాధలను తమాషాగా చూస్తున్నారని ఆవేదన చెందారు. మేం ప్రవళిక ఇంటికి వెళ్ళాం అక్కడ చాలా బాధగా వుంది. తెలంగాణ యువత పోరాటం చేయాలి ఆత్మహత్యలు కాదని అన్నారు. ఏఐసిసి మీడియా కో ఆర్డినేటర్ గౌతంసేత్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవ్వరికి భద్రతలేదు అని అన్నారు. కల్వకుంట్ల లిక్కర్ కేసులో అరెస్టు అవుతుందేమో అని బాధపడిన వీరు ఒక పేద బిడ్డ మృతి చెందినా బాధపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హిళలపై అనేక దారుణాలు జరుగుతున్నాయి. టిపిసిసి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే టిఎస్‌పిఎస్‌సి పై విచారణ జరిపి దీనికి బాధ్యులైన అందరిపై చర్యలు తీసుకుంటాం. ఈ విలేఖరుల సమావేశంలో బాలలక్ష్మీ, అలీ మహది పాల్గొన్నారు.

## మిర్చి మల్చింగ్ కవర్‌ల నాసిరకం దందా

పట్టించుకోని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** మిర్చి పంట సీజన్ ప్రారంభం కావడంతో మల్చింగ్ కవర్లకు డిమాండ్ ఏర్పడింది. దీంతో రాష్ట్రంలో నాసిరకంతో ప్రైవేటు కంపెనీలు రైతులను నిండా ముంచుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో సరఫరా చేయాల్సిన మల్చింగ్ కవర్ల విషయంలో పక్కకు తప్పుకోవడంతో కొన్ని ప్రైవేటు కంపెనీలు నాసిరకం దందాకు తెరతీశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు మిర్చి పంటలో కలుపు బాధను భరించ లేక రైతులు మల్చింగ్ కవర్ సిస్టం వైపు మళ్లారు. ఈ నేపథ్యంలో ఒక కంపెనీ 3,600 రూపాయల చొప్పున 888 కవర్ బెండల్స్ 222 ఎకరాలకు 32 లక్షల రూపాయలకు నాసిరకం మల్చింగ్ కవర్లను విక్రయించినట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.



భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఇన్‌సెట్-కుంజా సత్యవతి (ఫైల్)

## భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి ఆకస్మిక మరణం

హర్యానా గవర్నర్‌సహా పలువురు సంతాపం

**భద్రాచలం, అక్టోబరు 16, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి (52) గుండెపోటుతో సోమవారం మృతి చెందారు. ఆదివారం అర్థరాత్రి ఆమెకు ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించగా ఆమె మృతిచెందినట్లు నిర్ధారించారు. ఆమెకు గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. 2009 -2014లో ఆమె భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచి కొనసాగారు. ఆమె అకాల మృతితో భద్రాచలం డివిజన్‌లోని విషాధ ఛాయలు అలుముకున్నాయి. తొలి నాడు ఆమె భద్రాచలం డివిజన్‌లోని సీపీయం పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేసి సీపీయం పార్టీ తరుపున అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ తరుపున భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొంది భద్రాచలం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టారు. 2014వ సంవత్సరంలో రెండవ సారి భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఆమె ఓటమి పాలయ్యారు. అనంతరం పలు పరిణామాల దృష్ట్యా ఆమె కాంగ్రెస్ పార్టీకు దూరమై బీజేపీలో చేరారు. 2018లో భద్రాచలం నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుతం ఆమె భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతికు భర్త కుంజా ధర్మ, ఇద్దరు సంతానం ఉన్నారు. ఆమె అకస్మిక మృతి పట్ల వివిధ పార్టీల రాజకీయ నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం**

కుంజా సత్యవతి మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం తెలియజేశారు. రాజకీయాల్లో అంకిత భావంతో నిరుపేద, బడుగు బలహీన వర్గాల కోసం ప్రత్యేకంగా గిరిజనుల సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకురాలని, జాతీయ భావాలతో పేద ప్రజల సేవనే లక్ష్యంగా ఆమె పనిచేశారని, కుంజా సత్యవతి తనకు అత్యంత అత్మీయురాలని ఆమె సేవలను ఈ సందర్భంగా హర్యానా గవర్నర్ కొనియాడారు. కుంజా సత్యవతి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఈ కష్టకాలంలో వారి కుటుంబసభ్యులకు తట్టుకోవడానికి తగిన శక్తిని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు హర్యానా గవర్నర్ దత్తాత్రేయ తెలిపారని గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి కైలాస్ నాగేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన

నిష్క్రమించిన నైరుతి రుతుపవనాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోపక్క ఎక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం దాదాపు పూర్తికావచ్చిన నేపథ్యంలో వర్షాలు ముఖం చాటేశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు అక్కడక్కడా తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రం వైపు తూర్పు, ఈశాన్య దిశ నుండి గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వర్షాలు కురిసేవీలుందని తెలిపింది. అయితే భారీ వర్షాలు మాత్రం కురిసే అవకాశాలు లేవని, అక్కడక్కడ జల్లులు పడతాయని పేర్కొంది. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రాగా, జూన్ నెలలో ఆశించిన సాయిలో వర్షాలు కురియ లేదు. జూలై చివరి వారంలో వానలు దంచికొట్టాయి. అగస్టులో పెద్దగా కురవకపోయినా, సెప్టెంబరు నెలలో అడపాదడపా వర్షపాతం రికార్డయింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో తెలంగాణలోని 18 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా, మిగిలిన జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. నైరుతి రుతుపవనాలు సోమవారంతో రాష్ట్రాన్ని వీడడంతో ఏ దైనా తుఫానులు ఏర్పడితేనే తప్ప ఇప్పట్లో వర్షాలు కురిసే చాన్స్ లేదని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## సప్లిమెంటరీ బిల్లులుగా సమర్పించిన వేతనాలను మంజూరు చేయాలి

- ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శికి గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబర్‌లో జరిగిన ప్రధానోపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల సందర్భంగా పలువురి వేతనాలు పాక్షికంగా రెగ్యులర్ బిల్లులుగానూ, మరికొంత మందివి సప్లిమెంటరీ బిల్లులుగా ట్రెజరీ కార్యాలయాల్లో సమర్పించిన వాటి బిల్లులను చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానోపాధ్యాయుల బిల్లులు సప్లిమెంటరీ బిల్లులుగా సమర్పించబడినప్పటికీ జీతాలకు సంబంధించిన బిల్స్ కాబట్టి రెగ్యులర్ బిల్లుల మాదిరిగానే పరిగణించి బిల్లులను దసరా బతుకమ్మ పండుగలను దృష్టిలో ఉంచుకొని వెంటనే క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం హైదరాబాద్‌లోని సుమారు 50 మంది గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సెప్టెంబర్ మాసవేతనాలు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. కరీంనగర్ జిల్లా ప్రధానోపాధ్యాయుల సెప్టెంబర్ మాస వేతనాలుపాక్షికంగా చెల్లించబడ్డాయన్నరు. మిగిలిన జిల్లాల్లో ఇదే విధమైన పరిస్థితి నెలకొని ఉందన్నారు. దాంతోపాటు ఆర్థిక, ఆరోగ్య అవసరాల కోసం సమర్పించబడిన మెడికల్ బిల్లులు, జీపీఎఫ్ విత్‌డ్రాయల్స్ తదితరాలను కూడా ప్రయారిటీ బేస్‌లో విడుదల చేయాలని లేఖలో కోరారు. బదలీ పొందిన ప్రధానోపాధ్యాయులకు ఓల్డ్ స్కూల్ నుంచి ఎల్‌పీసీ ఇష్యూ చేసిన సందర్భంలో కొత్త పాఠశాలలో యాక్సెప్ట్ చేయడంలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలను సైతం పరిష్కరించాలని కోరారు.

## వాహన తనిఖీల్లో 4.45 కోట్ల నగదు పట్టివేత

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతరములను నిరోధించుటకు పలు చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. అందులో భాగంగా సోమవారం జిల్లాలోని కరీంనగర్ పట్టణ డివిజన్‌లోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద ఇన్‌స్పెక్టర్ రాంచందర్ రావు వాహన తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా వైటర్ సెఫ్ ఫర్డ్ వ్యాన్ నెంబర్ టీఎస్ 09 యుడీ 5198 వాహనం నందు సరైన పూర్తి ఆధారాలు లేని రూ.2,36,48,494(రెండు కోట్ల ముప్పై ఆరు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల తొంభైనాలుగు రూపాయలు) డబ్బు పట్టుకుని, ఎన్నికల నియమావళి ప్రకారం స్వాధీన పరుచుకున్నామని, వెంటనే స్థానిక రిటర్నింగ్ అధికారి, ఆదాయ పన్నుశాఖ వారికి సమాచారామందించామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం రిటర్నింగ్ అధికారి సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా పట్టుబడ్డ నగదు మొత్తం రూ.2,84,452 అని తెలిపారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. పెద్ద మొత్తంలో నగదు పట్టుకోవడంలో కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు, ఎస్ఐ చీనా నాయక్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, కానిస్టేబుల్ రవీందర్, మల్లయ్యలను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి(ఆర్డిఓ) కె.మహేశ్వర్, ఏసీపీ టౌన్ నరేందర్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె.రాంచందర్‌రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



**అక్రమంగా తరలిస్తున్న డబ్బు స్వాధీనం**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల డబ్బును నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఉదయం ఎన్టీపీసీ బిల్డింగ్ వద్ద అనుమా నాస్పదంగా ఒక ద్విచక్రవాహనం పై ఇద్దరు వ్యక్తులు వెళ్లటం గమనించిన పోలీ సులు వారిపై నిఘా పెట్టారు. ఆ వ్యక్తుల వెనుకాల మరోకారు రావటంతో ఆకారును ఆపి తనిఖీ చేయగా పెద్ద మొత్తంలో డబ్బు బయట పడింది. కారులో ఉన్న డబ్బుకు సంబంధించి వారు సరియైన పత్రాలు చూపలేకపోవటంతో ఆడబ్బును పోలీసులు సీజ్ చేశారు. అంతేకాకుండా కారును, ద్విచక్రవాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్న పోలీసులు ఆ డబ్బును తరలిస్తున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్ పటేల్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్‌బాయ్ మోడీ, మీట్ రాకేష్ పటేల్, ఠాకూర్ ఛటర్జీలను అరెస్ట్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్న విషయం తెలిసిందే.

## వివేకా హత్యకేసు విచారణ మళ్లీ వాయిదా

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. సోమవారం నాడు ఈ కేసు విచా రణ నాంపల్లి సిబిఐ కోర్టులో జరిగింది. ఈ విచారణకు కడప ఎంపి అవినాష్ రెడ్డి హాజరు కాగా ఇదే కేసులో చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టుకు తీసుకువచ్చారు. అనంతరం ఈ కేసును విచారించిన సిబిఐ కోర్టు తదుపరి విచారణను నవంబర్ మూడవ తేదీకి వాయిదా వేసింది. విచారణ తరువాత శివశంకర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసులో నిందితుడుగా వుంది ఎస్కార్ట్ బెయిల్‌పై వున్న వై.ఎస్ భాస్కర్‌రెడ్డికి నవంబర్ ఒకటవ తేదీ వరకు బెయిల్ పొడిగింపు లభించడం తెలిసిందే.

వార్త

కీర్తి, గౌరవం పొందాలంటే తక్కువగా, చక్కగా మాట్లాడాలి.

-ట్రెంచ్

# కప్పదాట్ల కట్టడెప్పుడు?

ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగా చెరువు నిండిన గప్పలు పది వేలు చేరు గదరా సుమతీ..ఏనాడో అన్నారు సుమతీ శతక కారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఈ సంప్రదాయం ఉండేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకునే సుమతీశతకకారుడు వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది.ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఏ పార్టీకి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ కప్పదాట్లను ప్రోత్సహిస్తున్నాయి. పార్టీ సిద్ధాంతాలను అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంలో పడుతుందేమోననే అనుమానాలు కూడా ప్రజాస్వామ్యప్రియులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీల ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి ఎన్నికల సమయంలో పార్టీలపరంగా పసుపు బియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. ఒకనాడు ఉత్తర భారతదేశంలోనే ఆయారం గయారంలకు సంప్రదాయం ఉండేది. ఇప్పుడు దక్షిణాదిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఊపందుకున్నది. గతంలో లేదని కాదు. గతంలోనూ పార్టీలు మార్చారు. కానీ ఆనాడు సిద్ధాంత పరంగా విభేదాలు వచ్చినప్పుడు పార్టీలు మారేవారు. అంతేకాదు నైతిక విలువలతోపాటు ప్రజలకు ఏం చెప్పుకోవాలి? ఎలా తమను తాము సమర్థించుకోవాలి? అనే జంకు ఉండేది. అందుకే కార్యకర్తల సమావేశాన్ని విస్తృత స్థాయిలో ఏర్పాటుచేసి తాము ఎందుకు పార్టీ మార్చాల్సి వస్తుందో వివరంగా చెప్పి ఆ తర్వాతనే పార్టీ మారేవారు. ఇప్పుడు అవేమీ లేవు. పార్టీ మార్పులు ఒకటి, రెండు సందర్భాల్లో అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో లేక అధికార పీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని న్యాయంగా, ధర్మంగా నైతికంగా కప్పదాట్లు సరైనవని సమర్థించలేం. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణ విత్త మాన భంగమందు జగతి గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు నఘము పొంద దధిప' అన్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకువచ్చిందికాదు. ఆనాడు వామనుడు రూపంలో వచ్చిన విష్ణుమూర్తికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవద్దని బలిచక్రవర్తి రాక్షసగురువు శుక్రాచార్యుడు చేసినహితబోధ ఇది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ఈ సడలింపులు ఇచ్చారు.అలాంటి కష్ట ఆపద పరిస్థితుల్లో కూడా బలి ఆ నీతిని పాటించలేదు. ఆయన అందుకే నేటికీ చిరస్మరణీయుడు అయ్యాడు.పోని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అలాంటి ఆపద సమయంలో గీత దాటాడంటే కొంతవరకు అర్థంచేసుకోవచ్చు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. టిక్కెట్ రాలేదనో, పార్టీలోని తన ప్రత్యర్థికి టిక్కెట్ ఇచ్చారనో తదితర కారణాలతో గట్టు దాటుతున్నారు. పార్టీలు కూడా అలాంటి వారికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి.కొందరికైతే ఒకటికాదు రెండు స్థానాల్లో టిక్కెట్లు ఇవ్వడానికి కూడా ముందుకు వస్తున్నాయి. దాంతో రాజకీయాలు కలగాపులగంగా మారిపోయాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో, ఎప్పుడు మారుతారో అంచనాలకు అందని పరిస్థితి.నేతలు పార్టీలు మారినంత మాత్రాన ప్రజలు వారితోపాటు మారిపోతారనుకోవడం పొరపాటేమోననిపిస్తున్నది. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో చీలి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు ఆ పార్టీకి ఒక్క చెన్నారెడ్డి తప్ప పెద్ద నాయకుడు ఎవరూ లేరనే చెప్పొచ్చు.కొన్ని నియోజకవర్గాల్లో వెతికివెతికి బతిమాలి భంగపడి పార్టీ టిక్కెట్లు ఇచ్చినిలబెట్టారు.ఆనాటి ముఖ్యమంత్రి వెంగళరావు తోసహా మహామహానాయకులందరూ ఒకవైపు ఉండిపోయారు. ఎవరూ ఊహించని విధంగా ఆనాడు ఇందిరా కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. నాయకులవెంట ప్రజలులేరని ఆనాడు రుజువు అయింది. మళ్లీ తెలుగు దేశం ఆవిర్భవించినప్పుడు కూడా ఒక్క నాదెండ్ల భాస్కర్‌రావు తప్ప పేరుమోసిననాయకులెవరూ ఎన్టీఆర్‌తోలేరు.అది డ్రామా కంపెనీ అని ఎన్నికలతర్వాత మూసేస్తారని వ్యాఖ్యలు కూడా చేశారు.ఎవరి అంచనాలకు అందకుండా ఊహించని రీతిలో భారీ మెజార్టీతో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అంతెందుకు మొన్న తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీకి కూడా ఆదిలో పెద్దనాయకత్వంలేదు. కానీ ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. ఈ వాస్తవాలు గుర్తించాలి. పార్టీల ఫిరాయింపులపై అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ఒకవేళ పార్టీ మార్చాల్సిన పరిస్థితేవస్తే వారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికివెళ్లి ఎందుకు పార్టీ మార్చాల్సి వచ్చిందో వివరించి పదవికి రాజీనామాచేసి తాము చేరిన కొత్తపార్టీనుంచి పోటీచేసి సంప్రదాయాన్ని అమలు చేయాలి. ఇదేదో కొత్తదికాదు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేసి చూపించిన సంప్రదాయం ఇది.అన్ని పార్టీలు అమలుకు శ్రీకారం చుడితేకానీ ఈ కప్పదాట్లు ఆగవు.అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టం చేయాలి.అప్పుడే ప్రజాస్వామ్యానికి ఒక అర్థం ఉంటుంది.

భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు.



బ్రూస్ బర్టన్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### మహిళల స్వావలంబనకు కృషిచేయాలి

ప్రపంచవ్యాప్తంగా ఉన్నజనాభాలో 75శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు.అందులో మహిళల శాతం ఎక్కువే. రెక్కాడితేకానీ డొక్కాడని బతుకులతో ఆర్థిక స్వావలంబన కోసం మగవారితోపాటు సమానంగా పొలం పనులకు, కూలీ పనులకు వెళ్లి వారితో ధీటుగా సంపాదిస్తూ మరలా ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ బాధ్యతల్లో భర్తతోపాటు మిగితా కుటుంబ సభ్యులకు అన్ని సమకూరుస్తూ రోజుకు 18 గంటలపాటునిర్విరామంగా పనిచేస్తున్నారు.వారికి తక్షణావసరాలైన ఆహారభద్రత, జీవిత భద్రత కల్పించకపోతే ఏపథకాలు వారికి ఆర్థిక స్వావలంబనను సమకూర్చలేవు.అనేక పథకాలతో ముందుకు వస్తున్న ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత మహిళలపై దృష్టి సారించి, మట్టిలో మాణిక్యంలా చదువులేకపోయినా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించి మహిళా స్వావలంబన దిశగా పనిచేయాలి. మహిళా సాధికారతతోపాటు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### సొంత దేశంలోనే పరాయితనం

గాజాలో ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ దానిపై హమాస్ తీవ్రవాద సంస్థ సాగించిన అమానుష దాడి కన్నా వెయ్యిరెట్లు హీనంగాఉంది. వేలాది అమాయక పౌరుల్నివధిస్తూ, ఆవాసాల్ని మౌలిక సదుపాయాల్ని నేలమట్టం చేస్తూ కొనసాగుతోంది. ఇప్పుడు ఒక్క రోజులో గాజా ఉత్తర ప్రాంతం విడిచి, దక్షిణ ప్రాంతానికి పోయిప్రాణాలు దక్కించుకోవాల్సిందిగా పది లక్షల మంది ప్రజల్ని ఆదేశించింది. 350 కిలోమీటర్ల పరిధి కూడా లేని ఆ ప్రాంతంలో సగం మంది జనాభాను సగం భూభాగం నుండి కట్టుబట్టలతో ఖాళీచేయమని తాఖీదు ఇవ్వడం అత్యంత అమానవీయం.ఇది పెద్దమానవ విషాదంగా పరిణమించగలదని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది.పాలస్తీనాకు సొంత దేశంలోనే సార్వభౌమత్యం లేని పరాయితనం భావం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మేనిఫెస్టోలో అసైన్డ్ ల్యాండ్

దళితులకు ఇచ్చిన 1978లో భూములకు నేటికీ చట్టపరమైన యాజమాన్యపరమైన హక్కులేవు.వాటిసమస్యలను పరిష్కరిస్తామని బిఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో అసైన్డ్ భూముల చట్టం వారికి హక్కుల గురించి హామీఇవ్వడం దళితుల కుటుంబాలకు చాలా ప్రయోజనకరం.దళిత కుటుంబాలు అసైన్డ్‌భూములను నమ్ముకుని రాష్ట్రంలో చాలా కుటుంబాలు ఉన్నాయి. .

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆందోళనలో ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి.125దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆతర్వాతి యేడాది 107కి, తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్ల స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది. 2000 సంవత్సరంలో ఈ స్కోరు 38.4 శాతంగా ఉన్నది. 2015 నుంచి ఆకలిపై పోరాటంలో దేశంలో పురోగతి లేదని ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించింది. 2017లో పోషకాహార లోపంతో బాధపడేవారి సంఖ్య 7.5శాతం ఉండగా, 2022లో 9.2 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

తెలుగురాష్ట్రాల్లో విద్యాసంస్థలు,పాఠశాలలు,కళాశాలలకు దసరా సెలవులు రావడంతో ప్రయాణాలు మొదలయ్యాయి. పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలరవాణాశాఖ కట్టడిచేయాలి.వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి. ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి. సౌకర్యవంతమైన సదుపాయాలుకల్పించి ఆర్టీసీలాభాల్లో నడిచేలా కృషి చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఓటరు చేతిలో పార్టీల భవిష్యత్

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు.గత ఎన్నికల్లోనూ ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. పార్టీల భవిష్యత్తు ఓటరు చేతిలోఉంటుంది. ఓటరే తేల్చాలి.

-ఎం.రాజు, హైదరాబాద్

# పెరుగుతున్న పేదరికాన్ని నిర్మూలించలేరా?

**అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా యేటా ఒక రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబరు 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. ప్రపంచవ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్ర్యం ఒక సామాజిక, ఆర్థిక సమస్య.ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్ర్యం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య,వైద్యం, రుణ సదుపాయం మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్ర్య రేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు. కొందరి గుప్పిట్లోనే సంపద దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015నాటికి అది పదిశాతానికి తగ్గింది.2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్ర్య నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యా



లతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలాఉన్నా దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రికెట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది.పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్ర్య నిర్మూలన దినోత్సవం జరుపుకొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదుష్టలనూ విముక్తి కలిగించి అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇకభారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం.సాంకేతిక పరిజ్ఞానంవేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతరదేశాల్లో 50 శాతానికిపైగా మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారతదేశంలో వారిసంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకే రకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలుకనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు.విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు దాటి ఇన్నేళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు.అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●

# అభద్రతా భావంలో మహిళలు!

రావుశ్రీ

చంద్రయాన్‌తో చందమామపై అడుగు పెట్టినామని సంబరాలు జరుపుకుంటున్న వేళ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ద్వారా సంతోషంగా ఉన్నా భారత్‌లో అబలలపై అత్యాచారాలతో నైతికంగా పతనం చెందుతున్న మాట వాస్తవమే అని అందరూ గ్రహించాలి. గత దశాబ్దకాలంగా నిర్భయ,ఉన్నావ్, కథువా,దిశ, హత్రీస్ సంఘటనలు మరవకముందే నేడు మధ్యప్రదేశ్‌లో చిన్నారిపై అఘాయిత్యం చూసి అందునా తన రక్షణ కోసం అంగలార్చిన ఆ అమ్మాయి పరిస్థితి చూస్తుంటే మానవత్వమా నీవెక్కడ అనే ప్రశ్న యావత్ దేశంలో మారుమోగింది. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి.అసలు ఈ దేశానికి ఏమైంది?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, చిన్నారులపై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ముక్కుపచ్చలారని చిన్నారులపై, పండు ముదుసలిపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఏమిటి ఈ విపరీతి ప్రవర్తనలు, మానసిక రుగ్మతలు అందరూ ఆలోచన చేయాలి. ఇటువంటి అఘాయిత్యాల నివారణకు అడ్డుకట్ట వేయాలి. ఇటీవల కాలంలో మహిళలు బాలికలు చిన్నారులు ముదుసలిపై కూడా వావివరసలు, వయస్సుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు పాల్పడటానికి ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, కుటుంబ, ఆరోగ్యపరిస్థితులే కారణంగా కనపడుతున్నాయి. ఇటువంటి బాధితుల్లో ఎక్కువగా సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు, మైనారిటీలు గిరిజనులు ఉండుట గమనార్హం. ముఖ్యంగా పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవవుతోంది. దీంతో సెల్,స్నేహితులతో సామాజిక మాధ్యమాల్లో విహరిస్తూ, అశ్లీల చిత్రాలు చూడటం, హింసా ప్రవృత్తికి లోనవడం వలన మైనర్ బాలుడు నుంచి వృద్ధుడు వరకూ ఇటీవల జరిగిన అఘాయిత్యాల్లో నిందితులుగా నమోదు అవుతున్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు



తున్న సంతోషం కంటే ఇటువంటి అమానుష ఘటనల ద్వారా నైతికంగా అధోగతికి దిగజారుతున్న విషయం అత్యంత బాధ కలిగిస్తున్న విషయం. గాంధీజీ కలలు కన్న ఆడది అర్ధరాత్రి, ఒంటరిగా నిర్భయంగా నడవాలి అని ఆశించిన మాట ఎలా వున్నా, ప్రస్తుతం దేశంలో పగలే నడవలేని స్థితిలో ఉండుట గమనార్హం. ముఖ్యంగా ఇటీవల కరోనా కాలంలో దేశవ్యాప్తంగా మహిళలు బాలికలపై జరిగినఅఘాయిత్యాలు అంతులేనివి. ఒక్క 2020లోనే దేశంలో రోజుకి సగటున 77 రేప్‌లు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.కొన్నిలక్షల కేసులు నమోదు చేశారు. దేశ రాజధాని ఢిల్లీయే 'రేప్ క్యాపిటల్'గా మారుతూ ఆందోళన కలిగిస్తోంది. నిర్భయ, పోక్సో వంటి చట్టాలు దిశ పోలీసుస్టేషన్, షీటీం మహిళా పోలీసులు, దిశయాప్ వంటివి ఎన్నో ఉన్నా మహిళలకు రక్షణ భద్రత కల్పించలేకపోవడం బాధాకరం. దగ్గర బంధువులు, స్నేహితులు కొన్ని సందర్భాల్లో కన్నతండ్రే ఘాతుకాలకు దిగజారడం మన సమాజం ఎంతకు దిగజారుతున్నదో అందరూ గ్రహించాలి.ముఖ్యంగా పిల్లలపెంపకంలో తల్లిదండ్రులు టీచర్లపాత్రకీలకం అనిగ్రహించాలి.నైతిక, మానవీయ విలువలు నేర్పాలి. తల్లిదండ్రులు తమపిల్లలతో కలిసి రోజూ కొంత సమయం గడపాలి.పిల్లల స్నేహాలు అలవాట్లపై దృష్టి పెట్టాలి. సెల్‌ఫోన్ల వాడకం,వారుచూసే సామాజిక మాధ్యమాలు,ప్రోగ్రాంలు, యాప్‌లపై దృష్టిపెట్టాలి. అన్ని వయస్సుల వారు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగాఉండాలి. ఈస్వయ నియంత్రణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలి. సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా మహిళలు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.ప్రభుత్వాలు,పోలీసులు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అవగాహన కల్పించాలి. ముఖ్యంగా నగరాల్లో పట్టణాల్లో రాత్రిపూట గస్తీపెంచాలి. పబ్స్,పబ్లిక్ ప్లేస్‌లో నిఘావ్యవస్థను బలోపేతంచేయాలి.ఈవిధంగా ప్రజలు, తల్లిదండ్రులు,ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు, మీడియాకలిసి మహిళలు, బాలికలు భద్రతకై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రకాల వివక్షతలను పారద్రోలాలి. అలాగే మహిళలు బాలికలు కూడా మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని రక్షణవిద్యలు నేర్చుకోవాలి. మోసాలకు, ఆకర్షణలకు దూరంగా ఉండాలి. వ్యామోహాల్లో, మాయమాటల్లో పడరాదు. అప్పుడు మాత్రమే దేశంలో మహిళలకు భద్రత చేకూరుతుంది. ●

# తగ్గుతున్న నోటా ఓటు ప్రభావం



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య భారతదేశ పాలకులను ఎన్నుకునే విధానంలో ప్రజలందరికీ సమాన ఓటు హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారు. అలా దేశ ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాపాలన అందించుటకు పాలకులను ఎన్నుకుంటారు. ఈ విధానంలో దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామ్య పాలనలో మొన్న 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ నేడు ఎన్నికల్లో ధన ప్రభావంపై ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అనేక ధర్మసందేహాలు వెలువడుతున్నాయి. అలాంటి వాటిలో ఎన్నికల విధానంలో ఓటు హక్కుగా నోటాను ప్రవేశపెట్టి సుమారు దశాబ్ద కాలం తర్వాత దాని ప్రభావం తగ్గుతున్నతీరుపై ప్రజాస్వామ్యంలోని పార్టీల చిత్తశుద్ధి, ఎన్నికల విధానంలో లోపాలను, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకుని ముందడుగు వేయాల్సి ఉంది. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. నోటా లేదా 'పైన ఏదీ లేదు' అనేది పోటీ చేసే అభ్యర్థులందరికీ తిరస్కరణ ఓటును అధికారికంగా నమోదు చేయడానికి ఓటరును అనుమతించే ఎంపిక. ఓటరు నోటాను ఎంచుకుంటే ఆ ఓటరు ఏ పార్టీకి ఓటు వేయలేదని సూచిస్తుంది. 27 సెప్టెంబరు 2013న ఎన్నికలలో 'పైన ఏదీ లేదు' ఓటును నమోదు చేసుకునే హక్కును వర్తింపచేయాలని భారత సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో బటన్‌ను పొందుపరచాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. మనతోపాటుగా నోటాను కొలంబియా, ఉక్రెయిన్, బ్రెజిల్, బంగ్లా దేశ్, ఫిన్లాండ్, స్పెయిన్, ఫ్రాన్స్ తదితర దేశాలు అనుమతిస్తు న్నాయి. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. ఈ గుర్తు అన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో చివరి ప్యానెల్‌లో కనిపిస్తుంది. 'నోటా' ఎంపిక ప్రధాన లక్ష్యం ఏమిటంటే అభ్యర్థులెవరికీ ఓటు వేయకూడదనుకునే ఓటర్లు తమ నిర్ణయం గోప్యతను ఉల్లంఘించకుండా తిరస్కరించే హక్కును వినియోగించుకునేలా చేయడం. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటు వేయడానికి అర్హులు కాదని భావించినట్లయితే, ఓటరు తప్పనిసరిగా తిరస్కరణ ఓటును నమోదు చేయడానికి అర్హత కలిగి ఉండాలి. గతంలో ఇవిఎమ్‌లను ప్రవేశపెట్టడానికి ముందు, బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరిగినప్పుడు, ఓటర్లు ఏ అభ్యర్థి ఎదురుగా బ్యాలెట్ గుర్తును వేయనప్పుడు అభ్యర్థులందరినీ తిరస్కరించినట్టుగా భావించి ఆ ఓటును నోటాగా లెక్కించారు. అయితే ఇది బ్యాలెట్ గోప్యతను దెబ్బతీసింది.



ఎన్నికల నియమావళి ప్రకారం 1961 నియమం 49-ఒ ప్రకారం 'ఓటు వేయకూడదని నిర్ణయించుకున్న ఎలక్టర్. ఫారమ్ 17ఎలో ఓటర్ల నమోదులో తన ఎలక్టోరల్ రోల్ నంబర్ నమోదు చేసి ప్రతికూల ఓటు వేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారి ఫారం 17ఎలో పేర్కొన్న ఓటరు సంతకం లేదా బొటన వేలుముద్రను పొందాలి. ఈవిఎంలను ప్రవేశపెట్టిన తర్వాత ఇక పై ఫారమ్ 49-ఒ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. ఈ ఆప్షన్ వచ్చాక కూడా వివిధ రాజకీయ పార్టీలవారు మచ్చలేని అభ్యర్థులను బరిలో నిలిపే విషయంలో ఎటువంటి కట్టుదిట్టమైన నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదు. గెలుపు గుర్రాల పేరుతో అన్ని విధాల బలవంతులకే అన్ని పార్టీలు కూడా టికెట్లు ఇస్తున్న తీరును చూస్తున్నాం. అలాగే ఓటర్లు అభ్యర్థులను తిరస్కరించే నోటాకు ఎక్కువ ఓట్లు వేసిన పక్షంలో ఆ ప్రాతినిధ్య నియోజకవర్గంలో ఆ తర్వాత స్థానంలో ఓట్లు పొందిన అభ్యర్థిని గెలిచినట్లేనని తెలుస్తోంది. ఇలా నోటా ఓట్లను పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఓటర్లలో నోటాకు ఓటు వేయాలనే ఆసక్తి తగ్గిపోతోంది. నోటా ఓటు ప్రవేశపెట్టిన తర్వాత సుమారు దశాబ్దకాలంలో అనేక ధర్మసందేహాలు, అనుమానాలు, పరిష్కారం లేని సమస్యలు ఉద్భవించడంతో క్రమక్రమేణా నోటా ఓటు ప్రాధాన్యత తగ్గిపోవడం దాని ప్రభావం ఓటర్లపై చూపకపోవడం కనిపిస్తుంది. ఎన్నికల సంఘం ఓటు ప్రాధాన్యతను ప్రచారం చేస్తున్న మాదిరిగానే నోటాఓటు గురించిన ప్రచారం చైతన్యం ముమ్మరంగా చేయాల్సి ఉంది. మరోవైపు దీనికి ప్రత్యామ్నాయంగా తప్పనిసరి ఓటింగ్‌ను ప్రవేశపెట్టడం ప్రతికూల ఓటును వేయించడం లాంటి వాటితో పోలింగ్ శాతం పెరుగుతుంది. ఇది వ్యక్తి స్వేచ్ఛకు విరుద్ధమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి తోడ్పడుతుంది. ఎమ్మెల్సీ ఓటు మాదిరిగా ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఆధారంగా ఓటుకు విలువ కల్పిస్తే బాగుంటుందేమో! నోటా ఓటుకు ప్రాధాన్యత ఏర్పడడం గాని, ప్రాధాన్యత ఓటు ఏర్పరచడం గాని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందేమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం, న్యాయశాఖ ఈ నోటా ఓటు ప్రభావం క్రమక్రమంగా తగ్గుతున్న తీరుపై చర్చించి ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చి న్యాయపరమైన చిక్కులేకుండా నోటాకు స్వయంప్రతిపత్తిని, ఓటు వినియోగ హక్కును పరిరక్షిస్తూ పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిగ్గింగ్, దొంగ ఓట్లను కట్టుదిట్టమైన నిఘాతో నివారిస్తూ,ఓటర్లలో ఛాలెంజ్, టెండర్ ఓట్ల ప్రాధాన్యత, అవగాహన, చైతన్యం కలిగించాలి.మరోవైపు స్థానిక సంస్థలలో ఏకగ్రీవాల పేరుతో సామ,దాన, బేధ, దండోపాయాలను ఉపయోగించి ఓటు హక్కుకు విఘాతం కలిగిస్తున్న తీరు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఓటును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రపంచంలోనేఅతిగొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు పొందుతున్న భారతదేశ ప్రతిష్టను ఇనుమడింప చేయడంతోపాటు,ఈ మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతున్న అనేక సందేహాల పరిష్కార దిశగా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం న్యాయశాఖ రంగంలోకి దిగిపరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మార్చురీలుగా ఐస్‌క్రీం ట్రక్కులు!





## గాజాలో దయనీయ పరిస్థితులు

**గాజా, అక్టోబరు 16:** హమాస్ ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరుపుతున్న వరుస వైమానిక దాడులతో గాజాలో అత్యంత విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతుండగా వారి మృతదేహాలను భద్రపరిచేందుకు చోటు సరిపోవడం లేదు.దీంతో ఐస్‌క్రీమ్ ట్రక్కులనే మార్చురీలుగా వినియోగిస్తున్నారు. గత 10రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటివరకు 2,600 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను భద్రపరిచేందుకు స్థానిక ఆస్పత్రుల్లోని మార్చురీలు నిండుకున్నాయి. అటు శ్మశాన వాటికల్లోనూ స్థలం సరిపోకపోవడంతో ఇలా ఐస్‌క్రీమ్ ట్రక్కులను వినియోగిస్తున్నామని డెయిర్ అల్ బలాహ్ ప్రాంతంలోని షుహదా అల్ అక్సా ఆస్పత్రి వైద్యులు డా. యస్సేర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. బయటివైపు పిల్లలు చాలా ఆనందంగా ఐస్‌క్రీమ్‌ను ఎంజాయ్ చేస్తున్న చిత్రాలున్న ఈ ట్రక్కుల్లో లోపలివైపు మాటల్లో వర్ణించలేని విషాదం దాగుంది. పదుల సంఖ్యలో మృతదేహాలను ఇందులో ఉంచాల్సి వచ్చింది. ఈ ట్రక్కులు కూడా నిండితుండటంతో కొన్ని మృతదేహాలను టెంట్ల కింద ఉంచాం' అంటూ ఆయన ఉద్వేగానికిలోనయ్యారు. గాజాలోని ఇతర ప్రాంతాల్లోనూ పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 7,600 మందికిపైగా గాయపడ్డారు. వారికి చికిత్స చేయించేందుకు అవసరమైనన్నీ మందులు కూడా అందుబాటులో లేవు. ఆస్పత్రి పడకలు నిండుకోవడంతో చాలామంది కారిడార్లు, ఆవరణలోని చెట్ల కింద ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.మరోవైపు ఈ దాడుల్లో మరణించిన వారి సామూహిక ఖననాల కోసం అత్యవసర శ్మశనాలను సిద్ధం చేస్తున్నట్లు గాజా అధికారులు వెల్లడించారు.

## టెల్‌అవీవ్‌లో 'ఆపరేషన్ అజయ్' విమానానికి సాంకేతిక లోపం

**టెల్‌అవీవ్:** ఆపరేషన్ అజయ్ కింద న్యూఢిల్లీ నుంచి టెల్‌అవీవ్ వెళ్లిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు ఈ విమానాన్ని జోర్డాన్‌కు తరలించారు. హమాస్‌తో యుద్ధం కారణంగా ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ అజయ్' పేరుతో విమానాలను నడుపుతోంది. స్పైస్‌జెట్‌కు చెందిన ఎ-340 విమానం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటోంది.

స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం కారణంగా జోర్డాన్‌కు విమానం తరలించడంపై విమానాయాన సంస్థ తక్షణం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే ఎ-340 విమానం టెల్‌అవీవ్ వెళ్లినట్లు మాత్రం తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరుతో కేంద్రం ఇంత వరకూ నాలుగు విమానాల్లో ఇజ్రాయెల్ నుంచి భారతీయులను న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. 274 మంది ప్రయాణికులతో ప్రత్యేక విమానం ఆదివారం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. కల్లోలిత ప్రాంతాల్లో చిక్కుకున్న సుమారు 18000 మందిభారతీయుల్లో స్వదేశానికి రావాలని కోరుకుంటున్నవారిని వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఈనెల12న ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది.

## 'మా చేతులు ట్రిగ్గర్‌పైనే': ఇజ్రాయెల్‌కు ఇరాన్ మరో హెచ్చరిక

**బీరుట్, అక్టోబరు 16:** హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న భీకర దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. పాలస్తీనియన్లపై దురాక్రమణను తక్షణమే ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌పై కఠిన చర్యలు చేపట్టేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమిరబ్దొల్లాహియాన్ చెప్పినట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. "గాజాలో ఇజ్రాయెల్ దురాక్రమణ ఆపకపోతే, ఈ ప్రాంతంలోని అన్ని దేశాల చేతులు ట్రిగ్గర్‌పైనే ఉన్నాయి' అని హోస్సేన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హమాస్ దాడుల నాటి నుంచి ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటిస్తున్న అమెరికాకు కూడా ఇరాన్ దుయ్యబట్టింది. "ఇలాంటి పరిస్థితులు నియంత్రిస్తామని, ఘర్షణలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూస్తామని ఎవరూ హామీ ఇవ్వలేరు. యుద్ధాన్ని ఆపాలని, సంక్షోభాన్ని అరికట్టాలనే ఆసక్తి ఉన్నవారు, గాజాలో పౌరులపై జరుగుతున్న అనాగరిక దాడులను అడ్డుకోవాలి' అని అమెరికాను ఉద్దేశిస్తూ హోస్సేన్ పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ హస్తం ఉండొచ్చని తొలుత అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. అయితే ఆ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ మాట్లాడుతూ, ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ నేరుగా జోక్యం చేసుకునే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే హోస్సేన్ తాజాగా అగ్రరాజ్యాన్ని లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గతవారం కూడా ఇరాన్ ఇటువంటి హెచ్చరి కలే చేసిన విషయం విదితమే. ఈ యుద్ధంలో హిజ్బుల్లా చేరితే, ఇది మధ్య ప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చని, తద్వారా ఇజ్రాయెల్ భారీఉపద్రవాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థకు ఇరాన్ అండదండలున్న విషయం విదితమే.

## నిఠారీ వరుస హత్యల కేసు..

## మరణశిక్ష పడిన ఆ ఇద్దరూ నిర్దోషులే!



**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 16:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషులుగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీ, మానిందర్ సింగ్ పంధేర్‌ను నిర్దోషులుగా పరిగణిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. నోయిడాలోని నిఠారీ గ్రామంలో 2005నుంచి 2006 మధ్య ఈ వరుస హత్యలు చోటు చేసుకున్నాయి. 2006 డిసెంబరులో స్థానిక వ్యాపారవేత్త మానిందర్ సింగ్ పంధేర్ ఇంటి సమీపంలోని ఓ మురికి కాలువలో కొన్ని మానవ అవశేషాలు కనిపించాయి. ఆ శరీరభాగాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా ఈ వరు స హత్యలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో పంధేర్ ఇంటి వెనుక పెరట్లో అనేక మంది చిన్నారులు, యువతుల అస్థిపంజరాలు బయటపడ్డాయి. ఇవన్నీ ఆ ప్రాంతంలో యేడాదిగా కనిపించకుండా పోయిన పేద చిన్నారులు, యువతుల వేనని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టగా, ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పంధేర్ ఇంట్లో పనిచేసే సురేందర్ కోలీ చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్ల ఆశ చూపి ఇంటికి ఆహ్వానించేవాడని దర్యాప్తులో తేలింది. అనంతరం వారిని హత్య చేసి, మృత దేహాలపై లైంగిక దాడి చేశారని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఆ తర్వాత శరీర భాగాలను ఇంటి వెనక భాగంలో విసిరేశారని సిబిఐ ఆరోపించింది. వీరు నరమాంసభక్షకులనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో పంధేర్, సురేందర్ కోలీపై మొత్తం 19 కేసులు నమోదు చేశారు. సరైన సాక్ష్యాధారాలు లేని కార ణంగా వీటిలో మూడింటటిని మూసివేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, 12 కేసుల్లో సురేందర్ కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంధేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా జయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలడంతో అతడికి ఉరిశిక్ష విధించింది. అయితే ఈ మరణశిక్షను సవాల్ చేస్తూ వీరిద్దరూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సోమవారం తీరునప వెలువరించింది. వీరిద్దరికీ వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్షులు, సరైన ఆధారాలు లేని కారణంగా ఈ కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటించింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. కాగా ఈ నిఠారీ హత్యలకు సంబంధించి మరో కేసులో సురేందర్ కోలీ మరణశిక్షను గతంలో అలహాబాద్ హైకోర్టుసమర్థించింది. ఇంకో కేసులో అతడి ఉరిశిక్షను జీవిత ఖైదుకు తగ్గించారు.

## ఫోన్‌కాల్ రికార్డింగ్ గోప్యత హక్కు ఉల్లంఘన: చత్తీస్‌గఢ్ హైకోర్టు

### విడాకుల కేసులో ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

**బిలాస్‌పూర్, అక్టోబరు 16:** అవతలి వ్యక్తికి తెలియకుండా ఫోన్‌కాల్‌ను రికార్డు చేయడాన్ని రాజ్యాంగంలోని అధికరణం 21 కింద గోప్యత హక్కు ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని చత్తీస్‌గఢ్ హైకోర్టు స్పష్టం చేసింది. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న నిర్వహణ ఖర్చుల కేసుకు సంబంధించిన తన భర్త (44) పిటిషన్‌ను అనుమతిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ (38) హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా భార్య అనుమతి లేకుండా భర్త ఆమె ఫోను సంభాషణలను రికార్డు చేసిన విషయం ఉన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. చత్తీస్‌గఢ్‌లోని మహసముంద్ జిల్లాకు చెందిన ఈ కేసులో తన భర్త నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాల్సిందిగా సదరు మహిళ తొలుత ఫ్యామిలీ కోర్టుకు వెళ్లారు. ఫోనులో తాను రికార్డు చేసిన ఆమె సంభాషణల ఆధారంగా తన భార్యను మరోసారి విచారించాలని భర్త ఫ్యామిలీ కోర్టులో పిటిషను వేశారు. ఆమెకు ఇతరులతోనూ సంబంధాలు ఉన్నాయన్న విషయం ఫోను రికార్డింగ్ ద్వారా రుజువైతే, విడాకుల తర్వాత తాను మెయింటెనెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నది అతడి ఉద్దేశం. భర్త వినతిని స్వీకరించిన కుటుంబ న్యాయస్థానం తీరును భార్య హైకోర్టులో సవాల్ చేశారు. మహిళ గోప్యత హక్కుకు భంగకరమైన ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త పిటిషన్‌కు అనుమతించడం ద్వారా ఫ్యామిలీ కోర్టు చట్టపరమైన తప్పిదం చేసిందని హైకోర్టులో బాధితురాలి న్యాయవాది వైభవ్ ఎ. గోవర్ధన్ వాదించారు. తన వాదనకు మద్దతుగా గతంలో సుప్రీంకోర్టు, మధ్యప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన కొన్ని తీర్పులను ఆయన ఉదహరించారు. వాదనల తర్వాత కుటుంబ కోర్టు ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు చత్తీస్‌గఢ్ హైకోర్టు జడ్జి జస్టిస్ రాకేశ్ మోహన్ పాండే ప్రకటించారు. ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త దరఖాస్తును కుటుంబ న్యాయస్థానం అనుమతించడం చట్టపరమైన తప్పిదమే అని పేర్కొన్నారు.

## బందీలను తక్షణమే విడిచిపెట్టండి: హమాస్‌ను కోరిన ఐరాస చీఫ్



**జెరూసలెం, అక్టోబరు 16:** హమాస్ ఆధీనంలోని బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాలని ఐక్యరాజ్య సమితి (ఐరాస) చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజా వాసుల కోసం సాయాన్ని తరలించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుటెరస్ ఒక ప్రకటన విడుదల చేశారు." ఈ నాయకీయ పరిణామాల మధ్య నేను రెండు మానవీయత విజ్ఞప్తులు చేయాలనుకుంటున్నా. హమాస్ బేషరతుగా బందీలను విడుదల చేయాలి. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజాలోని ప్రజలు, కార్మికుల కోసం ఎటువంటి ఆవరోధాలు లేకుండా మానవతా సాయం చేరేట్లు చూడాలి. ఈ రెండు చాలా ముఖ్యమైనవి. వీటిని బేరసారాల్లో ఆయుధాలుగా వాడకుండా ఉండడం సరైన పని' అని గుటెరస్ పేర్కొన్నారు. గాజాలో నీరు, విద్యుత్తు, నిత్యావసరాల నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహారం, నీరు, ఆహారేతర వస్తువులు, ఔషధాల నిల్వలు ఈజిప్ట్, జోర్డాన్, వెస్ట్‌బ్యాంక్, ఇజ్రాయెల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని కొన్ని గంటల్లోనే గాజాలోకి తరలించవచ్చని పేర్కొన్నారు. వీటిని గాజాలో నిస్వార్థంగా పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి సిబ్బందికి, ఎన్‌జివొలకు అందిస్తే, వారు గాజా మొత్తానికి అందుబాటులోకి తీసుకువస్తారన్నారు. ఇందుకోసం సరఫరాలకు ఆటంకం లేకుండా చూడడం కీలకమని గుటెరస్ తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ టెడ్రోస్ అథనామ్ మాట్లాడుతూ," హమాస్ దాడులు అతి క్రూరమైనవి. ప్రతి ఒక్కరూ ఈ దాడుల్ని ఖండించాల్సిందే. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ వెంటనే విడిచిపెట్టాలి' అని కోరారు. అలాగే ఇజ్రాయెల్ దాడుల వల్లఅమాయక పాలస్తీనా ప్రజలు, చిన్నారులు మూల్యం చెల్లించుకోవల్సి వస్తోందని, లక్షల మంది ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పాలస్తీనా వాసులకు వారెందుకు ఆశ్రయం ఇవ్వడంలేదు : నిక్కిహేలీ



**వాషింగ్టన్, అక్టోబరు16:** అరబ్ దేశాల తీరును అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత హేలీ తప్పు పట్టారు. ఆ దేశాలు పాలస్తీనా శరణార్థులకు ఎందుకు ఆశ్రమయం ఇవ్వడం లేదని నిలదీశారు. ఆమెరికాలోని రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న నిక్కీ హేలీ గాజా శరణార్థుల విషయంలో అరబ్ దేవాల వైఖరిని తప్పు పట్టారు. గాజలో సంక్షోభంలో చిక్కుకొన్న పౌరులకు ఆశ్రయం ఇచ్చేందుకు అరబ్ దేశాలు ద్వారాలు ఎందుకు తెరవడం లేదని నిలదీశారు. మరోవైపు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇరాన్‌తో న్యూక్లియర్ డీల్ విషంలో తప్పు పట్టారు. ఇరాన్ శక్తి పుంజుకొని హమాస్, హెజ్బుల్లా గ్రూపులను బలోపేతం చేసిందన్నారు. ఆమె సీఎస్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు." అమాయక పాలస్తీనా వాసులు ఇటువంటి పరిస్థితులను కోరుకోరు. మనం వారి విషంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరోవైపు అరబ్ దేశాలు ఎక్కడున్నాయి. కతర్, లెబనాన్, జోర్డాన్, ఈజిప్ట్ ఎక్కడ? మనదేశం (ఆమెరికా) నుంచి ఈజిప్ట్‌కు ఏటా బిలియన్‌డాలర్లు ఇస్తామని మీకు తెలుసా? ఇప్పుడు వారు పాలస్తీనా వాసుల కోసం ఎందుకు గేట్లు తెరవడం లేదు అని నిక్కీ హేలీ ప్రశ్నించారు. నేరుగా చెప్పాలంటే శరణార్థుల చాటున హమాస్ బలగాలు వారి దేశాల్లో ప్రవేశిస్తాయనే భయంతోనే ఆశ్రయం ఇవ్వడం లేదని నిందించారు. అలాంటి దేశాలు ఇజ్రాయెల్‌ను మాత్రం నిందిస్తాయని అన్నారు. వాస్తవానికి ఈ దేశాలకు హమాస్‌ను ఆపే శక్తి ఉందని హేలీ అభిప్రాయపడ్డారు. అమాయక ప్రజలను వదిలేయాలని వారు ఆ సంస్థకు చెప్పొచ్చారు. మరోవైపు జోబైడెన్ ఇరాన్‌తో డీల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నిక్కీ హేలీ తప్పు పట్టారు. గతంలో ఒబమా కూడా ఇదే చేశారన్నారు. అదే సమయంలో ఇరాన్ మాత్రం హమాస్‌కు సాయం చేస్తోందని పేర్కొన్నారు. గాజా శరణార్థుల కోసం రఫా వద్ద ఈజిప్ట్ సరిహద్దులు తెరవకపోవడం ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఇటీవల స్పందించారు. గాజాపట్టాలోని ప్రజలకు సాయం అందించేందుకు కృషి చేస్తాం. వారికి అవసరమైన వైద్య, మానవతాసాయం అందించేందుకు పనిచేస్తాం. కానీ వారికి సాయం చేయడంలో ఈజిప్ట్ సామర్థ్యానికి పరిమితి ఉంది. కానీ, అదేసమయంలో మనం భారీ మూల్యంచెల్లించకుండా శాంతి,భద్రతను సాధించేందకు యత్నించాలి పేర్కొన్నారు.ప్రస్తుతం ఈజిప్ట్‌లో సూడాన్, సిరియా యెమెన్, లిబియా నుంచి వచ్చిన 90లక్షల మంది శరణార్థులు ఉన్నారు

## అఫ్గానిస్థాన్‌లో మళ్లీ భూకంపం



**కాబూల్, అక్టోబరు16:** అఫ్గానిస్తాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఈ నెల 7వ తేదీన శక్తివంతమైన భూకంపం చోటుచేసుకున్న హెరాట్ ప్రావిన్స్‌లోనే ఆదివారం మళ్లీ భూమి కంపంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం హెరాట్ ప్రావిన్స్ రాజధాని హెరాట్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో భూమికి 8 కిలోమీటలర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు.తాజా భూకంప తాకిడికి నలుగురు చనిపోగా మరో 150మందికి పైగా గాయపడినట్లు స్వచ్ఛంద సంస్థలు తెలిపాయి. బలోచ్ ప్రాంతానికి రబట్ సాంగి జిల్లాలోని కొన్ని గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవాల్సి ఉండగా, మృతల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7న భూకంపం సంభవించిన హెరాట్ ప్రావిన్స్‌లో గ్రామాలకు గ్రామాలే తుడిచి పెట్టుకుపోయాయి. మొత్తం 2 వేలమందికి పైగా చనిపోగా మృతుల్లో 90శాతం వరకు మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

# హమాస్ అగ్రనేత యాహ్యా సిన్‌వార్‌పైనే ఇజ్రాయెల్ గురి

## అతడిని మట్టుబెట్టేందుకు నలువైపుల నుంచి యత్నం

**జెరూసలం, అక్టోబరు16:** హమాస్ హెడ్‌పై ఇజ్రాయెల్ గురిపెట్టింది. అతడే తమకు ప్రత్యక్ష శత్రువని ప్రకటించారు. మా లక్ష్యాల జాబితాలో అతడు బృందం మొత్తం ఉందని ఐడీఎఫ్ ప్రతినిధి ప్రకటించారు. ఇంతకీ ఎవరా వ్యక్తి? గాజాలో హమాస్ అగ్రనేతపై ఐడీఎఫ్(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) గురి పెట్టింది. ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ దాడుల్లో అతడు కీలక పాత్ర పోషించినట్లు అనుమానిస్తున్నారు. అతడు తమ దేశానికే కాదు..ప్రపంచ మొత్తానికి శత్రువు అంటూ ఐడీఎఫ్ ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేసింది. అతడే యాహ్యా సిన్‌వార్..! అతడు, అతడి అనుచరులు తమ లక్ష్యాల్లో ఉన్నారని ఇజ్రాయెల్ రక్షణ దళాల ప్రతినిధి వెల్లడించారు. యాహ్యా అసలు పేరు యహ్యా ఇబ్రహీం హాస్సన్ సిన్‌వార్. అతడు 1962లో గాజాలోని ఖాన్ యూనిస్‌లోని శరణార్థి శిబిరంలో పుట్టారు. అతడి పూర్వీకులు 1948 వరకు నేటి దక్షిణ ఇజ్రాయెల్‌లోని అష్కెలోన్‌లో ఉండేవారు. అప్పట్లో ఈ ప్రదేశం ఈజిప్ట్ ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత సిన్‌వార్ కుటుంబం గాజాకు తరలి వెళ్లింది. అతడు గాజా విశ్వవిద్యాలయం నుంచి అరబిక్ స్టడీస్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. సిన్‌వార్ రెండు దశాబ్దాల పాటు జైల్లో గడిపాడు. 1982లో విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న నేరంపై తొలిసారి అరెస్టయ్యాడు.1985లో జైలు నుంచి విడుదలై. మరొకరితో కలిసి మజ్ద్ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. అప్పుడే కొత్తగా ఏర్పడ్డ హమాస్‌లో ఇది కీలక విభాగంగా మారింది. పాలస్తీనా ఉద్యమంలో ఉంటూ ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెట్టుకొన్న వారిని హత్య చేసినట్లు మజ్ద్ విభాగం అభియోగాలు ఎదుర్కొంది. ఈ క్రమంలోనే సిన్‌వార్ 1988లో అరెస్ట్ కాగా.. 1989లో ఇతడికి జీవిత ఖైదు విధించారు. ఆ తర్వాత పలుమార్లు జైలు నుంచి తప్పించుకోవడానికి యత్నించి దొరికిపోయాడు. 2008లో ఇతడి మెదడులో కణితి రావడంతో శస్త్రచికిత్స చేశారు. 2011లో ఇతడి జీవితంలో కీలక పరిణామం చోటు చేసుకొంది. 2006లో హమాస్ అపహరించిన గిలియద్ షలిట్ అనే సైనికుడి కోసం 2011లో ఇజ్రాయెల్ మొత్తం 1026 మందిని విడుదల చేసింది. విడుదలైన తర్వాత అతడు హమాస్‌లో వేగంగా అగ్రస్థానానికి చేరుకొన్నాడు. ముఖ్యంగా మిలిటరీ వింగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 2015లో సిన్‌వార్‌ను అమెరికా విదేశాంగశాఖ ఉగ్రవాదిగా ప్రటించింది. హమాస్‌లోని అల్‌కస్సామ్ బ్రిగేడ్ల ఏర్పాటుకు ముందున్న సంస్థను ఇతడే ఏర్పాటు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ప్రస్తుతం హమాష్ అధిపతిగా ఎన్నికయ్యాడు.హమాస్‌లో సంస్థ పొలిటక్ బ్యూరోకు ఇస్మాయిల్ హనియా అధ్యక్షుడు. అతడు స్వచ్ఛందంగా ప్రసావసంలో ఉంటున్నాడు. దీంతో గాజాపట్టీలో అప్రకటిత పాలకుడు సిన్‌ఆవరే. అతడు ఇజ్రాయెల్ రాజీని అంగీకరించడని..దాడులకే మొగ్గు చూపుతాడని పేరుంది. హమాస్‌లోని అన్ని ర్యాంకు సంస్థకు పూర్తి విదేయతతో ఉండాలని బలంగా కోరుకుంటాడు. ఈ క్రమంలో కిందిస్థాయి ఆపరేటీవ్‌లపై నిఘా పెడుతుంటాడు. ఇందులో భాగంగానే అతడు హమాస్ కమాండర్ మమమ్మద్ ఇషిత్విని హత్య చేయించాడు. అతడు నైతికంగా నేరానికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఇషిత్వి స్వలింగ సంపర్కం నెరిపై అలవాటు కారణంగా అతడిని చంపించినట్లు తెలుస్తోంది. ఈ బలహీనతతో అతడిని ఎవరైనా తమ స్వప్రయోజనాలకు వాడుకొంటారనే భయంతోనే ఈ హత్య చేయించాడు.ఇజ్రాయెల్‌పై దాడుల్లో సిన్‌వార్ కీలకపానరత పోషించనట్లు ఐడీఎఫ్ ఆరోపిస్తోంది. శనివారం ఐడీఎఫ్ ప్రతినిది లెఫ్టినెంట్ కర్నల్ రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ " సిన్‌వార్ రాక్షసుడు. ఈదాడుల మాస్టర్ మైండ్ అతడ్నే అని వెల్లడించారు సిన్‌వార్‌ను ఇజ్రాయిల్‌ను ఏమాత్రం సహించదని చెప్పారు. సిన్‌వార్‌తో సహా అతడి బృందం మొత్తం మా లక్ష్యాల జాబితాలో ఉందన్నారు.



## 26 యేళ్లకే విషాదం: బ్యూటీ క్వీన్ , మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కన్నుమూత




**ఉరుగ్వే, అక్టోబరు16:** మాజీ మిస్ వరల్డ్ కంటెస్టెంట్, అడ్వర్టైజింగ్ మోడల్ షెరికా డి ఆర్మాస్(26) కన్నుమూశారు. గత కొంతకాలంగా గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న అక్టోబర్ 13న తుది శ్వాస విడిచారని సోదరుడు మేక్ డి ఆర్మాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. షెరికా అకాల మరణం సొంత దేశం ఉరుగ్వేతోపాటు, ప్రపంచవ్యాప్తంగా ద్రిగ్భాంతి వ్యక్తమైంది. 2015లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో ఉరేగ్వేకు ప్రాతినిధ్యం వహించారు. షెరికా, కీమోథె రఫీ,రేడియోథెరఫీ చికిత్సలతో దాదాపు రెండేళ్లపాటు ఈ మహమ్మారిపై పోరా టం చేశారు. అర్మాస్ మరణంపై స్నేహితులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఒక స్నేహితురాలిగా మీ అప్యాయత, మీ ఆనందం ఎప్పటికీ మర్చిపోలేనివంటూ మిస్ ఉరుగ్వే 2021లోలాడి లాస్ శాంటోస్ అర్మాస్‌కు నివాళులు అర్పిం చారు.2015 చైనాలో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో మిస్ వరల్డ్ పోటీలో షెరికా డి ఆర్మాస్ 30లో టాప్ స్థానం దక్కించుకోలేకపోయినప్పటికి, ఆరుగురు 18 ఏళ్ల పోటీదారుల్లో ఒకరిగా నిలిచింది. బ్యూటీ మోడల్ అయినా, అడ్వర్టైజింగ్ మోడల్ అయినా, క్యాట్‌వాక్ మోడల్ అయినా తాను ఎప్పుడూ మోడల్‌గా ఉండాలని కోరుకుంటున్నానని అర్మాసస్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అంతే కాదు తనకు ఫ్యాషన్‌కి సంబంధించిన ప్రతిదీ ఇష్టమన, అందాల పోటీలో, మిస్ యూని వర్స్‌లో పాల్గొనడం అమ్మాయికల, అనేక సవాళ్లతో నిండిన ఈ అనుభవం తనకు దక్కడంపై సంతోషం వ్యక్తం చేసింది కూడా.షెడీ అర్మా అర్మాస్ స్టూడియో పేరుతో హెయిర్, వ్యక్తగత సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తుల వ్యాపారాన్ని కూడా మొదలు పెట్టింది. అంతేకాదు. కేన్సర్‌తో బాధ పడుతున్న పిల్లల చికిత్స చేసే పేరెజ్ స్క్రీమినీ ఫౌండేషన్ కోసం కొంత సమయాన్ని వెచ్చించినట్టు తెలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, గర్భాశయ కేన్సర్ అనేది మహిళలకు వచ్చే కేన్సర్లలో నాలుగవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిపోయింది.

## మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి పొత్తు విఫలం

**భోపాల్, అక్టోబరు 16:** వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఇండియా కూటమి త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే అసెంబ్లీక ఎన్నికల్లో మాత్రం ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలో ఇరు పార్టీల మధ్య సాగిన చర్చలు విఫలం కావడంతో పరస్పరం అభ్యర్థుల్ని పోటీకి దింపుకుంటున్నాయి. దీంతో ఈ అవకాశాన్ని వాడుకుని పైచేయి సాధించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటి వరకూ ఉన్న ఆశలుకాస్తా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో ఆవిరయ్యాయి. మధ్యప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో ఎస్పీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ఏడు స్థానాల్లో నాలుగుస్థానాలకు పేర్లు ఉన్నాయి. దీంతో ఎస్పీస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇండియా కూటమిలో చిచ్చుకు కారణమవుతోంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వం లోని ఎస్పీ తన ఇండియా కూటమి భాగస్వామికి తీవ్ర హెచ్చరికలు పంపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మరో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాల్లో చిత్రాంగి,మెహగావ్, భండర్, రాజ్‌నగర్ ఉన్నాయి.

## మణిపూర్ భగ్గుమంటున్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోడీకి ఆసక్తి:రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు16:** ఓ వైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీమాత్రం ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఇజ్రా యెల్ హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజో రాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయెల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు.ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని,ఇప్పుడది ఓరాష్ట్రంలా కాదని, రెండురాష్ట్రాల మైతీ,కకి వర్గాల మధ్య ఘర్షణలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు.ఇంత జరిగినా మణిపూర్‌ను సందర్శించడం ముఖ్యమనే విషయాన్ని ప్రధాని గుర్తించలేదని అన్నారు.

## మహిళా బిల్లు తక్షణం అమలు చేయాలి: సుప్రీంలో పిటిషన్



**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే యేడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవల అది చట్టరూపం దాల్చిన విషయం విదితమే. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లునే నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు. ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండడంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయఠాకూర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.చట్టంఅమలుకు ఉన్నఅడ్డంకులను చెలనవిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. పార్లమెంట్‌లో ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ పేరును.. చేర్చేయోచనలో సిబిఐ, ఇడి

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) పేరును చేర్చడం దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. నిందుతుల జాబితాలో ఆప్ పేరును చేర్చే యోచనలో ఉన్నట్లు సీబీఐ, ఈడీ దర్యాప్తుసంస్థలు సోమవారం తాజాగా సుప్రీంకు తెలిపాయి. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆదనపు సొసిసిటర్ జనరల్‌ఎస్.వి.రాజు కోర్టుకు ఈ విషయాన్ని వెల్లడించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని కొన్ని సెక్షన్లు, నిబంధనల ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నట్లు ఏఎస్‌జీ రాజు తెలిపారు. ఈవాదనలు విన్న సుప్రీం ద్విసభ్యధర్మాసనం ఈ కేసులో ఆప్(ఎఎపి) పై వేరే అభియోగాలు ఏమైనా మోపుతారా? అని ప్రశ్నించింది. దీనిపై మంగళవారం నాటికి స్పష్టతనివ్వాలని సూచించింది. అనంతరం బెయిల్ పిటిషన్లపై తదుపరి విచారణను రేపటికి వాయిదావేసింది.

# కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు

### ప్రవళిక ఆత్మహత్యపై కవిత మౌనం తగదు

### తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు వచ్చింది. మా గ్యారెంటీ స్కీంలకు డబ్బులు ఎలా అని ప్రశ్నించిన కెటిఆర్ ఇపుడు మీ బడ్జెట్ గురించి ఎందుకు చెప్పడంలేదు.ప్రవళిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మాకు బాధేస్తుంది. సూసైడ్‌లో ఎక్కడ కూడా ప్రేమవ్యవహారంలేదు. కెటిఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారన్నారు.కెటిఆర్ సంస్కార హీనుడు. గ్యారెంటీలకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి అని ప్రశ్నించాడు కెటిఆర్ మీబడ్జెట్ లెక్కలు చెప్పండి .ప్రవళిక ఆత్మహత్యపై కవిత ఎందుకు మాట్లాడటంలేదు. ప్రవళిక విషయంలో కవిత మౌనం తగదు. ఒక ఆడబిడ్డపై అబాండాలు వేస్తున్నారని మధుయాష్కీ మండి పడ్డారు. కెసిఆర్ 2014,18లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరచలేదు ఇపుడు కొత్తగా మోసం చేయడమే అని ఎకసెక్కాలు ఆడారు. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపిలుగా అత్యంత కీలకమైన పాత్ర ఆచరించాం. మాకు రాజకీయ భవిష్యత్‌పై ఆలోచనలేదు. రాష్ట్రం ఏర్పడితే చాలు అనుకున్నాం. యువత ఆత్మహత్యలు బాధిస్తున్నాయి. టికెట్టు విషయంలో మాకు ఏలాంటి ఆందోళన లేదు.కొన్నిసార్లు టికెట్టు ఆశించినా రాకపోవచ్చు పార్టీ గెలుపుకోసం పనిచేయాలి ఫస్ట్‌లిస్ట్ సెకండ్ లిస్ట్ అనేది ఉండదు ఏలీస్టులో వచ్చినా అభ్యర్థి అని మధుయాష్కీ అన్నారు.



శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్ కుమార్‌గౌడ్ తదితరులు

## వైన్స్, బార్లలో గౌడ్‌లకు 50 శాతం ఇవ్వాలి

### కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కు కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ వినతి

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** వైన్సు, బార్లలో గౌడ్స్‌కు 50 శాతం కల్పించే విధంగా మానిఫెస్టోలో పెట్టాలని కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్‌బాబును తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ విన్నవించింది. ఈమేరకు చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృదం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కల్లుగీత వృత్తి కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆయా కులాల్లోని యువత నిరుద్యోగంతో ఇబ్బందులకు గువుతు న్నారన్నారు. కల్లుగీత వృత్తిదారులకు కల్లుగీత సొసైటీలకు 50శాతం వైన్సు లు...బార్లు కేటాయించి సబ్సిడీతో కూడిన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో17లిక్కర్ కంపెనీలు ఆంధ్రవాళ్ల చేతిలో ఉన్నాయని తక్షణమే వారి ఆగ్రిమెంట్లను రద్దు చేసి గౌడ్స్‌కు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా యాభైఏళ్లు పైబడిన వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు బడ్జెట్ , ప్రమాదం మరణించినా, తీవ్ర గాయాలపాలైనా గీత వృత్తిదారులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రమా దాల నివారణకు సేఫ్టీ పరికరాలు, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నపేరు, సూర్యపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని వీటిని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## మత్స్య అభివృద్ధికి రూ.1,000 కోట్ల రుణం

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** తెలంగాణలో రెండో దశ కింద సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అమలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమాఖ్య (టీఎస్ఎఫ్ఎఫ్)కు 1,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మత్స్యకార సమాఖ్య అధికారులు ఇటీవల ఢిల్లీలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ కింద దాదాపు 1.18 లక్షల మంది మత్స్యకారులు నేరుగా లబ్ధి కూరినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో దశ పథకం అమలు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ఆమోదం తెలపాలని ఎన్సీడీసీ అధికారులను రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి స్పందించిన ఎన్సిడిసి అధికారులు రెండో విడత పథకం అమలు నిమిత్తం 1,000 కోట్ల రూపాయల రుణాన్ని విడుద చేసేందుకు హామీ ఇచ్చింది. అయితే వీటికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని ఎన్సీడీసీ అధికారులు చూసించారు. కాగా తెలంగాణలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ అమలు చేసేందుకు ఎన్సీడీసీ ఇప్పటికే 600 కోట్ల రూపాయల మేర రుణాన్ని విడుదల చేసింది.

## దసరాకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** దసరా పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. ఇందులో భాగంగా నర్సాపూర్ వికారాబాద్ మధ్య రెండు, సికింద్రాబాద్ తిరుపతి మధ్య 2, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్, గోరఖ్‌పూర్ వారాంతపు ప్రత్యేక రైళ్లు 12 సర్వీసులను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్ వికారాబాద్ ట్రైన్ పాలకొల్లు, భీమవరం జం., భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో హాల్టింగ్ ఉంటుంది. అలాగే, సికింద్రాబాద్, తిరుపతి రైలు కాచీగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్జర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, రాయచూర్, మంత్రాలయం రోడ్, ఆదోని, గుంతకల్, గూటీ, తాడిపత్రి, ఎర్రగండ్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.అలాగే, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్ వారంతాపు ప్రత్యేక రైలు ఖలీలాబాద్, బస్తి, గోండ, ఆశిష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరాయ్, భోపాల్, ఇటార్సీ, నాగపూర్, బల్లార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, కాజీపేట, మల్కాజ్‌గిరి, షాద్‌నగర్, జడ్జర్ల స్టేషన్లలో రెండు వైపులా ప్రయాణించే సమయంలో ఆగుతుందని ఈ సందర్భంగా ద.మ.రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి రాకేశ్ వెల్లడించారు.

### నేటి నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

విశాఖపట్నం, లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను మళ్లీ ప్రారంభించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మంగళవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్న ఈ రైలు ఎప్పటి మాదిరి గానే ఉదయం 6.15కు విశాఖలో బయల్దేరి సాయంత్రం 6.45కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి 6.55కి బయలుదేరి లింగంపల్లికి రాత్రి 7.40కి చేరుకుంటుంది. అదే విధంగా తిరుగు ప్రయాణంలో లింగంపల్లి విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బుధవారం ప్రారంభించబడుతుంది. లింగంపల్లిలో ఉదయం 6.15కు బయలుదేరి అదే రోజు రాత్రి 7.40కి విశాఖపట్టణం చేరుకుంటుందని రైల్వే అధికారులు వివరించారు.

# ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

### ● బడంగ్‌పేట 'జనగర్జన' సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని సిరిపురం యాదయ్య స్మారక మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు నియోజకవర్గ బిజెపి జన గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండూ తెలంగాణను దగా చేస్తున్నాయని అన్నారు.



మహేశ్వరం జనగర్జన సభలో ప్రసంగిస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, చిత్రంలో కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ప్రకాశ్ జావ్డేకర్ తదితరులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఖ్యాతి ఏ ఒక్క పార్టీది కాదనీ అది ముమ్మాటికి తెలంగాణ యువతకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి కెసిఆర్ సిఎం అయిన తర్వాత అవినీతి ఢిల్లీ వరకు పాకిందని ఆయన పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు. దేశంలోనే వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ కావడానికి కెసిఆరే కారణమని రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు.

అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చకుండా మళ్లీ అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారనీ తెలంగాణలోని వనరులను దోచుకుంటూ ప్రైవేటు లిమిటెడ్ చేసిన కెసిఆర్, ఆయన కుటుంబ పెత్తనాన్ని నిలువరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకానుంది అంటే అది బిజెపిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి కీలక పాత్ర వహించిందని ఆయన గుర్తు చేశారు. 1984లో బిజెపి రెండు పార్లమెంట్ స్థానాలు సాధిస్తే అందులో ఒకటి గుజరాత్‌లో మరొకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ అని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు బిజెపి గెలుపుకు నాంది పలికిన గుజరాత్ సిఎంగా మోడీ పాలనలో మోడల్ స్టేట్‌గా తయారైందనీ తెలంగాణ మాత్రం నేటికీ వెనుకబడిన రాష్ట్రంగా ఉందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి జరిగే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బిజెపి ఇంఛార్జి ప్రకాశ్ జవదేకర్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, కొలన్ శంకర్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్, కొప్పు బాష, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మైనింగ్ సవాళ్లను మంచి అవకాశాలుగా మరల్చుకోండి

### ఇంజినీర్లకు ఎన్ఎండిసి సిఎండి అమిత్‌ముఖర్జీ

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దేశంలో నేడు మైనింగ్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను మంచి అవకాశాలుగా మలచుకోవాలని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) సిఎండి అమిత్‌ముఖర్జీ సూచించారు. తద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు ఎదిగేలా సహకరించాలన్నారు. మైనింగ్ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో సోమవారం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ) హైదరాబాద్ చాప్టర్ మహాజన సభ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న అమిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గుర్తించబడిన మైనింగ్ నిల్వలు 22 శాతం ఉండగా, వీటిలో సమగ్ర అన్వేషణ జరిగినవి కేవలం 6 శాతం మాత్రమే అని చెప్పారు. వీటిలో ప్రస్తుతం 2 శాతం మైనింగ్ మాత్రమే జరుగుతోందన్నారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళుతున్న ప్రస్తుత తరుణంలో దీన్ని రెట్టిం చేస్తే జీడీపీకి మైనింగ్ రంగం నుండి 4 శాతం వృద్ధి చేకూరుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ పరిశ్రమను అధ్యయనం చేసిన ఫెజర్ ఇన్సిట్యూట్ అత్యుత్తమ 100 పరిశ్రమల జాబితాను రూపొందించగా, వాటిలో భారత్‌కు స్థానం లేకపోవడం ఆలోచించాల్సిన విషయమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణ హితంగా మైనింగ్ జరపాల్సిన అవసరముందన్నారు. ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ జాతీయస్థాయి మాజీ అధ్యక్షులో ఎండి ఫష యుద్దీన్, విడి రాజగోపాల్, ఎంఇఎ సెక్రటరీ జనరల్ నరసయ్య, హైద రాబాద్ చాప్టర్ మాజీ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎన్ఎండిసి డైరక్టర్ విన య్‌కుమార్, విశ్వనాథ్‌సురేష్, దిలీప్‌కుమార్‌మహంతి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ చాప్టర్ కొత్త అధ్యక్షుడిగా వినియ్‌కుమార్

మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ నూతన అధ్యక్షునిగా ఎన్ఎండిసి డైరక్టర్ వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం హైదరాబాద్ చాప్టర్‌కు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్ వెంకట్రామయ్య, కార్యదర్శిగా ఎల్ కృష్ణ, జాయింట్ సెక్రటరీగా వి బాలకోటిరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఎస్‌కెకే సింహం ఎంపియ్యారని ప్రస్తుత కమిటీ సెక్రటరీ బి మహేష్ తెలిపారు. వీరితో పాటు మరో 9 మంది కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

## జెబిఎస్ నుంచి విజయవాడకు దసరా స్పెషల్ సర్వీసులు

### 18 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్) నుంచి విజయ వాడకు స్పెషల్ బస్సు సర్వీసులను నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. బీహెచ్ఈఎల్, మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ నుంచి కాకుండా జేబీఎస్ మీదుగా నడుపనుంది. ఆ సర్వీసులు కేపీహెచ్‌బీ కాలనీ, బాలానగర్, బోయిన్‌పల్లి, జేబీఎస్ సంగీత్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్ మీదుగా నడుపనుంది. ఈనెల 18 నుంచి ఈ 24 సర్వీసులు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. జేబీఎస్ మీదుగా వెళ్లే ఈ బస్సుల టికెట్ ధరల్లో ఏమాత్రం మార్పు లేదు. ఎంజీబీఎస్ నుంచి నడిచే సర్వీసుల మాదిరిగానే చార్జీలుంటాయి. ఈ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్ఆర్టీసీఆన్‌లైన్.ఇన్‌ను సంప్రదిం చాలి. ప్రస్తుతం బీహెచ్ ఈఎల్, మియాపూర్ నుంచి వచ్చే బస్సులు ఎంజీబీఎస్ మీదుగా విజయ వాడకు వెళుతున్నాయి. దీంతో జేబీఎస్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని కొందరు ప్రయాణికులు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారి విజ్ఞప్తి మేరకు టీఎస్ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జేబీఎస్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్ ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బస్సులను వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ కోరింది.

# శాసనసభ్యుడివా.. ఉత్సవ విగ్రహానివా!?

### ● సమస్యలను సిఎంకు వివరించని ఎమ్మెల్యేకు మళ్లీ పోటీచేసే అర్హత లేదు

### ● కరీంగనర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ మీరు శాసనసభ్యులా లేక ఉత్సవ విగ్రహమా అని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ శాసనసభ్యుడికి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పొరుగున ఉన్న ఎమ్మెల్యేలకు ఉన్నంత సోయి కూడా లేదన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఒక్కమాట మాట్లాడకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచున్న సతీష్‌కుమార్‌కు వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అర్హతే లేదన్నారు. తనపై మాకు వ్యక్తిగతంగా ఏమి తగాదాలు, ద్వేషం లేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతానికి వస్తే ఆయన పక్కనే ఉన్నప్పటికీ ఇక్కడ సమస్యలు వివరించకుండా, అసలు ఇక్కడ సమస్యలే లేవనేలా వ్యవహరిస్తూ ఆహా కేసీఆర్...ఒహో కేసీఆర్ అన్నారు తప్పితే అయ్యో ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే ఆలోచన రాలేదా అని ప్రశ్నించారు. మీరు ఏదో చేస్తారని ఈ ప్రాంత ప్రజలు రెండుసార్లు తమరిని శాసనసభ్యుడుగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్ష తమరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల డిమాండ్లను అడగలేని మీకు మళ్లీ ఎమ్మెల్యే పదవి అవసరమా.. మీరే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్లు గంగిరెద్దులా తల ఊపేందుకేనా మీరు మరోమారు ఎమ్మె ల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ముఖ్యమంత్రి ఏదో చేస్తారని మభ్యపెట్టి, ప్రజలను ఇబ్బంది పెట్టి సభకు తరలించారని, మీ స్వార్థం కోసం ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకుంటారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

## కురవ విజయ్ కుమార్, కలీమ్‌బాబా కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల టికెట్ ఆశించిన కురవ విజయ్‌కుమార్‌ను, బహదూర్ పుర నియోజకవర్గం టికెట్టు ఆశించిన కలీమ్‌బాబాలను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నది. క్రమశిక్షణ కమిటీచైర్మన్ చిన్నారెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో సమా వేశమైన కమిటి టికెట్ల కేటాయింపులో ఒక్కరి బాధ్యత ఉండదు. టికెట్లు విషయంలో పిసిసి అధ్యక్షులను ఒక్కడినే బాధ్యులుగా చేయడం తగదు అని చిన్నారెడ్డి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటి అభిప్రాయ పడ్డది. ఇది కేవలం వ్యక్తిగత కక్షతో రేవంత్‌రెడ్డిపై ఆరోపణలుగా కమిటి భావించింది.పార్టీటికెట్లు ఏఐసిసి నిబంధనల మేరకు జరుగుతుంది.సెంట్రల్ ఎన్నికల కమిటీ నిర్ణయా ధికారం ప్రకారంజరుగుతుంది. కురవ విజయ్ టికెట్టు రాలేదన్న ఆక్రో శంతో దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఫ్లెక్సీలు చింపివేయడం సీరియస్‌గా తీసుకు న్నామని తెలిపారు.గాంధీభవన్‌లో ఎలాంటి నిరసనలుచేపట్టకూడదని అన్నారు.

## తక్షణం చక్కెర నిల్వల సమాచారం ఇవ్వాలి

### చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చెరుకు సాగు విస్తీర్ణం తగ్గింది. దీంతో రానున్న రోజుల్లో చక్కెర ధరలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు చక్కెర నిల్వలను పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేసే దిశగా చర్యలు చేట్టింది. ఇందుకుగాను చక్కెర వ్యాపారంలోని చట్టబద్ధ సంస్థలన్నీ ఈ నెల 17వ తేదీ నాటికి తమ వద్ద ఉన్న నిల్వల గురించిన సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ అధికారులు వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. రిటైల్ వ్యాపారులతో పాటు, అతి పెద్ద రిటైలర్లు, టోకు, ప్రాసెసిగ్ వ్యాపారులు కూడా తమ దగ్గర నున్న చక్కెర నిల్వల వివరాలను ప్రతీ వారం వెబ్ సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కొన్ని సంస్థలు పెద్ద మొత్తంలో వివరాలు ఇవ్వని చక్కెర నిల్వలు ఉన్నట్లు డైరక్టరేట్ ఆఫ్ షుగర్ అండ్ వెజిటేబుల్ ఆయిల్ గుర్తించిందని తెలిపారు. కాబట్టి నిల్వల వివరాలను ఆయా సంస్తలు వెంటనే వెబ్‌సైట్‌లో తేల్చిచెప్పింది. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

## నల్లగొండ వ్యవసాయ అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త:** ఎరువుల కొరత విషయంలో అన్యాయంగా వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి కృపారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ చేసిన వ్యవసాయ అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిని సొంత జిల్లాలకు పంపించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు వానాకాలం సీజన్‌కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ వీటి సరఫరాలో జరిగిన జాప్యానికి బాధ్యులను చేయడం సరికాదని చెప్పారు. అలాగే వారికి ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా ఏడుగురిని సస్పెండ్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కొంత మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో ప్రమోషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అయితే వ్యవసాయ శాఖ లో మాత్రం ప్రమోషన్లను కల్పించకపోవడం శోచనీయమన్నారు. అర్హులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, విజయనిర్మల, సంతోషి, మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ రంగానిదే కీలక పాత్ర

### ఐఎఎస్‌ల ఈర్ష్యతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం

### నిధులు సమకూరిస్తే మరింత ప్రగతి సాధిస్తాం:

### ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అభిర్భావం తర్వాత విద్యుత్ రంగంలోని అన్ని విభాగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థాయిలో ఉందని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం మింట్‌కాంపౌండ్‌లో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్మించిన (తెలంగాణ విద్యుత్ ప్రభ భవన్)ను ప్రారంభించిన సందర్భంగా అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి సిఎండీ మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ పితామహుడు సిఎం కెసిఆరేనని తెలంగాణ విద్యుత్ రంగం సాధిస్తున్న ప్రగతిని చూసి కొంతమంది ఐఎఎస్ అధికారులకు ఈర్ష్యగా ఉందని ..విద్యుత్ సంస్థల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేస్తున్నా ..నిధులను విడుదల చేయకుండా కొంతమంది ఐఎఎస్ అధికారులు అడ్డుకుంటున్నారని ఘాటుగా ఆరోపించారు. అసూయన అనేది పెద్దశత్రువుగా మారిందని ప్రధానంగా ఆర్థికశాఖ ఉన్నతాధికారులు జాప్యంతో ఇదంతా జరుగుతుందన్నారు. తమకు నిధులు సమకూరిస్తే మరింత ప్రగతిపథంలో విద్యుత్‌రంగాన్ని తీసుకెళ్తామన్న ఆయన ఈవిషయాన్ని ఫైనాన్స్ వింగ్ వారు ఆలోచించాలన్నారు. ఇది ఎవరిపైనా ఫిర్యాదు ,విమర్శ కాదని ఉన్నతాధికారులు సృష్టిస్తున్న ఆర్థిక సమస్యల వల్ల తాము పడుతున్న ఇబ్బందులతో విన్నపమేనన్నారు. ప్రస్తుతం దేశంలో కరెంట్ పరిస్థితి అధ్వానంగా ఉందని షెడ్యూల్ ప్రకారమైనా, సరఫరాలోనైనా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కానీ తాము తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తక్కువ సమయంలోనే మంచి భవనం నిర్మించుకున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజయ్యను అభినందించారు. ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతూనే సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సంస్థ బాగుంటేనే సభ్యులు బాగుటారని ఉద్యోగులకు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జెండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు, శ్రీఇవాస్‌రెడ్డి,శ్రీనివాస్, టిఈఈ అధ్యక్షులు శివాజీ, టిఎస్‌పిఈఎ అధ్యక్షులు రత్నాకర్‌రావు, బిసి ఉద్యోగుల సంఘం కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ల భవన ప్రారంభోత్సవంలో సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి తదితరులు



భువనగిరి ప్రచారసభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్

# భువనగిరిని ఐటి హబ్‌గా మారుస్తా

## కాంగ్రెస్ వస్తే రాష్ట్రం అంధకారం

## పటేల్, పట్వారి వ్యవస్థ వచ్చి భూములు కోల్పోతారు

## ఎన్నికల అనంతరం బస్వాపురం ప్రాజెక్టును ప్రారంభించి లక్ష ఎకరాలకు నీరందిస్తాం

## భువనగిరి ఎన్నికల ప్రచార సభలో సిఎం కెసిఆర్

**భువనగిరి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకరమవుతుందని, ధరణి రద్దు అయి, భూములు కోల్పోతారని, పటేల్ పట్వారి వ్యవస్థ తీసుకువచ్చి పైరవీ ముఠాలచే రాజ్యమేలుతారని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయనట్లయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని, ఆ పార్టీతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని, ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హెచ్చరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగాంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం భువనగిరి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఐదున్నర గంటలకు విచ్చేసి 12 నిమిషాల పాటు ప్రసంగించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి రైతుల మధ్య భూముల గొడవలు సృష్టిస్తారని, పట్వారి వ్యవస్థ తీసుకువచ్చి దళారులు పుట్టుకొస్తారని అన్నారు. కరెంటు మాయమవుతుందని, అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావద్దని కోరారు. కరువులో ఉన్న రైతన్న ఈరోజు అద్భుతమైన పంటలు పండిస్తున్నారని, తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ జిల్లాకు యాదాద్రి భువనగిరి అని శ్రీ లక్ష్మీనరసింహా స్వామి పేరు పెట్టుకున్నామని జిల్లాగా ఏర్పాటై అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఈ ప్రాంతాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు. 50 వేల మెజార్టీతో గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందని, తన వద్ద ఉన్న రిపోర్టు కూడా అదే విధంగా ఉందని, ప్రజల ఆశ ద్వారాల మధ్య కేసీఆర్ పేర్కొన్నారు. హైదరాబాదు నగరానికి దగ్గరలో ఉన్న భువనగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నామని ఐటీ మంత్రి కేటీఆర్‌కు భోనగిరి ఐటీ హబ్బుగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఐటీ పార్కులను, ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసి వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సభలో మంత్రి, సూర్యాపేట అభ్యర్థి జగదీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ప్రభుత్వ విఫ్, ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జడ్పీటిసి తదితరులు.

# షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

## ఆయన ఇంటికి వెళ్లిన రేవంత్‌రెడ్డి

## ఫరూఖ్‌నగర్, కేశంపేట జడ్పీటిసిలు సైతం బిఆర్ఎస్‌కు రాజీనామా

**షాద్‌నగర్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీలో ఒక్కసారిగా భారీ పరిణామాలు చోటు చేసుకున్నారు. సోమవారం రాత్రి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్, కేశంపేట జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డిలు, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శంషాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఇంటికి చేరుకొని వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లురవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.

# నవంబర్ 30న ప్రభుత్వ సెలవు

## వివిప్యాట్‌ల స్టోరేజీ కోసం రూ.19.45 కోట్లు

## పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం పలు ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** పోలింగ్ రోజైన నవంబర్ 30న ప్రభుత్వ సెలవును ప్రకటిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటింగ్ దినం డిసెంబర్ 3 ఆదివారం కావడంతో అధికారికంగా నాడు సెలవు దినమే కానుంది. అయితే దీనికి ఉద్యోగులకు చెల్లింపులు చేయనున్నారు. పోలింగ్ రోజున ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు అధికారికంగా సెలవును ప్రకటించారు. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ పరంగా విడవడిగా ఏర్పాట్లు,అవసరమైన నిధుల విడుదలకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ఈ మేరకు పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల నిమిత్తం ప్రభుత్వం వేర్వేరుగా పలు ఉత్తర్వులు జారీ చేసింది. వీవీఎలు,వీవీప్యాట్‌ల స్టోరేజీ నిమిత్తం రూ.19.45 కోట్లను విడుదల చేసింది. వీవీప్యాట్‌లు, ఈవీఎంలు స్టోరేజీగానూ వేర్‌హౌజ్‌ల నిర్మాణానికి ఈ నిధులను వినియోగించనున్నారు. సోషల్ మీడియా,ప్రధాన మీడియాలో ప్రకటనలు,పెయిడ్ ఆర్టికల్స్‌ను పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ప్రకటించింది. సీఈవో ఈ కమిటీకి చైర్మన్‌గా ఉండనున్నారు.

# ఎట్టకేలకు గెలిచిన ఆస్ట్రేలియా

## శ్రీలంకపై 5 వికెట్లతో విజయం

## పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి ఎగబాకిన ఆసీస్

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్తః వన్డే క్రికెట్ వరల్డ్‌కప్-2023లో ఎట్టకేలకు ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. ఈ నెల 5న ప్రారంభమైన వరల్డ్‌కప్ మ్యాచుల్లో భాగంగా ఇప్పటి వరకు 3 మ్యాచ్‌లు ఆడిన ఆసీస్ శ్రీలంకపై గెలిచి మొదటి విజయాన్ని నమోదు చేసుకుంది. 5 సార్లు ప్రపంచ విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా నిన్నటి వరకు పాయింట్ల పట్టికలో చివరిస్థానం(10వస్థానం)లో ఉండగా.. ఈ గెలుపుతో 2 పాయింట్లు సాధించి రన్‌రేట్‌తో 8వ స్థానంలోకి చేరుకుంది.

వన్డే క్రికెట్ వరల్డ్ కప్‌లో భాగంగా సోమవారం ఆస్ట్రేలియా, శ్రీలంక దేశాలు లక్నో వేదికగా తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 43.3 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది. మొదటి వికెట్‌కు 125 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉన్న శ్రీలంక ఆ తరువాత త్వర త్వరగా వికెట్లు పడిపోవడంతో 43.3 ఓవర్లలో 209 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు అద్భుతమైన ఓపెనింగ్ ఇచ్చినప్పటికీ తరువాత బ్యాటర్లు దానిని కొనసాగించడంలో తడబడటంతో కేవలం 209 పరుగులే చేయగలిగారు. ఓపెనర్లు పాతుమ్ నిస్సాంక(61), కుశాల్ పెరేరా(78) తొలి వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం నిస్సాంక ఔట్ అయిన తరువాత శ్రీలంక పతనం మొదలైంది. చివరలో కేవలం 84 పరుగుల వ్యవధిలో 9 వికెట్లను కోల్పోయింది. ఆసీస్ బౌలర్లలో స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లు పడగొట్టి శ్రీలంక పతనంలో భాగస్వామి అయ్యాడు. ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. మ్యాక్స్‌వెల్ ఒక వికెట్ తీసుకున్నాడు. అనంతరం 210 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 35.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది.



ఆస్ట్రేలియా బ్యాటర్లలో జోష్ ఇంగ్లీష్ 58పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిచెల్ మార్ష్ 52 పరుగులు, లబుషేన్ 40 పరుగులతో రాణించడంతో ఆస్ట్రేలియా 35.2 ఓవర్లలో 210 పరుగులు చేసి మొదటి విజయాన్ని నమోదు చేసుకుంది. శ్రీలంకలో మధుశనక 3 వికెట్లు పడగొట్టగా దునిత్ ఒక వికెట్ తీశాడు.

# 21 తర్వాతే కాంగ్రెస్ రెండో జబితా

## మరో 55 మంది అభ్యర్థుల ఎంపిక పూర్తి

## 9 అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థుల ఎంపిక నిలిపివేత

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేపట్టే తొలి విడుత బస్సు యాత్ర ముగియగానే అక్టోబర్ 21న రెండో జాబిత ఎంపిక కోసం న్యూఢిల్లీలో స్క్రీనింగ్ కమిటి సమావేశం కానున్నది. స్క్రీనింగ్ కమిటీ సమావేశం తదనంతరం ఏ క్షణంలోనైనా రెండో జాబితాను విడుదల చేస్తారు. తెలంగానలోని 119 నియోజకవర్గాలకు గాను కాంగ్రెస్ అదిష్ఠానం ఆదివారం 55 మందితో కూడిన జాబితాను ప్రకటించింది. మిగిలిన 64 నియోజకవర్గాలో దాదాపు 9 అసెంబ్లీ నియోజకవర్గాలు మినహా 55 నియోజకవర్గాలలో అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి చేసినట్లు సమాచారం. ఇందులో 30 అసెంబ్లీ నియోజకవర్గాలలో టికెట్లు ఆశించే అభ్యర్థులు ఇద్దరు నుంచి ముగ్గురు బలమైన వారు వుండటంతో ప్రతిష్ఠంభన నెలకొంది. ఒక్కో అభ్యర్థికి ఒక్కో గాడ్‌ఫాదర్ వుండటం కూడా ఏకాభిప్రాయసాధన కూడా రాలేకపోతున్నారు. ముందు ప్రదేశ్‌కాంగ్రెస్ ఎన్నికల కమటి, స్క్రీనింగ్ కమిటీ, కేంద్ర ఎన్నికల కమిటీలో ఏకాభిప్రాయం నెలకొంటే ఇక భంగపడిన నాయకులను బుజ్జగించడానికి మార్గం సుగమం అవుతుందని అఃల భారత కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. తొలి విడుత బస్సు యాత్ర తెలంగాణ జరుగుతున్నపుడే ఈ 30 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టికెట్లు ఆశించే నాయకులతో జానారెడ్డి సమన్వయకమిటి సంద్రింపులు పూర్తి చేసి అధిష్ఠానంకు నివేదించే అవకాశం వుంది. తొలి విడుత బస్సు యాత్ర ముగిసిన వెంటనే ఈనెల 21న స్క్రీనింగ్ కమిటీ సమావేశమై కేంద్ర ఎన్నికల కమిటికి జానారెడ్డి నివేదికతో సహా తాత్కాలిక అభ్యర్థుల ఎంపిక జాబితాను సమర్పించుతుంది. జానారెడ్డి సమన్వయ బృందం నాలుగైదు రోజుల్లో ఒక కొలిక్కి తీసుకొస్తాడని భావిస్తున్నారు. వాటిని సిఇసి ఆమోద ముద్ర వేసి ఒకేసారి ప్రకటించే అవకాశం వుంది. ఐతే ఒకవేళ 30 నియోజకవర్గాల్లో అభ్యర్థుల పోటీ తీవ్రంగానే నెలకొని వుంటే కొన్ని నియోజకవర్గాల ప్రకటన నిలిపివేయవచ్చు అని పార్టీవర్గాల భావిస్తున్నాయి. మొదటి జాబితా విడుదలైన తర్వాత పెద్దఎత్తున అసంతృప్తి చెలరేగుతుందని అంచనా వేసినా నాలుగైదు చోట్ల బలహీనంగా అసంతృప్తి స్వరం వినిపించింది. అధికారంలోకి రాగానే ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పిస్తామని చెప్పడంతో చాలామంది వెనక్కి తగ్గినారు. బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రకటించడం, బిజెపిలో గెలిచే పరిస్థితులు లేకపోవడంతో ఇతర పార్టీలకు వెళ్ళని పరిస్థితి అసంతృప్తులకు లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక దాదాపు 110 నియోజకవర్గాలకు పూర్తి అయినా పార్టీలో పల్లె నుంచి పట్నం వరకు నిట్టనిలువుగా బీటలు వారి వున్న వర్గాల రాజకీయం ఒకేసారి అభ్యర్థుల జాబితాను ప్రకటించడానికి అదిష్ఠానం ముందరికాళ్ళకు బంధంవేస్తున్నది. నాలుగు సార్లు స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు జరిగినా 9 నియోజకవర్గాలపై అసలు దృష్టిసారించేదు.

### 18 నుంచి మూడురోజులు రాహుల్, ప్రియాంక తెలంగాణలో ప్రచారం

రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరా ఈనెల 18 నుంచి మూడు రోజులపాటు తెలంగాణలో ప్రచారం చేస్తారు. ఈనెల 18న రామప్ప దేవాలయంలో శివుడికి పూజలు చేసి బస్సుయాత్రను యువ నాయకులు ప్రారంభిస్తారు. భూపాలపల్లిలో మహిళలతో సమావేశం అవుతారు. 19న రామగుండంలో సింగరేణి కార్మికులతో సమావేశంలో వారు పాల్గొంటారు. 20న జగిత్యాల, బోధన్,నిజామాబాద్‌లో బస్సుయాత్ర సభలు వుంటాయి. రాష్ట్రంలో మూడు విడుతలు బస్సు యాత్ర నిర్వహిస్తామని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు.

# డబ్బు, మద్యం పంపిణీ లంచం పరిధిలోకి వస్తుంది

## ఎన్నికల వ్యవస్థ కలుషితంపై చర్యలను నియంత్రించండి

## ఎన్నికల వ్యయం అబ్జర్వర్లకు ఇసి దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** ఓటర్లకు లంచం ఇవ్వడం,ఎన్నికల వ్యవస్థను కలుషితం చేసే ఇతరత్రా అవినీతి చర్యలను గట్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఎన్నికల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ సమక్షంలో పలువురు నిపుణులు దిశా నిర్దేశం చేశారు. సోమవారంనాడు ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా శిబిరానికి 119 నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యారు. ఎన్నికల వ్యయ నియంత్రణ లక్ష్యాన్ని వివరించారు. ఎన్నికల వ్యయాన్ని స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చునని, ఎన్నికల వ్యయంలో మొదటి రకం చట్టపరమైన ఖర్చు. దీనిలో ప్రచారానికి సంబంధించిన ఖర్చులు, బహిరంగ సభలు,బహిరంగ ర్యాలీల పోస్టర్లు,బ్యానర్లు,వాహనాలు, ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనల వంటివి ఉంటాయని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయంలో రెండో రకం ఖర్చు... డబ్బు,మద్యం పంపిణీ లేదా ఓటర్లను ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో పంపిణీ చేసే ఖర్చు అని తెలిపారు. అయితే ఇది లంచం పరిధిలోకి వస్తుందని,ఇది నేరం, అటువంటి వస్తువులపై ఖర్చు చేయడం చట్ట విరుద్ధమన్నారు. ఇటీవలి కాలంలో తెరపైకి వస్తున్న మరో రకమైన ఖర్చు ప్రత్యామ్నాయ (పరోక్ష) మార్గంలో ప్రకటనలు,చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా వంటి వాటిపై ఉందన్నారు. అటువంటి వ్యయాన్ని కూడా పసిగట్టడానికి వ్యవస్థలు పటిష్టంగా ఉండాలని, దానినని ఎన్నకల ఖర్చు కింద చేర్చడమే కాకుండా తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సహేతుకమైన కారణాలు లేకుండా ఎన్నికల ఖర్చు వివరాలను సంపూర్ణంగా గడువు లోగా అందచేయకపోతే ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం ఆ అభ్యర్థిని అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. వరంగల్ ఎస్ఎల్ఎంటి డిసిఓ సంజీవరెడ్డి, వీడియో నిఘా బృందాలు, ఫిర్యాదులను పర్యవేక్షించే కంట్రోల్ రూమ్,కాల్ సెంటర్‌పై ప్రసంగించారు. మీడియా సర్టిఫికేషన్,పర్యవేక్షణ కమిటీ విధులు, సహాయ వ్యయ పరిశీలకుల పాత్రపై డిప్యూటీ సీఈవో అబ్దుల్ హమీద్ మాట్లాడారు. చెల్లింపు వార్తల పాత్రపై యాదాద్రి భువనగిరి అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎ.భాస్కర్‌రావు అవగాహన కల్పించారు. అకౌంటింగ్ బృందాలు-నిర్వహించాల్సిన అవసరాన్ని ఎవిడెన్స్ ఫోల్డర్, షాడో రిజిస్టర్ నరసింహ నొక్కి చెప్పారు.

# తెలంగాణలో 87 స్థానాల్లో టిడిపి పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 87 స్థానాల్లో అభ్యర్థులను సిద్దం చేసినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ వెల్లడించారు. సోమవారం ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాజమహేంద్రవరం జైలులో పార్టీ అధినేత చంద్రబాబును ములాఖత్‌లో కలిసి మాట్లాడా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించాను. తెలంగాణలో టిడిపి బలంగా ఉందని, అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామన్నారు. జనసేనతో ముందుకెళ్లాలా? లేదా? అనేది త్వరలోనే తెలుస్తుందన్నారు. అభ్యర్థుల పేర్లతో పాటు మేనిఫెస్టో కూడా విడుదల చేస్తామన్నారు. 87 స్థానాల్లో అభ్యర్థులు సిద్దంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఆమోదించాక పేర్ల ప్రకటన ఉంటుందని, టిడిపి తరఫున రాష్ట్రంలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రచారం చేస్తారన్నారని ఆయన వెల్లడించారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మంగళవారం బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు జ్ఞానేశ్వర్ చెప్పారు. చంద్రబాబు ఆరోగ్యంపై దేశ వ్యాప్తంగా ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారనే నమ్మకం ఉందని దీమా వ్యక్తం చేశారు.

### నారా భువనేశ్వరితో భేటీ కానున్న బక్కిని నర్సింహులు

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును ఏపీ ప్రభుత్వం అరెస్ట్ చేయడాన్ని తెలంగాణ టిడిపి మాజీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బక్కిని నరసింహులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆయన ఏపీలోని రాజమహేంద్రానికి వెళ్లి పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో భేటీ కానున్నారు. నిరసన కార్యక్రమాలపై చర్చింనున్నట్లు సమాచారం.

# ప్రవళిక మృతిపై బిఆర్ఎస్ నేతల అసత్య ప్రచారం

## ● బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** దివంగత ప్రవళిక మృతిపై ఆమె కుటుంబం పరువు తీసేలా బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించడం దారుణంగా ఉందని బిజెపి జాతీయ మోర్చా అధ్యక్షులు, ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కెటిఆర్ వాదన ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆత్మహత్యకు వేరే కారణం ఉందని చెప్పడంపై యువత రగిలిపోతున్నారని హెచ్చరించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల నిర్వహణ, లీకేజీలతో 30 లక్షల మంది నిరుద్యోగులు జీవితాలను బుగ్గిపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవళిక గ్రూప్ 4, గ్రూప్ 1, 2 ప్రిపేర్ అవుతున్న విషయం కెటిఆర్ దాస్తే దాగేది కాదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అమాయక అమ్మాయి మీద నెపం నెట్టడం మరింత దారుణం అన్నారు. రాజకీయంగా ఎదురుదాడి చేయడం, ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించం బిఆర్ఎస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. ప్రవళిక ఆత్మహత్య వెనుక కారణాలను మళ్లించి చనిపోయిన అమ్మాయి పరువు తీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, శాంతిభద్రతల పరిరక్షణ నుంచి తప్పించుకోవడమేనా మీ ఉద్దేశ్యం అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా నిర్వహించడం,పర్యవేక్షించడం ఎన్నికల సంఘం బాధ్యత అన్నారు. చనిపోయిన అమాయక అమ్మాయి మీద నెపం నెట్టడం మరింత దారుణం అన్నారు. విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా విద్యావ్యవస్థను నీరు గార్చారన్నారు. టీచర్ల కొరతతో బడులుమూతపడే పరిస్థితి నెలకొందన్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల తల్లిదండ్రులు గంపెడాశలు పెట్టుకుంటే వారి ఆశలపై నీళ్లు చల్లడం దుర్మార్గం అన్నారు. పోస్టుమార్టం రిపోర్టు రాకముందే అమ్మాయి ఆత్మహత్యపై తప్పుడుగామాట్లాడిని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ వార్ రూం కేసు..

# దాడులు నిర్వహించిన పోలీసు అధికారులపై చర్యలకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** గత డిసెంబర్ నెలలో సంచలనం రేపిన కాంగ్రెస్ వార్ రూంపై పోలీసుల దాడికి సంబంధించిన కేసులో హైకోర్టు సోమవారం నాడు సంచలన తీర్పును వెలువరించింది. కాంగ్రెస్ వార్ రూం పై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను హైకోర్టు ఆదేశించింది. అప్పట్లో బిఆర్ ఎస్ నాయ కుడు కెటిఆర్‌తో పాటు ఇంకొందరు నాయకులపై సోషల్ మీడియాలో వచ్చిన అసభ్యకరమైన కార్టూన్లపై విచారణ జరిపిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు లు ఈ పోస్టుల న్నీ మాదాపూర్‌లో గల కాంగ్రెస్ వార్ రూం నుంచి వచ్చినట్లు తేల్చడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎసిపి కెవిఎం ప్రసాద్ నేతృత్వంలోని సైబర్ పోలీ సులు మాదాపూర్‌లో గల కాంగ్రెస్ వార్ రూంపై దాడిచేశారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు ఆధ్వర్యంలో ఈ కార్యాలయం కొనసాగు తుందని తేలడం వి దితమే. దాడుల సమయంలో అక్కడ వున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారికి నోటీసులు ఇచ్చి విచారించారు. దీంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను కూడా విచారించారు. కాగా తమ పార్టీ వార్ రూంపై పోలీసుల దాడులను తీవ్రంగా ఖండించిన పార్టీ సీనియర్ నేత మల్లు రవి దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేబట్టిన హైకోర్టు దీనిపై సోమవారం నాడు తీర్పు వెలువరించింది. కాంగ్రెస్ వార్ రూంపై పోలీసుల దాడి సరైంది కాదని, ఈ దాడులకు బాధ్యత వహించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సిటీ పోలీసు కమిషనర్‌ను ఆదేశించింది.

# కామ్రేడ్స్‌కు చెరో రెండు సీట్లు గ్యారంటీ!!

## వారు అడిగే సీట్లు కాకుండా వేరేవి ఇచ్చే అవకాశం

## ఖరారు కావడానికి కొంత సమయం

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో కమ్యూనిస్టుల పొత్తులకు సంబంధించి ఫైనల్ కావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతానికి తమ పార్టీలోని అభ్యర్థులను ఫైనల్ చేసే పనిలో ఉన్నందున కమ్యూనిస్టు పార్టీ నేతలతో సమావేశాన్ని రెండు మూడు రోజుల తరువాత నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే సీపీఐ, సీపీఎం పార్టీలకు కాంగ్రెస్ చెరి రెండు సీట్లను ఇవ్వడానికి సుముఖంగానే ఉంది. అయితే ఆ రెండు సీట్లు కమ్యూనిస్టు పార్టీలు కోరే వాటిలో ప్రథమ ప్రాధాన్యత ఉన్న సీటు ఒకటి మరొకటి వేరేది ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే సీపీఎం కోరిన రెండు సీట్లలో ఒకటి మిర్యాలగూడ కాగా.. రెండోది భద్రాచలం. అయితే మొన్న కాంగ్రెస్ ప్రకటించిన మొదటి లిస్టులోని 55 స్థానాల్లో భద్రాచలంకు సిట్టింగ్ అభ్యర్థినే ప్రకటించింది. సీపీఐ కోరిన స్థానాల్లో కూడా వారు కోరిన వాటిలో ప్రాధాన్యత క్రమంలో కాకుండా ఉండే సీట్లను ఇచ్చే అవకాశం ఉంటుందని ఇటు కమ్యూనిస్టు పార్టీల నాయకులతోపాటు.. అటు కాంగ్రెస్ నాయకులు కూడా చెబుతున్నారు. అయితే కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య పొత్తులు మాత్రం ఉంటాయి. కేంద్ర నాయకత్వం కూడా ఈ పొత్తులపై మాట్లాడుతున్నారు.

# టెన్త్ విద్యార్థుల వివరాలను 28లోపు ఇవ్వాలి

## డిఇఒలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలను ఇవ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారుల(డీఈవో)ను పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశించారు. ప్రతి ఏడాది కూడా 10వ తరగతి వార్షిక పరీక్షల కంటే ముందు గుర్తింపు పొందిన పాఠశాలల నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలను సేకరిస్తారు. అదేవిధంగా ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరానికి గానూ గుర్తింపు పొందిన ప్రైవేటు స్కూల్స్ జిల్లాలో ఎన్ని ఉన్నాయి.. వాటిలో 10వ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే వివరాలను డైరక్టర్ కార్యాలయానికి పంపించాలని డీఈవోలను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఈ నెల 28 లోపు పంపించాలని డీఈవోలను ఆదేశిస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశించారు. 10వ తరగతి నామినల్ రోల్స్‌లో వాటినే వినియోగిస్తారు కాబట్టి యూడైస్‌లో ఉన్న వివరాల ఆధారంగా విద్యార్థుల వివరాలను పంపించాలని ఆదేశించారు.

# నేడు బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ భేటీ

## తెలంగాణ, మిజోరం అభ్యర్థులపై కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 16:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసేందుకు బిజెపి కసరత్తు ముమ్మరం చేసింది. రాష్ట్రంలో అధికార పార్టీ బిఆర్ఎస్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయకముందే అభ్యర్థుల జాబితా ప్రకటించగా... కాంగ్రెస్ తొలి జాబితా విడుదల చేసి రెండో జాబితాకు కసరత్తు చేస్తోంది. అయితే బిజెపి ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం కానుంది. ఈ కమిటీ భేటీలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, శర్బానంద సోనోవాల్,భూపేందర్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు యిడియూరప్ప,డాక్టర్ ఇక్బాల్ సింగ్ లాల్‌పురా,డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ సత్యనారాయణ జతియా, దేవేంద్ర ఫడ్నవీస్,ఓం ప్రకాశ్ మాథూర్, వనతి శ్రీనివాసన్, డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొననున్నారు.

# వంద శాతం ఓటింగ్ నమోదుకు తుది ఓటు జాబితా ప్రక్షాళన పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాలో వంద శాతం ఓటింగ్ నమోదుకు తుది ఓటు జాబితాను ప్రక్షాళన చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం జిహెచ్ఎంసిఇ ప్రధాన కార్యాయలంలో పన్వర్‌హాల్‌లో ఓటర్ అవగాహన, ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ అక్టోబరు 4వ తేదిన తుది జాబితా ప్రచురితమైనప్పటికీ కొత్తగా అర్హులైన 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు ఫాం.6 ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు.

# బర్త్‌డే సందర్భంగా పోలీసులకు రూ.20లక్షల విరాళం



హీరో సాయిధరమ్‌తేజ్‌కు నేటితో 36 ఏళ్లు నిండాయి. మన సుప్రీమ్ హీరో తన విశాల హృదయంతో నేడు మన సమాజం అలాగే మన భద్రత కోసం పోరాడే పౌరుల క్షేమ కోసం విరాళాలు ఇచ్చారు.. భారత సైన్యం కోసం 10 లక్షలు, తెలంగా, ఎపి పోలీసు అకాడమీకు చెరొక రూ.5లక్షలు విరాళంగా ఇచ్చారు.. గత ఏడాది పేదరికంలో ఉన్న వృద్ధ మహిళ పక్కా ఇళ్లు కోసం విరాళమిచ్చిన విజయం ప్రజల దగ్గర చేసింది.. రిపబ్లిక్ వంటి మంచి అర్థవంతమైన సినిమాలకు పేరుగాంచిన అదద్భుతమైన నటుడు, సైనికులనఉ ఎంతోగౌరవిస్తారు.. ఇటీవల ది సోల్ ఆఫ్ సత్య అనే షార్ట్‌ఫిల్మ్‌లో సైనికుడిగా నటించిన విషయం తెలిసిందే.. సంపత్ నంది దర్శకత్వంలో సాయిధరమ్‌తేజ్ ముఖ్యపాత్రలో త్వరలో తెరకెక్కనున్న గాంజా శంకర్ మూవీ యాక్షన్ ఎంటర్‌టైనర్ నుంచి నేడు ఫస్ట్ హై విడుదలైంది.

# సైంధవ్ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ రిలీజ్

విక్టరీ వెంకటేష్ పాన్‌ఇండియా చిత్రం సైంధవ్, తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు.. శైలేష్‌కొలను దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అన్ని ప్రధాన పాత్రలను గతంలోనే రివీల్ చేశారు.. టీజర్‌లో రెండు విభిన్న కోణాలు కన్పిస్తునానననయి.. ఇది ఫ్యామిలీ డ్రామాగా ప్రారంభ మైనప్పటికీ, హీరో కారణంగా పూర్తికాని పెద్దఅసైన్‌మెంట్‌ను తీసుకునే భయంకరమైన విలన్‌గా నవాజుద్దీన్ సిద్ధిఖీని పరిచయం చేయటంతోపాటు సినిమా కోర్ పాయింట్ ఆసక్తికరంగా ప్రజెంట్ చేశారు.. నవాజుదీనదన్ సిద్ధిఖీ తన పనిని నెరవేర్చటానికి ఎంతకైనా తెగించే క్రూరమైన విలన్‌గా కన్పించారు.. వెంకటేష్ మాట్లాడుతూ, నా మొదటి సినిమా నుంచి 75వ సినిమాల సైంధవ్ వరకు నన్ను ఎంతగానో ప్రేమించి ఆదరించి అభిమానిస్తున్న ప్రేక్షకలకు కృతజ్ఞతలు అన్నారు. మీ ప్రేమ అభిమానం ఆప్యాయత వలనే ఈప్రయాణం సాధ్యపడిందన్నారు. ప్రేక్షకులకు, అభిమా నులకు చిత్ర పరిశ్రమకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అన్నా రు. బలమైన ఎమోషన్, యాక్షన్‌కు స్కోప్ ఉన్న కథ అన్నారు. వెంటనే ఒకే చేయటం జరిగిందన్నారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. ఇంటెన్స్ యాక్షన్, ఎమో షన్స్‌ను ప్రేక్షకులు





తప్పకుండా ఎంజాయ్ చేస్తారన్నారు. ఇందులో నా పాత్ర క్రేజీ అండ్ వైల్డ్‌గా ఉంటుం దన్నారు. అన్నీ ఎమోషన్స్ ఉంటాయన్నారు. ఫ్యామిలీ ఆడియెన్స్ అందరికీ నచ్చుతుం దన్నారు. ఇందులో కొత్త వెంకీని చూస్తారన్నారు. నవాజుద్దీన్ సిద్ధిఖీ, దర్శకుడు శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, ఎస్. మణికందన్ తదితరులు మాట్లాడారు. ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ,

# తెలుగులో 'దీపావళి'గా తమిళ మూవీ కీడ...

ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ చత్రం కీడ. ఆర్‌ఏ వెంకట్ దర్శకత్వం వహించారు. పూ రాము, కాళీ వెంకట్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. జాతీయ అంతర్జాయతీ చలనచిత్రోత్స వాల్లో ప్రశంసలు అందుకుంది. ఇపుడీ చిత్రాన్ని తెలుగులో





దీపావళిగా అనువదిస్తునానననరు. నవంబర్ 11న తెలుగు, తమిళ, భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. దీపావళిలో ఓ తాత, మనవడు, మేక చుట్టూ కథ తిరుగుతుంది.. అలాగే అందమైన ప్రేమకథ కూడ ఉంది.. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ దర్శకుడు వెంకట్ రాసిన కథ నచ్చటంతో స్రవంతి రవికిశోర్ నిర్మించటానికి ముందుకొచ్చారు..ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కథ వినగానేకనెక్ట్ అయ్యానని అనాననరు. దర్శకుడిని కథ మొత్తం రికార్డు చేసి పంపమని అడిగానని, కథ నచ్చటంతో ఒకేచేశానని అనాననరు. దర్శకుడికి తొలి చిత్రం అయినా బాగా తీశారన్నారు. నవంబర్ 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ఆర్ ఏ వెంకట్, తదితరులు మాట్లాడారు..

# 'నవాబ్' చిత్రం ఫస్ట్‌లుక్..

హరిహర క్రియేషన్స్ బ్యానర్‌పై ఆర్‌ఎం నిర్మాణ సారధ్యంలోరవిచరణ్ దర్శకత్వం వహిస్తున్న తాజా పాన్‌ఇండియా చిత్రం నవాబ్... ముఖేష్ గుప్తా, అనన్య నాగళ్ల జంటగా నటిస్తున్న ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌ను చూడగానే ఒక మాస్సివ్ ఇంపాక్ట్ క్రియేట్ అవుతుంది. రా అండ్ రస్టిక్ లుక్‌తో ముందు డబ్బుల కట్టలు, వెనుక డంప్ యార్డు మధ్యలో రక్తపు మరకలతో ఇంటెన్సివ్‌గా సిగర్ తాగుతున్న హీరో పోస్టర్ కచ్చితంగా సమ్ థింగ్ స్పెషల్‌గా కన్పిస్తూ చూడగానే ఆకట్టుకుంటుంది. ఈచిత్రం ఒక డంప్ యార్డుచుట్టూ అల్లుకున్న కథ అని, ఆద్యంతం ఉత్కంఠ భరితమైన థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ని నరపేక్షకుడికి నవాడ్ చిత్రం అందిస్తుందని మేకర్స్ తెలిపారు.. యాక్షన్ డ్రామాతో పాటు ప్రేక్షకుడిని సీటు అంచున కూర్చోబెట్టి



థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ అలాగే హృదయాన్ని కదిలించే ఎమోషనల్ సన్నివేశాలు సినిమాలో కీలకమని చిత్ర యూనిట్ పేర్కొంది.. ప్రస్తుతం నవాబ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుందని త్వరలోనే షూటింగ్ పనులు పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభం చేసుకుంటుందని వీలైనంత త్వరగా మూవీ విడుదలకు సంబంధించిన ప్రకటనను వెల్లడించే అవకాశం ఉందని మేకర్స్ తెలిపారు. రవి చరణ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తునాననరు.. ఆస్కార్ అందుకున్న ఆర్‌ఆర్‌ఆర్ చిత్రంలో నాటునాటు పాటకు కొరియోగ్రఫీ అందించిన ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోంది..




# 'నేనెక్కడున్నా' రిలీజ్ డేట్

సీనియర్ హిందీ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగుచలన చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్న సినిమా నేనెక్కడున్నా. మాధవ్ కోదాడ దర్శకత్వం వహించారు. ఆయనకూ తొలి చిత్రమిది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతోంది.. ఈచిత్రంలో ఎయిర్ టెల్ ఫేమ్ సశా చెత్రి హీరోయిన్. కెబిఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. నవంబర్ 17న థియేటర్లలోసినిమానువిడుదల చేయనున్నారు. దర్శకుడు మాధవ్ కోదాడ



మాట్లాడుతూ, జర్నలిజం , పాలిటిక్స్ నేపథ్యంలో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ అని అన్నారు. సశా చెత్రి, మిమో చక్రవర్తి ఇద్దరూ జర్నలిస్టు పాత్రల్లో కన్పిసానతరు. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల ఊహకు అందని మలుపులతో ఉత్కంఠభరితంగా సినిమాసాగుతుంది.. స్త్రీలకు బాగా కనెక్ట్ అయ్యే విమెన్ ఓరియెంటెడ్ సినిమా ఇది అన్నారు. దీంతోపాటు జర్నలిజంపై రాజకీయాల ప్రభావం ఎలా ఉంటుందనేది సినిమాలో చూపించామన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఫస్ట్‌కాపీ రెడీ అయ్యిందన్నారు.. ఇటీవల సెన్సార్ పూర్తిచేసుకుం దన్నారు. ముంబై, హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో చిత్రీకరించినట్టు తెలిపారు..స్టోరీ, మ్యూ జిక్, విజువల్స్ డైరెక్షన్ మా సినిమాకు బలం అన్నారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్ నృత్యదర్శకత్వంలో రష్యన్ బెల్లీ డ్యాన్సర్లతో చేసి పబ్‌సాంగ్ హైలెట్‌గా ఉంటుందన్నారు. నవంబర్ 17న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్టు తెలిపారు. మురళీ శర్మ, మహేష్ మంజ్రేకర్, ప్రదీప్ రావత్, శియాజీ షిండే , అభిమన్యు సింగ్, రాహుల్ దేవ్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణితదితరులు నటిస్తున్నారు.

## టైగర్ నాగేశ్వరరావు అన్ని ఎలిమెంట్స్‌తో
# గట్టిగా అలరిస్తుంది: రవితేజ

రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లో ఎంతోఆసక్తిగా రాబోతున్న చిత్రం పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్, హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.. అక్టోబర్ 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈ నేపథ్యంలోయూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. రవితేజ మాట్లాడుతూ, ఈసినిమా ప్రతి బ్లాక్ అద్భుతంగా వచ్చిందంటే కారణం మా డివోపి మది అన్నారు.. మా యాక్షన్ కొరియోగ్రాఫర్స్ పీటర్ హెయిన్స్, రామ్‌లక్ష్మణ్ చాలా బ్రిలియంట్




యాక్షన్‌ను డిజైన్ చేశారన్నారు. రియల్ లొకేషన్స్ రియల్ యాక్షన్, ఈసినిమాయాక్షన్ ఎమోషన్ ఇంత రియల్‌గా రావటానికి మరోకారణం అన్నారు. ఈ చిత్రం ప్రేక్షకులకు గట్టిగా అలరిస్తుందని నమ్మకంతోఉన్నామన్నారు. అభిషేక్ అగర్వాల్ ఎక్కడా రాజీపడకుండా తీశారన్నారు. సినిమా చాలా భారీగా ఉంటుందన్నారు.. జీవి ప్రకాష్ మంచి సంగీతం అందించారన్నారు. అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, ఈచిత్రం జర్నీ పూర్తికావటంపై నాకు డిఫరెంట్ ఫీలింగ్ ఉందన్నారు. వంశీతో నాలుగేళ్ల జర్నీ మమల్ని నమ్మిన రవితేజ గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి నందగోపాల్ గుప్తా, మయాంక్ సింఘానియా, దర్శకుడు వంశీ, హరీశ్ శంకర్, గోపీచంద్ మలినేని, విజయేంద్రప్రసాద్, బివిఎస్ రవి, నాగవంశీ, టీజీ విశ్వప్రసాద్, వివేక్, మిర్యాల రవీందర్‌రెడ్డి, రేణుదేశాయ్, నూపుర్ సనన్, గాయత్రి భరధ్వాజ్ తదితరులు మాట్లాడారు.

# టైగర్ 3 సంగతులు



టాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న భారీ చిత్రం టైగర్ 3. అక్టోబర్ 16న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్‌ను యష్‌రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా విడుదల చేశారు. ఈచిత్రాన్ని దీపావళి కానుకగా నవంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈమేరకు మేకర్స్ ఓ ప్రణాళికనుసిద్ధం చేశారు.. మనీష్ వర్మ దర్శకత్వం వహించారు.. సల్మాన్‌కు జోడీగా కత్రినా కైఫ్ నటించింది. ఇమ్రాన్ హాష్మి కీలకపాత్రలో నటించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'వాట్ ది ఫిష్' ఫస్ట్‌లుక్

రాకింగ్ స్టార్ మంచు మనోజ్, క్రేజీ ప్రాజెక్టు వాట్ ది ఫిష్‌తో కమ్ బ్యాక్ ఇస్తున్నారు. నూతన దర్శకుడు వరుణ్ కోరుకొండ దర్శకత్వంతోపాటు ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. పాన్‌ఇం డియాతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్న ఈచిత్రాన్ని సిక్స్ సినిమాస్ విశాల్ బెజవాడ, సూర్య బెజవాడ నిర్మిస్తున్నారు.. మనోజ్‌ను విభిన్న గెటప్ లో ప్రజెంట్ చేస్తూ ఇదివరకే విడుదలైన ఫస్ట్‌గ్లింప్స్‌కుమంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం లో కీలకపాత్ర పోషి స్తున్న వెన్నెల కిశోర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఈసినిమా అడ్వెంచర్ షూటింగ్ టొరంటో నగరం, కెనడా లో వివిధ ప్రదేశాల్లో జరిగింది.. వివిధ భాషల్లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నా హాలు చేస్తున్నారు.



# 'మాన్షన్ 24' ప్రీరిలీజ్ వేడుక

దర్శకుడు ఓంకార్ ఈసారి మాన్షన్24 అనే సరికొత్త హారర్ వెబ్‌సిరీస్‌తో రాబోతునాననరు. హాట్‌స్టార్స్ స్పెషల్స్‌గా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ వెబ్‌సిరీస్ మంగళవారం నుంచి స్ట్రీమింగ్ కానుంది.. మాన్షన్ 24లో సత్యరాజ్, వరలక్ష్మిశరత్‌కుమార్, అవికాగోర్, బిందు మాధవి, నందు, మానస్ తదితరులు నటిస్తునాననరు.. మాన్షన్ 24 ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు ఓంకార్ మాట్లాడుతూ, నేను చేసే ప్రతి ప్రాజెక్టును ఆదరిస్తూ వస్తున్నారన్నారు.. నేను రూపొందించిన ఫస్ట్ వెబ్‌సిరీస్ అన్నారు. మాన్షన్ 24 ట్రైలర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో నటి అవికాగోర్ మాట్లాడుతూ,ఓంకార్ గారితో పనిచేయటం ఒక ఫ్యామిలీతో ఉన్న ఫీలింగ్ కల్గిస్తుందనాననరు. ఇందులో తాను ఇప్పటి దాకా చేయని ఒక డిఫరెంట్ క్యారెక్టర్‌ను చేశానని అన్నారు. కార్యక్రమంలో ఆర్ డైరెక్టర్ అశోక్ కుమార్, నటుడు మానస్, నటుడు శ్రీమాన్,రాజీవ్ కనకాల, అభినయ, అర్చనా ,నందు, వరలక్ష్మీశరత్‌కుమార్, సత్యరాజ్ తదితరులు మాట్లాడారు.



# ఆ గూడేనికే వెలుతురు నువ్వమ్మా !



ఇరవై ఏళ్ల వరకూ మా ఇంట్లో బల్బు చేశ్లాదు అంటుంది భాగ్యశ్రీ. మహారాష్ట్రలో నక్సల్ ప్రభావిత గడ్చిరోలి జిల్లాల్లఓని తమ గూడేనికి చాలా కాలంల పాటు సర్పంచ్‌గా ఎవరూ నిల్చునే ధైర్యం చేయలేదు. సమస్యలు తీర్చేవారూ లేదరు. చివరకు నేనే సర్పంచ్ అఉదామని నిశ్చయించుకున్నా అంది భాగ్యశ్రీ. 24 ఏళ్ల ఈ గిరిజన నాయకురాలు తన వారి కోసం పని చేస్తున్న తీరు ప్రతి అణగారిని సమూహానికి చూపుతున్న మార్గం చాలానే ఉంది.

మహారాష్ట్రలో ముంబై, పూణె వంటి నగరాలది ఒక ప్రపంచమైతే గడ్చిరోలి వంటి నక్సల్ ప్రభావిత గిరిజన ప్రాంతాలది మరో ప్రపంచ. మహారాష్ట్రకు ఊపిరితిత్తి అని పిలిచే ఈ ప్రాంతమంతా దట్టమైన అడవి, గిరిజన ఆవాసాలతో ఉంటుంది. అయితే నక్సలైట్ల ప్రభావం వల్ల గిరిజనులనే నిర్లక్ష్యం వల్ల దారుణమైన వెనుకబాటుతనం ఇక్కడ ఉంటుంది.

మా గూడెంలో నాకు ఇరవై ఏళ్లు వచ్చే వరకూ కరెంటు లేదు. మా ఇంట్లో బల్బు వెలగడం చూళ్లేదు అంటుంది 24 ఏళ్ల భాగ్యశ్రీ లక్ష్మి. గడ్చిబోలి అడవుల్లో అత్యధిక సంఖ్యలో ఉండే మడియా తెగకు చెందిన ఈ చదువుకున్న అమ్మాయి తన సొంతగూడెం 'కొటి' పంచాయితీ కింద ఉన్న 9 గ్రామలకు సర్పంచ్. ఈ ప్రాంత గిరిజనుల జీవితాలకు ఒక ఆశాదీపం.

**సర్పంచ్ లేని ఊరు....** భాగ్యశ్రీ లక్ష్మి పుట్టి పెరిగిన 'కొటి' గూడేనికి 2003 నుంచి సర్పంచ్ లేదు. ఎందుకంటే నక్సల్ ప్రభావం వల్ల ఏ సమస్యో అని ఎవరూ నిలబడలేదు. దాంతో ఆ ప్రాంతమంతా అనేక సమస్యలు పేరుకుపోయాయి. బాల్య వివాహాలు, చదువు మానేయడం, నక్సల్ అనే అనుమానంతో అమాయక గిరిజన యువకులను ఏళ్ల తరబడి జైళ్లల్లో పడేయడం.. ఇదీ అక్కడ జరుగుతున్నది. డాక్టర్లు పొరపాటున కూడా రారు. అదేమంటే రోడ్లు లేవటారు. రోడ్లు వేయమని అధికారుల దగ్గరకు వెళితే వారు మరేవో సమస్యలు చెప్పారు. ఇవన్నీ చూసి చూసి విని విని నేనే సర్పంచ్‌గా మారి ఏదో ఒకటి చేద్దామని బయలుదేరాను అంటుంది భాగ్యశ్రీ లక్ష్మి.

**నేనొచ్చాను..** భాగ్యశ్రీ లక్ష్మి తల్లి అంగన్‌వాడి టీచర్. తండ్రి ప్రభుత్వ టీచర్, అందుకే భాగ్యశ్రీని చదివించారు. చంద్రాపూర్‌లో బిఎ, ఫిజికల్ ఎడ్యుకేషన్ చదవివాను. మంచి బాలీబాల్ ప్లేయర్‌ని నేను. టీచింగ్ రంగంలోకి వెళదామనుకున్నాను. కాని నా చదువు నాకు మాత్రమే ఉపయోగపడితే ఎలా? నా వారికి ఏదైనా చేయాలని సర్పంచ్ అయ్యాను. ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నారు అంది భాగ్యశ్రీ. అయితే ఆమెకు పదవి రావడాన్ని ఊహించని కొంతమంది మగవారు భాగ్యశ్రీ పదవీ స్వీకారం రోజు ఆమెతో దురుసుగా వ్యవహారించారు. మైక్ తీసుకొని మాట్లాడబోతే మాట్లాడనివ్వలేదు. అసభ్యంగా ప్రవర్తించారు. నేను ఇంటికొచ్చి చాలా ఏడ్చాను. అయితే మా అమ్మ నువ్వు ఇక మీదట మామూలు భాగ్యశ్రీగా ఉండకు. ఒక నాయకురాలు ఎలా ఉంటుందో అలా ఉండు అని ధైర్యం చెప్పింది. ఆ క్షణమే నేను గట్టాగా నిలబడాలనుకున్నాను అంటుంది భాగ్యశ్రీ.

**బైక్ మీద తిరుగుతూ...** ప్రతి ఉదయం టీ తాగి బైక్ మీద తిరుగుతూ తన అజమాయిషీలో ఉన్న గ్రామాల సమస్యలు పరిష్కరిస్తోంది భాగ్యశ్రీ. ఆమె సర్పంచ్ అయ్యాక గూడేల్లోని తల్లిదండ్రులతో పోట్లాడి మొదటగా చేసిన పని బాల్య వివాహాలు మాన్పించడం.. బాలికలను హాస్టల్లకు పంపి చదివించడం..స్కూళ్లలో తిరిగి చేరేలా చేయడం, టాయిలెట్లు నిర్మించడం.. ని కింద తొమ్మిది గ్రామాల్లో ఆరింటికి కరెంటు తెప్పించనాఉ అని తెలిపిందామె. అధికారులు ఏది అడిగినా నక్సల్స్ సమస్యను సాకుగా చూపుతారు. ప్రజల సమస్యలను నిజంగా పరిష్కరిస్తే నక్సల్స్ అడ్డుపడరు అంది. ❑

# కలాకంద్



**కావలసినవి :** పాలు–రెండు లీటర్లు, నిమ్మరసం–రెండు టీస్పూన్లు, పంచదార–తగినంత, యాలకులపొడి–ఒక టీస్పూన్, సీతాఫలం గుజ్జు–అర కప్పు, నెయ్యి–పావు కప్పు, పిస్తా–అరకప్పు, బాదం–నాలుగైదు పలుకులు.

**తయారీ విధానం :** రెండు పాత్రల్లో లీటరు చొప్పున పాలు తీసుకుని మరిగించాలి. ఒక పాత్రలో పాలు సగానికి తగ్గే వరకు మరిగించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో మరుగుతున్న పాలల్లో నిమ్మరసం వేయాలి. దాంతో పాలు విరిగిపోతాయి. ఇప్పుడు స్టవ్‌పై నుంచి దింపి కాటన్ క్లాత్ సహాయంతో వడబోసి పనీర్‌వేరు చేసుకోవాలి. ఈ పనీర్‌ను సగానికి మరిగించి పెట్టుకున్న పాలల్లో కలుపుకోవాలి. మళ్లీ స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పంచదార వేసి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. యాలకుల పొడి వేయాలి. సీతాఫలం గుజ్జు వేసి కలపాలి. ఒక ప్లేట్‌కు నెయ్యిరాసి మిశ్రమాన్ని సమంగా పోయాలి. పిస్తా, బాదం పలుకులతో గార్నిష్ చేసుకోవాలి. చల్లారిన తరువాత ముక్కలుగా కట్‌చేసి సర్వ్ చేసుకోవాలి. ❑

## నేటి అలంకరణ

# అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో 3వ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిభిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేథాశక్తి, వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్‌సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని గంధపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దద్దోజనం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

–భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# నానబియ్యం బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు

# పూజ గది సిద్ధమా?

పండుగ వేళల్లో పూజగది, సామగ్రి ముందే శుభ్రం చేసుకొని ఉంటే మరుసటి రోజు ప్రశాంతంగా పూజ చేసుకోవచ్చు. అందుక సాయపడే చిట్కాలివీ.



- ఫొటో, వెండి, రాగి, ఇత్తడి వస్తువులు, ప్రతిమలూ పూజా మందిరంలో సాధారణంగా కనిపిస్తుంటాయి. ఇత్తడి వస్తువులను నిమ్మచెక్కతో రుద్ది చూడండి మరీ మొండివైతే నిమ్మరసంలో బేకింగ్ సోడా క లిపి వాటికి పట్టించి పదినిమిషాలాగి కడిగి, పొడి వస్త్రంతో తుడిస్తే మెరుస్తాయి.
- నిమ్మచెక్క మీద ఉప్పు చల్లి రాగి వస్తువులను రుద్ది, కడిగితే తేలిగ్గా శుభ్రమవుతాయి. ఉప్పు, వెనిగర్ సమాన మోతాదుల్లో తీసుకొని బ్రష్‌తో రుద్దినా సరే. మొండి మరకలైతే ఒక పాత్రలో వస్తువులు మునిగేలా నీరు పోసి దానిలో మూడేసి టేబుల్ స్పూన్ల చొప్పున వెనిగర్, ఉప్పు వేసి మరిగిస్తే చాలు.
- వెండి వాటికి సాధారణ తెల్లటి టూత్‌పేస్ట్ పట్టించి కొద్దిసేపు వదిలేసి, ఆపై కడిగేయొచ్చు. గాజు పాత్రలో నీళ్ల, అల్యూమిని యం ఫాయిల్, బేకింగ్‌సోడా వేసి మరుగుతున్న నీటిలో ఈ వస్తువుల్ని వేసినా కొత్త వాటిలా మారతాయి.
- పూజా మందిరా లన్నింటికీ దాదాపుగా చెక్కతో చేసిన తలుపులే ఉంటాయి. వాటికున్న చిన్న రంధ్రాల్లో దుమ్ము చేరిందా? ఆలివ్ నూనెకు నిమ్మరసం కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. దాన్ని స్ప్రే చేసి వస్త్రంతో తుడిస్తే శుభ్రపడటమే కాదు.. మెరుస్తుంది కూడా.
- ఫొటోఫ్రేమ్‌లకు మసి,జిడ్డు రెండు సమస్యలుంటాయి. వీటిని గ్లాస్ స్ప్రేని చల్లి వస్త్రంతోనో,వెట్‌వైప్‌తోనో తుడిస్తే సరిపోతుంది. మందిరం చెక్కదైతే కప్పు నీటిలోపావు కప్పు వెనిగర్, టేబుల్ స్పూను చొప్పున ఉప్పు, బేకింగ్ సోడా కలిపి తుడిస్తే మసి, నూనె మరకలుపోతాయి. మార్బుల్ వాటికి వేడినీటిలో డిటర్జెంట్ కలిపి తుడిస్తే సరి. ❑

# ఎక్కువగా నిలుచోవడం మంచిది కాదు..

అదే పని గా కూర్చోవడం శరీరానికి మంచిది కాదని మనం చాలాసార్లు వింటూఉంటాం. ఎక్కువ సమయం నిలుచోవడం మంచిది కాదని కూడా అంటున్నారు నిపుణులు. ప్రపంచంలోని సగం మందికి పైగా తమ పనిదినాలలో ఎక్కువ సేపు నిలుచునే పనిచేస్తున్నారని ఒక అంచనా. ఒకప్పుడు మహిళలు ఏదైనా వండాలంటే కింద కూర్చుని పొయ్యి మీద చేసేవారు. ఇప్పుడు కూరగాయలు తరగడం, చపాతీలు చేయడం, కూరలు వండటం అన్నీ నిలుచునే చేస్తున్నారు. దీనికి గ్యాస్ పొయ్యి, సిలిండర్ కంటే తక్కువ ఎత్తులో ఉంచకూడదనే రక్షణ చర్యలు, మాడ్యులర్ కిచెన్ల ఏర్పాటు వంటివెన్నో తోడవుతు న్నాయి. వంటింట్లోనే మహిళలు కనీసం గంటర్నర సమయం కేటాయిస్తారు. ఉద్యోగినులు బస్సులు, రైళ్లలో నిలుచునే ప్రయాణించాలి. దినచర్యలో భాగంగా కనీసం అయిదారు గంటలు గంటలైనా నిలుచోవాల్సిన పరిస్థితి.



ఇలా ఎక్కువ సేపు నిలుచుని పనిచేయడం వల్ల మహిళల్లో డిహైడ్రేషన్, వెరికోజ్‌వెయిన్స్, కాళ్లవాపులు, నడుమునొప్పి.. లాంటివి ఎదురవుతాయి. వెన్ను, పాదాలు, మడమల నొప్పులు బాధిస్తాయి. అరగంటకన్నా ఎక్కువ సేపు నిలబడితే శరీర భారమంతా కాళ్లపై పడుతుంది. ముఖ్యంగా లావుగా ఉన్నవారికి కాళ్లవాపులు త్వరగా వస్తాయి. నిలబడి పనిచేయాల్సి వచ్చినపుడు ప్రతి అరగంటకోసారి భంగిమ మార్చుకోవడం మంచిది. నిటారుగా నిల్చోవాలి. నిలబడి పనిచేసేటప్పుడు రెండు కాళ్లను భుజాలకు సమాంతరంగా ఉంచాలి. మోకాళ్ల నొప్పులు రావు. రోజులో ఎక్కువ సేపు కదలకంఉడా కూర్చోవడమూ మంచిదికాదు. అదేపనిగా కూర్చుంటే పలు శారీరక, మానసిక అనారోగ్యాలు ఎదువుతాయంటున్నారు వైద్యులు. ఉద్యోగినులు కనీసం ఏడు గంటలు కూర్చున్న చోట కదలకుండా పనిచేస్తారు. గృహిణులు టివిలకు అతుక్కుపోతారు. దీనివల్ల బరువు పెరగడం ఒకటే సమస్య అనుకుం టారు కానీ దాంతో అనేక అనారోగ్య సమస్యలు ఉన్నాయి. గుండె సంబంధ వ్యాధులు, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదమూ లేకపోలేదు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ నిల్వలు పెరిగి రక్తపోటు అధికం కావచ్చు. ఎక్కువ గంటలు అదేపనిగా కూర్చుంటే భారమంతా వెన్నుపై పడుతుంది. మధు మేహం బారిన పడవచ్చు. మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఆఫీసులో ఎక్కువ గంటలు పనిచేసేవారు వెన్ను నిటారుగా ఉంచి కూర్చోవాలి. పాదాలు నేలకు తగిలేలా చూసుకోవాలి. ప్రతి గంట కోసారైనా లేచి కాసుపు నడవడం తప్పనిసరి. సోఫాల్లో కూర్చుని గంటలు గంటలు ఫోన్లు, టివిలు చూసే అలవాటు మాను కోవాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. రోజూ కనీసం ఒక గంటైనా వ్యాయామం చేయాలి. ❑

# ఈ సమస్యలకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో.. మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !**

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపిన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్ని సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్ని తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీషియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడు తుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పోటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలుచేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑

## చెలి చిట్కా



ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి. .

# చర్మానికి రక్షణ కవచం..




**చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..**

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలి యాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑

# వ్యర్థాలతో అందానికి అనర్థం..



**కొంత మహిళలకు మొటిమలు మొదలయ్యాయి. చర్మమంతా పొడారింది. ఆకలి తగ్గింది. ఇవన్నీ జీవక్రియల వేగం తగ్గిందని చెప్పే సంకేతాలు అంటున్నారు నిపుణులు. ఈ సమస్య హార్మోన్ల అసమతుల్యతకూ కారణమవుతుందని, అనర్థాలుగా మారే శరీరంలోని ఈ వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపితేనే అందం, ఆరోగ్యమని చెబుతున్నారు.**

తరచూ అతిగా తినడం, వేపుళ్లకు ప్రాముఖ్యత నివ్వడంతోపాటు నీటిని తక్కువగా తీసుకోవడంవల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఎక్కువసార్లు కాఫీ, టీ తాగడం, పగటిపూట నిద్రపోవడం, అతి చల్లని, ఉడికించని ఆహారాన్ని తీసుకోవడం వంటివి ఈ సమస్యను దరిచేస్తాయి. ఆహారాన్ని బాగా నమిలి తినకపోతే జీర్ణవ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. దీంతో వ్యర్థాలు బయట కు వెళ్లకుండా శరీరంలో పేరుకు పోతాయి. ఇవి చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అధికబరువుకు కారణమవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందుగా ప్రాసెస్ట్ ఫుడ్, నూనెపదార్థాలకు దూరంగా ఉండాలి. రోజుకి ఏడెనిమిది గ్లాసుల గోరువెచ్చని నీటిని తాగడం అలవరుచుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, చర్మాన్ని తేమగా మారుస్తుంది.

**వంటలో...** మసాలా దినుసులను నువ్వులనూనెలో దోరగా వేయించిన తర్వాతే వంటల్లో వినియోగించాలి. కూరగాయలు, పప్పుదినుసులు లేదా ఆకుకూరలు బాగా ఉడికిన తర్వాతే మిగతా వంట దినుసులు వేయడం మంచిది. పసుపు, ధనియాలపొడి, అల్లం వంటివి వంటల్లో విరివిగా వాడటంవల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. ఉదయం, సాయంత్రం తాజా పండ్లకు ప్రాధాన్యతనివ్వాలి. అలాగే అతిచల్లని నీరు జీర్ణాశయంలో ఆమ్లాల ఉత్పత్తిని బలహీనం చేసి జీర్ణశక్తిని తగ్గిస్తుంది. అలాకాకుండా గోరువెచ్చని నీటికి, అప్పటికప్పుడు వండిన వేడి పదార్థాలకు ప్రాధాన్యతనిస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకోకుండా ఉంటాయి. ప్రతిరోజు అరగంటసేపు చేసే నడక, వ్యాయామంతో శరీరంలోని వ్యర్థాలు చెమట రూపంలో పోతాయి. కంటినిండా నిద్ర జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఆహారవిధానాలతోపాటు జీవనశైలిలో ఈ తరహా మార్పులు చేసుకుంటే నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. ❑

# ఓట్స్ రోజూ తింటే..

**బరువు తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?**

- వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు.
- పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.
- అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఓని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.
- నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించు కుంటే ఆదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు.



















Contact us at
1800-200-6392
1800-102-NEXA
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

**MAHABUBNAGAR: NEXA MAHABUBNAGAR SOUTH** (SRI JAYARAMA MOTORS PVT. LTD. PH: 04071326553), **KARIMNAGAR: NEXA RAMPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326572), **MANCHERIAL: NEXA MANCHERIAL CENTRAL** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04067263320), **WARANGAL: NEXA WARANGAL EAST** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326593), **NIZAMABAD: NEXA NIZAMABAD EAST** (VARUN MOTORS PH: 04071326631), **KHAMMAM: NEXA WYRA ROAD** (PARAMSHIVA MOTORS (MITHRA AUTO AGENCIES)) PH: 04071326638), **NALGONDA: NEXA NALGONDA NORTH** (PAVAN MOTORS PH: 04071326557).

Scan to book

Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners.
For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. Maruti Suzuki is the no. 1 makers of SUVs as per certificate issued by JATO dynamics limited on 12-September-2023 basis sales figures from April '2023 to August '2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.